epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 6 పేజీలు: 12 వెల: 6.50

లక్నో జైలులో 63 మందికి హెచ్ఐవి

5లో

హెచ్-4 వీసాదారులకు ఊరటనిచ్చే బిల్లు

రాజమహేంద్రవరం

fb.com/vaartha

అన్ని సౌకర్యాలతో మేడారం ముస్తాబు

6వేల బస్సులతో రవాణా

మేడారం, ప్రభాతవార్త : ఈ సారి జరిగే మహాజాతరకు కోటికి పైగా భక్తులు వస్తున్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాట్లు ఈ సారి చక్కగా కల్పిస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ ఎం.డీ సజ్జనార్‌తో కలిసి శిశు సంక్షేమం,పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్కతో కలిసి మేడారాన్ని సందర్శించారు. మేడారంలోని హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులకు ఆసౌకర్యం కలుగకుండా పనులు ఉంటాయని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా గతంలో ఏర్పడిన సమస్యలను అధిగమించాలని నిధులను కూడా సీఎం రేవంత్‌రెడ్డి ముందస్తుగానే మంజూరు చేశారని అన్నారు. రూ.75కోట్లను మొదటి విడతగా, రూ.25కోట్లను రెండవ విడతగా నిధులను విడుదల చేసి పనులు సకాలంలో పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆర్టీసీ పరంగా గతంలో బస్సులు సరిపోకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. అలాంటి సమస్యలు ఏర్పడకుండా ఈ సారి 6వేల బస్సు సర్వీసులను ఆర్టీసీ ద్వారా నడుపుతున్నారని తెలిపారు. మొబైల్ టీంల బృందాలు ములుగు నుండి పస్రా వరకు, పస్రా నుండి తాడ్వాయి వరకు, తాడ్వాయి నుండి మేడారం వరకు, మంగపేట నుండి ఏటూరునాగారం మీదుగా తాడ్వాయి వరకు గస్తీ ముమ్మరం చేస్తారని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఆగిపోయినా వాకీటాకీల ద్వారా సమాచారం తెలుసుకుని పోలీసు అధికారులు గస్తీ బృందాలు పాడైన బస్సును పక్కకు పెట్టి అదనపు బస్సును అందిస్తారని అన్నారు. ఆయన వెంట ఆర్టీసీ ఎం.డీ.సజ్జనార్, ఆర్టీసీ ఆర్.ఎం, ఆర్టీసీ డీఎం, కింది స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పరిపాలనలో వికేంద్రీకరణ

- దానికే ప్రభుత్వం కట్టుబడిఉంది..
- విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం
- వ్యవసాయంలో అనూహ్య సంస్కరణలు
- రాష్ట్రవ్యాప్తంగా 10,132 హెల్త్ క్లినిక్‌లు, 1142 పిహెచ్‌సిలు, 53 ఏరియా ఆస్పత్రుల ఏర్పాటు
- అసెంబ్లీ ఉభయసభల ప్రసంగంలో గవర్నర్ నజీర్

సోమవారం అసెంబ్లీలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

విజయవాడ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి : పరిపాలన వికేంద్రీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు. జిల్లాలు, డివిజన్‌లు పునర్విభజన ద్వారా పాలన ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లామన్నారు.ప్రభుత్వం ప్రజల సౌలభ్యం కోసమే మార్పులు సంస్కరణలను చేపట్టిందన్నారు.విద్యకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. వైద్యం.వ్యవసాయంలో అనుహ్య మార్పులు చేసిందన్నారు.ఇంటి ముంగిటకు మౌలిక అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభ మయ్యాయి,ఈ సమావేశాలకు హజరైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, శాసనసభా స్పీకరు తమ్మినేని సీతారామ్, శాసన మండలి చైర్మన్ మోషెన్ రాజులు ఘనస్వాగతం పలికారు.

అనంతరం శాసనసభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అబ్దుల్ ప్రసంగం చేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. మనబడి నాడు-నేడు ద్వారా స్కూల్స్ రూపురేఖలు మార్చాం. విద్యారంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం.

చదువుకు పేదరికం అడ్డుకాకూడదని అమ్మఒడి పథకం తెచ్చాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలే లక్ష్యంగా నాడు-నేడు కార్యక్రమం.విద్యార్థుల ఖాతాల్లో నేరుగా రూ15 వేలు జమ చేస్తున్నాం. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు జగనన్న గోరుముద్ద అమలు చేస్తున్నాం.ఇప్పటి వరకు గోరుముద్దకు రూ. 4,417కోట్లు ఖర్చు చేశాం. జగనన్న గోరుముద్ద కోసం ఏటా రూ.1,910కోట్లు ఖర్చు చేస్తున్నాం. జగనన్న విద్యాకానుక కోసం ఇప్పటి వరకు రూ.3,367 కోట్లు ఖర్చు చేశాం. విద్యా సంస్కరణల్లో డిజిటల్ లెర్నింగ్ కీలకమైనది. 8,9 తరగతుల విద్యార్థులకు 9,52,925 ట్యాబ్స్ పంపిణీ చేశాం.వచ్చే ఏడాది జూన్ నుంచి ఒకటో తరగతి నుంచి ఐబీ విధానం.ప్రతీ ఏటా ఒక తరగతికి ఐబీ విధానం పెంచుకుంటూ వెళ్తాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యాబోధన. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం విదేశీ విద్యాదీవెన పథకం >>6

గవర్నర్ ప్రసంగాన్ని వింటున్న సిఎం జగన్

హ్యాట్రిక్ ఖాయం

ఎన్డీయేకు 400, బిజెపికి 370 సీట్లు గ్యారంటీ

వెయ్యేళ్ల అభివృద్ధి ప్రణాళిక

మూడో టెర్మ్‌లో అందిస్తాం

ఆర్థిక శక్తిలో భారత్‌ను మూడో స్థానానికి తెస్తాం

లోక్‌సభలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: భారతీయులు వెయ్యేళ్ల గుర్తుంచు కునేవిధంగా మూడో విడత ఎన్డీయే పాలన కొనసాగిస్తా మని ప్రధానిమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేతీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొన్న ప్రధాని లోక్‌సభలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో 400 సీట్లు ఎన్డీయేకు ఖాయం అని అన్నారు. ఒక్క భారతీయ జనతాపార్టీకే 370కిపైగా స్థానాలు లభిస్తాయని, అభి వృద్ధి అజెండాగా ముందుకు సాగిపోతామని మోడీ అన్నారు. 2014 మధ్యంతర బడ్జెట్‌నాటికి యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశం ప్రపంచంలోనే 11వ ర్యాంకులో ఉందని, ఆర్థికవ్యవస్థపరంగారెండో విడత తాముఅధికారంలోకి వచ్చేసరికి ప్రపంచం >>2

మరో పదేళ్లు విపక్షంలోనే కాంగ్రెస్ 2లో

8 దాకా అసెంబ్లీ సమావేశాలు

బిఎసిలో నిర్ణయం

విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి: అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం అనంతరం బిఎసి సమావేశం స్పీకరు తమ్మినేని సీతారామ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి విప క్షాలు హజరుకాలేదు. సిఎం జగన్ సమావే శానికి హజరయ్యారు.ఈ సమావేశాల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను 7వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టాలని నిర్ణయిం చారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టే తీర్మానాలు, ఇతరంశాలపై బిఎసిలో చర్చించారు. సమావేశాలను 8వ తేది వరకు కొనసాగించా లని నిర్ణయం తీసుకున్నారు.సభా వ్యవహారాల మంత్రి బుగ్గన,మంత్రు పెద్దిరామచంద్రరెడ్డి. జోగి రమేష్,శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బిఎసి సమావేశాల అనంతరం శాసనసభలో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.

జార్ఖండ్‌లో గెలిచిన

చంపై సోరెన్

జెఎంఎంకు 47 మంది మద్దతు

రాంచి, ఫిబ్రవరి 5: జార్ఖండ్ సిఎంగా హేమంత్ సోరెన్ రాజీనామా అనంతరం ముఖ్యమంత్రిగా ఎంపికయిన చంపైసోరెన్ అసెంబ్లీలో తన మెజార్టీని నిరూపించుకున్నారు. మొత్తం 81 మంది సభ్యులున్న అసెంబ్లీలో చంపై సోరెన్‌కు 47 మంది ఓట్లు లభించాయి. మెజార్టీ మార్కు 41 కాగా చంపైసోరెన్‌కు 47 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా 29 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో విశ్వాసపరీక్షలో సోరెన్ నెగ్గినట్లు గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ప్రకటించారు. అనంతరం చంపైసోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వాసపరీక్ష ముగిసిన తర్వాత అసెంబ్లీ మంగళవారానికి వాయిదాపడింది. 81 స్థానాలున్న అసెంబ్లీలో జార్ఖండ్ ముక్తిమోర్చాకు 29 మంది ఎమ్మెల్యే >>2

సోమవారం అసెంబ్లీ బయట టిడిపి నేతలు ఆందోళన చేస్తున్న దృశ్యం

మమ్మల్ని అడ్డుకుంటారా?

పోలీసులకు ఆ హక్కు ఎక్కడిది?

ప్రశ్నించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్లకార్డులతో టిడిపి సభ్యుల ఆందోళన

విజయవాడ,ఫిబ్రవరి5,వ్రభాతవార్తవ్రతినిధి: అసెంబ్లీ వెళ్లే సభ్యులను అడ్డుకునే హక్కు ఎక్కడి దని తెలుగుదేశం శాసనసభ్యులు నందమూరి బాల కృష్ణ మండిపడ్డారు. సచివాలయం అగ్నిమాపక కేంద్రం వద్ద బైబై జగన్ అంటూ ప్లకార్డులు పట్టు కొని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు నిరసన తెలిపారు. బారికేడ్లు అడ్డుపెట్టి పోలీసులు వారిని అడ్డుకోవడంతో నేతలు వాగ్వాదానికి దిగారు.జాబ్ క్యాలెండర్ విడుదల ఎప్పుడు?,పోలవరం పూర్తి ఎక్కడా? అని నినా దాలు చేసారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లా డుతూ పనైపోయిన వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గురించి చేప్పేందుకు ఏముంటుందని వ్యాఖ్యా నించారు.తమను చూసి సిఎం >>2

యువతకు 20 లక్షల ఉద్యోగాలు

అధికారంలోకి రాగానే అమలు చేస్తాం

జగన్ ఓ అక్రమార్జునుడు

చింతలపూడి సభతో గెలుపు క్లారిటీ

'రా కదలిరా' బహిరంగసభలో చంద్రబాబు

సోమవారం చింతలపూడి సభలో అభిమానులిచ్చిన ఖడ్గంతో చంద్రబాబు

చింతలపూడి,(లింగపాలెం), ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ బహిరంగ సభలో తనను తాను అర్జునుడుగా పోల్చు కుంటు జరగబోయే ఎన్నికలు యుద్దంలో తాను అర్జునుడినని చెప్పుకుంటు న్నారని అయితే జగన్ అక్రమార్జునుడు తప్ప అర్జునుడుకాదని మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం సాయింత్రం ఏలూరు జిల్లా చింతలపూడిలో జరిగిన రా కదిలి రా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజల ఖాతాల్లోకి తాను డబ్బుల వరద కురిసిస్తున్నానని అందువల్ల ప్రజలకు డబ్బులే డబ్బులని జగన్ చేబుతున్నారని కానీ ప్రజలకు ఈ ఐదేళ్లలో అనేక రకాలుగా దెబ్బలే మిగిలాయని యద్దేవా చేసారు. జగన్ మద్యంవల్ల ముఫై లక్షల మంది అనారోగ్యం పాల య్యారన్నారు. తొమ్మిదిసార్లు కరెంటు బిల్లులు పెంచారని,నిత్యావసర వస్తువులు దారుణంగా పెరిగాయన్నారు. చింతలపూడి ఎమ్మేల్యే ఎలిజా గ్రాఫ్ పడిపోయి చీటి చిరిగిపోయిందన్నారు. జనం ఇచ్చే షాక్‌తో దెందులూరి ఎమ్మేల్యే అబ్బాయి చౌదరి తిరిగి అమెరికా పోవాలని చింతమనేనిపై ఆయన పెట్టని కేసులేదన్నారు. కైకలూరి ఎమ్మేల్యే చెరువులు దోపిడిలో నెంబర్ వన్‌గా నిలిచారన్నారు. చింతలపూడి సభ చూసాక తనకు కొండంతబలం వచ్చిందని గెలిచేది తెలుగు దేశం జనసేన అభ్యర్థులే అన్నారు. కోడి కత్తి కేసులోశ్రీను జైలులో వుంటే వివేకాను హత్యచేసినవ్యక్తి రోడ్డుమీద తిరుగుతున్నారన్నారు.రాష్ట్రంలో పులి వెందుల మాదిరి పంచాయితీ రాకుండా ప్రజలే కళుల తెరవాలని లేకుంటే రాష్ట్రం మరింత నాశనం కాగలదన్నారు.

66 రోజుల్లో జగన్ పాలన ముగియబోతుందని ఆయనను దింపటానికి జనం సిద్ధంగా వున్నారన్నారు. రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల పాలు చేసారని తిరిగి ఇటుక ఇటుక పేర్చుకుంటు అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సభలో చంద్రబాబు సూపర్ సిక్స్ ప్రణాళికను ప్రకటించారు. చితికిపోయిన కుటుంబాన్ని కాపాడుకోవాలని జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీసాడని ఆయన ఓ విధ్వంసకారుడు,అవినీటిపరుడు,సైకో అని చంద్రబాబు ఆరోపించారు.ఆడబిడ్డలకు కల్పించే రాయితీలను వివరించారు. బిసిలకు ప్రత్యేక చట్టం తెస్తామని ఎన్నికలు మ్యానిపెస్టోల్లో బిసిలకోసం పూర్తి ప్రణాళిక అందిస్తామన్నారు. ఆడపిల్లల విద్యకు తెలుగుదేశం ఎన్‌టి.ఆర్ కాలం నుంచి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వచ్చిందని మగపిల్లల కన్నా ఆడపిల్లలు ఎంతోబాగా చదువుతున్నారని అందుకే వరకట్నం పోయి రివర్స్‌కట్నం వచ్చిం దని అది నేను ఇచ్చిన ధైర్యమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆస్తిలో సమాన హక్కును తెలుగుదేశం కల్పించిందన్నారు. యువతకు ఏటా 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగం కల్పించే బాధ్యత >>2

పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలి

రాజ్యసభలో బిజెపి ఎంపి జివిఎల్ డిమాండ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని రాజ్యసభలో బిజెపి ఎంపీ జివిఎల్ డిమాండ్ చేశారు. సోమవారం రాజ్యసభలో బిజేపి పార్లమెంటు సభ్యులు జివిఎల్ నరసింహా రావు ఆంధ్రప్రదేశ్‌లో గత రాష్ట్ర ప్రభుత్వాలు అనేక దశాబ్దలుగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శిం చారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి పోలవరం సాగునీటి ప్రాజెక్టు అని పేరు పెట్టాలని కేంద్రాన్ని ఆయన కోరారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరిని పార్లమెంటులో తీవ్రంగా ఆయన దుయ్యబట్టారు.

పోలవరం నీటిపారుదల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టు గుర్తించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం పోలవరానికి విడుదల చేసిన నిధులను పార్లమెంట్ ద్వారా తెలుగు ప్రజలకు తెలియజేసి ప్రయత్నం చేశారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ జీవీఎల్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ15.146 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు అమలులో >>2

అభివృద్ధి వినలేక టిడిపి సభ్యులు పరార్

-మంత్రి వేణుగోపాల కృష్ణ

విజయవాడ,ఫిబ్రవరి5,వ్రభాతవార్తవ్రతినిధి: అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంలో విద్య, వైద్యం అంశాలపై గురించి ప్రస్తావించగానే టిడిపి ఎమ్మెల్యేలు పారిపోయారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ(వేణు) అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయ కుల మీద నమ్మకం ఉండేదన్నారు.

ఎపిలో వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగంపై >>2

పోటీ పరీక్షల్లో అవకతవకలపై కొరడా

కోటి జరిమానా: లోక్‌సభలో బిల్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: పోటీ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడేవారిపై కేంద్రం కొరడా ఝుళిపించనుంది. అక్రమార్కులను అడ్డుకునేందుకు వీలుగా పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీని కింద నేరం నిరూపణ అయితే గరిష్టంగా పదేళ్ల జైలుశిక్ష, రూ.కోటి వరకు జరి మానా విధించనుంది. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు వ్యవస్థీకృత ముఠాలు, మాఫియాపై ఉక్కుపాదం మోపనుంది. వారితో చేతులు కలిపిన ప్రభుత్వ అధికారులను కూడా శిక్షించనున్నారు. రాజాస్థాన్, హర్యానా, గుజరాత్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదా పడిన నేపథ్యంలో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకు వచ్చింది. కంప్యూటరైజ్డ్‌పరీక్షల ప్రక్రియను మరింత సురక్షితంగా మార్చే దిశగా సిఫార్సుల నిమిత్తం ఉన్నతస్థాయి జాతీయ సాంకేతికకమిటీని ఇందులో ప్రతిపాదించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్ సిస్టమ్‌లో పారదర్శకత, విశ్వసనీయతను తీసుకువచ్చే లక్ష్యంతో కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అలాగే నిజాయతీతో చేసే ప్రయత్నాలకు తగిన ప్రతిఫలం లభిస్తుందని, తమ భవిష్యత్తు సురక్షి తంగా ఉంటుందని యువతకు భరోసా ఇవ్వడమే దీని ఉద్దేశం. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముచేసిన ప్రసంగంలో ఈబిల్లు గురించి ప్రస్తావించారు. అవకతవకల విషయంలో యువత ఆందోళన ప్రభుత్వానికి తెలుసని, ఈ సమస్యపై కఠినంగా వ్యవహరించేందుకు ఒక కొత్త చట్టాన్ని రూపొందించాలని నిర్ణయించిందని వెల్లడించారు.

సోమవారం చింతలపూడిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చంద్రబాబు

20 లక్షల ఉద్యోగాలు

>> తనదన్నారు. మచిలీపట్నం ఎమ్మెల్యే నాని హోటల్‌లో సర్వర్‌గా కనబడుతూ యువతకు ఏ సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో రకరకాలు నానిలు పుట్టుకువస్తున్నారన్నారు. తాను ఐటి ఉద్యోగాలు కల్పిస్తే జగన్ వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. యువతను గంజాయి తాగే దిశకు దిగజార్చ వద్దన్నారు. యువతకు సరైన విద్యను ఉపాధిని కల్పిస్తే ప్రపంచాన్నే జయిస్తారన్నారు.తనను జైలులో పెట్టినప్పుడు 80,90 దేశాల నుండి యువత మద్దతుగా నిలిచారిని అందుకు తాను ఎంతో గర్వపడ్డానన్నారు. రాష్ట్రాన్ని బాగుచెయాలని కొత్త వెలుగులు తేవాలని తాను ఆలోచిస్తే తలనిమిరి ముద్దులు పెట్టి గోదావరిలో ముంచే నాయకులు పుట్టుకొచ్చారని యద్ధేవా చేసారు. పామాయిల్ పరిశ్రమలను పునరుద్ధరిస్తామని, అక్వా రంగాన్ని అభివృద్ధి చేస్తామని కరెంటు సబ్సిడి కల్పిస్తామని హామీ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలకు ఉనికి కల్పించిన ఘనత టిడిపిదేనని మహిళలకు మరింత ఆర్థిక బరోసా కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తు న్నామన్నారు. 90 లక్షల డ్వాక్రా సంఘాలను వృద్ధిచేసినది తెలుగుదేశమే నన్నారు. అది తాను వేసిన పునాదని తెలిపారు. మాగంటి బాబు, మాజీ మంత్రులు జవహర్, పీతల సుజాత,చింతమనేని ప్రభాకర్, కొల్లు రవీంద్ర, కొళగళ్ళ నారాయణ, గంటా మురళి,రోషన్ కుమార్, బొమ్మాజి అనిల్, ఆకుమర్తి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్, హరీష్‌దే కుట్ర

రూ. 95 వేల కోట్లు ఎలా ఖర్చుపెట్టారు?: తెలంగాణ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: బిఆర్ఎస్ నేతలు కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు కృష్ణానది ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించి కుట్రలు చేసి కాంగ్రెస్‌పై నిందలు వేస్తూ అసత్యా లను ప్రచారం చేసి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నదని తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం సాయంత్రం తెలంగాణ సెక్రటేరియట్‌లోని మీడియా పాయింట్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కన్నా తెలంగాణ ఏర్పడ్డాకే కృష్ణా నీటిలో తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగింది.బిఆర్ఎస్ అస మర్థత పరిపాలన వల్లనే కృష్ణా నది నీటిని మహబూబ్‌నగర్, జిల్లాలకు అన్యాయం జరిగిం దని కృష్ణాజిల్లా రైతులకు న్యాయం జరిగిందని ఆరోపించారు. 2015లో తెలంగాణకు 299 టిఎంసిలు ఆంధ్రప్రదేశ్ 512టిఎంసిలు కేటా యించడంతో ఘోరమైన అన్యాయం జరిగిందని అన్నారు. ఏప్రాతిపదికన తీసుకున్న వీళ్ళు చేసింది తప్పు అని ఆయన అన్నారు. గత సంవత్సరం బడ్జెట్‌లోనే కెఆర్ఎంబి ప్రాజెక్టు అప్పగిస్తూ నిర్ణయంతీసుకొందని 200 కోట్లరూపాయలు కేటాయించారని ఆధారాలతో ఆయన ఎత్తి చూపారు. 56రోజుల పాలనలో మేం ఎక్కడ కూడా కృష్ణా నదిని కెఆర్ఎంబికి అప్పగించడానికి ఒప్పుకోలేదని తెలిపారు. 2020 మే 5న జివో 203 జారీచేసి ఎనిమిది టిఎంసిలు రాయసీమ ఎత్తిపోతల పథకం ద్వారా తీసుకెళ్ళడానికి జగన్ కసరత్తు చేస్తే దానికి పూర్తిగా సహకరించింది కెసిఆర్ అన్నారు.

మరో పదేళ్లు విపక్షంలోనే కాంగ్రెస్

భారతీయులను అవమానించిన నెహ్రూ, ఇందిర

కుటుంబపాలన దేశానికి ప్రమాదకరం: ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: దేశంలో విపక్షాలు మరికొంత సుదీర్ఘకాలం ప్రతిపక్షంలోనే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నట్లు ప్రధానిమోడీ ఛలోక్తులు వేసారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నట్లు ఎద్దేవాచేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేతీర్మానంపై చర్చల సందర్భంగా మోడీ లోక్‌సభలో మాట్లాడారు. దేశప్రగతి ప్రస్థానాన్ని రాష్ట్రపతి వివరిస్తే దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుపడుతున్నాయన్నారు.ఎన్నికల తర్వాత వారంతా ప్రేక్షకుల సీట్లకే పరిమితం అవుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి కోసమే వారు తీవ్రంగాకష్టపడుతున్నారని చురకలు వేసారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధానిమోడీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు,యువత పేదలు రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని, మైనార్టీలపేరిట ఎంతకాలం రాజకీయాలుచేస్తారని ఎన్నికలను ఎలా ఎదుర్కొనాలో తెలియని స్థితిలో విపక్షాలున్నాయని, వారి తీరుపై దేశప్రజలు నిరాశతో ఉన్నారన్నారు. ఒకమంచి ప్రతిపక్షంగా కొనసాగడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని, వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతున్నదని మోడీ ఛలోక్తులు విసిరారు. దానికి మల్లిఖార్జున్ ఖర్గే, ఆజాద్‌లు బాధితులయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒకకుటుంబానికి మించి ఆలోచించలేక పోయిందని అందువల్లనే ప్రతిపక్ష బాధ్యతలు కూడా నెరవేర్చలేకపోయిందని మోడీ దుయ్యబట్టారు. మేంచేసిన అభివృద్ధిచేయాలంటే కాంగ్రెస్‌కు మరో వందేళ్లకాలం పడుతుందని, ఎవరేమనుకున్నా హ్యాట్రిక్ ఖాయమని, అబ్‌కీబార్ మోడీకి సర్కార్‌అని పేర్కొన్నారు. మేం అభివృద్ధి నినాదంచేస్తే కాంగ్రెస్ రద్దుల నినాదం తెస్తోందన్నారు. మేం ఎలాంటి అభివృద్ధిచేసినా క్యాన్సిల్ అని అంటున్నారని ఇంకా ఎంతకాలం ఈ విద్వేషం ఇలా దాచుకుంటారనిప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దేశప్రజలను అవమానిం చిందని, దేశ సామర్థ్యం మీద కాంగ్రెస్‌కు నమ్మకంలేదని ఆపార్టీని నడిపించే కుటుంబం భారతీయుల్ని చిన్నచూపు చూసిందన్నారు. నెహ్రూ ఇందిరలు దేశప్రజలను అవమానించారని, భారతీయులు కష్టపడరని ఎర్రకోట సాక్షిగా నెహ్రూ అన్నారని, భారతీయులకు ఆత్మన్యూనతా భావం ఎక్కువని ఇందిరాగాంధీ స్వయంగాప్రకటించి అవమానించారన్నారు. యూరప్‌చైనాలతోపోలిస్తే భారతీయులు అంత కష్టపడరని నెహ్రూ అన్నారు. అమెరికా,జపాన్, చైనా పౌరులతోపోలిస్తే భారతీయుల నైపుణ్యం తక్కువని నెహ్రూ అన్నారనిగుర్తుచేసారు.

మమ్మల్ని అడ్డుకుంటారా?

>> జగన్ భయపడుతున్నారన్నారు.అసెంబ్లీకి వచ్చే నేతలను అడ్డుకునే కొత్త సంప్రదాయానికి వైకాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం బారికేడ్లను తోసుకుంటూ కాలినడకన అసెంబ్లీకి వెళ్లారు. అంతకు ముందు వెంకట పాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు, శాసనమండలి సభ్యులు నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైకాంగ్రెస్ పార్టీలా ఒక స్థానానికి ఉదయం ఒకరిని, రాత్రికి మరొకరని మార్చే పార్టీలు తెలుగుదేశం, జనసేన కావన్నారు.చివరి అసెంబ్లీ సమావేశాల్లోనైనా జగన్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.జగన్ ఒక అబద్దాల కోరని నేతలు మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.జగన్ ఇంటి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు.అందుకే సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేసారు. పులివెందలలో గెలుపుపై జగన్ నమ్మకం కోల్పోయారని,వ్యక్తిగతంగా కూడా ఆయనకు అవే చివరి సమావేశాలన్నారు.డిఎస్సీ విషయంలో ఐదేళ్ల సిఎం తమని మోసం చేసారంటూ బాలకృష్ణకు నిరుద్యోగులు వినతి పత్రాలు అందజేసారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పక న్యాయం చేస్తామని వాగ్దానం ఇచ్చారు.

భారత్ బ్రాండ్‌పై దాల్ విక్రయం

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : భారత్ దాల్ బ్రాండ్‌పేరిట రాష్ట్రంలో సాధారణ పప్పును విక్రయించారనే ఫిర్యాదుల రావడంతో తెలం గాణ ప్రభుత్వాన్ని కేంద్రం వివరణ కోరింది. సబ్సిడీపై విక్రయించాలని శనగపప్పును తెలంగాణకు పంపితే దాని బదులు సాధారణ పప్పును విక్రయించినట్లు వచ్చిన ఫిర్యాదుపై వివరాణ ఇవ్వాలని కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వం తరపున నోడల్ ఏజెన్సీగా ఉన్న హైదరాబాద్ అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ (హాకా)ను ఆదేశించింది. భారత్ దాల్ పధకం కింద కేంద్ర సర్కార్ తెలంగాణలో 50 వేల టన్నుల శనగపప్పును విక్రయిం చేందుకు హాకాను నోడల్ ఏజెన్సీగా ఎంపిక చేసింది. సబ్సిడీ ధరపై కిలో 60 రూపాయల చొప్పున విక్రయించేందుకు నిల్వలు పంపిం చింది. గత ఏడాది అక్టోబరు 1వ తేదీ నుండి హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘం విక్రయాలు ప్రారంభించింది.

హ్యాట్రిక్ ఖాయం

>> లోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మార్చామన్నారు. మూడో విడత తమ పాలనలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధిచేస్తామని ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని పేర్కొన్నారు. దేశప్రజల తలసరి ఆదాయం కూడాపెరిగిందని, జిడిపి వృద్ధికి అనుగుణంగానే మా కార్యాచరణ అమలుచేసామని ప్రధాని పేర్కొన్నారు. మూడో విడత మాదే సర్కార్ అని, హ్యాట్రిక్‌ప్రభుత్వం ఖాయమని మోడీ ఘంటాపథంగా చెప్పారు. మూడో విడతలో వికసిత్‌భారత్ లక్ష్యాలకోసమే పనిచేస్తామని ఆయన అన్నారు. మూడో విడత పాలనలో పెద్దపెద్ద నిర్ణయాలు ప్రకటిస్తామని, సంచలన నిర్ణయాలు ఉంటాయన్నారు. వెయ్యేళ్ల అభివృద్ధికి అనువైన పునాదులు వేస్తామని, దేశప్రజలు మా పాలనను వెయ్యేళ్లపాటు గుర్తుంచుకునేలా ఉంటుందని ప్రధానిమోడీ అన్నారు. బ్రిటిష్‌కాలం నాటి బూజుపట్టిన చట్టాలను రద్దుచేసామని, పన్నుల్లో పారదర్శకతను పెంచామని, చంద్రాయన్-3తో విజయం సాధించామని, ఒలింపిక్స్‌లో భారత్ సత్తా చాటిచెప్పామన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు మొదటిప్రాధాన్యత ఇచ్చామని, మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టంగా మార్చామని బడ్జెట్‌లో రైతులకు ఎక్కువ నిధులిచ్చామన్నారు. 11కోట్లమంది రైతులకు పిఎంకిసాన్‌నిధి అమలుచేసామని, 80 కోట్లమందికి ఉచితంగా రేషన్ ఇచ్చామన్నారు. భగవాన్ రాముడు తమ హయాంలోనే తన సొంత ఇంటికి వచ్చాడని, అన్నిప్రాంతాలను సమానంగాచూసి అభివృద్ధిచేసామనిప్రధాని ఏకరువుపెట్టారు. ఖాదీనిచేనేతను కాంగ్రెస్ దూరంచేస్తే మేం చేరువచేసామని గుర్తుచేసారు.

దర్యాప్తుసంస్థలపై ఆరోపణలు అర్థరహితం

కేసులపై తీర్పులు కోర్టులు ఇస్తాయని, దర్యాప్తు సంస్థలపై విపక్షాలు ఆరోపణలు అర్థరహితమని పేర్కొ న్నారు. ఇది దాడులతో విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, అవినీతి నేతలకు విపక్షాలు మద్దతిస్తున్నాయని, కాంగ్రెస్ హాంలో దర్యాప్తుసంస్థలను రాజకీయావసరాలకోసం వాడుకున్నారని, యుపిఎ హయాంలో ఈడీ కేవలం ఐదు వేల కోట్లు స్వాధీనంచేసుకుంటే తమ హయాంలో లక్షకోట్ల అవినీతిసొమ్మును వెలికి తీసామన్నారు. విచారణజరపడం దర్యాప్తుసంస్థల పనిఅని దర్యాప్తు ఏజెన్సీలు తమపని తాము చేసుకుంటూ పోతున్నాయని, అవి స్వతంత్రంగా ఉంటాయని,అవినీతిని అంతంచేసేంతవరకూ విశ్రమించేదిలేదని ప్రధానిప్రకటించారు. పార్లమెంటు ఔన్నత్యానికిప్రతీకగానే రాజదండాన్ని జోడించామని గుర్తుచేసారు.

జార్ఖండ్‌లో గెలిచిన చంపై సోరెన్

>> లున్నారు. కాంగ్రెస్ సిపిఎంతో కలిసి జెఎంఎం ప్రభుత్వం ఏర్పాటుచేసింది. జెఎంఎం మిత్రపక్షాలైన కాంగ్రెస్‌కు 17 స్థానాలు, సిపిఎంకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. విపక్షబిజెపికి 26 మంది ఎమ్మెల్యేలతోపాటు ఆపార్టీ మిత్రపక్షాలకు ముగ్గురు ఎమ్మెల్యేలున్నారు. విశ్వాస పరీక్ష ఓటింగ్‌లో మాజీ సిఎం ఇడి అధికారుల బందోబస్తుమధ్య ఓటింగ్‌కు వచ్చారు. కోర్టు అనుమతితోపటిష్టమైన భద్రత మధ్య సెరెన్‌ను పోలీసులు అసెంబ్లీకి తీసుకొచ్చారు. జనవరి 31వ తేదీ ఇడి అధికారులు సోరెన్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. దాంతో హేమంత్ సిఎం పదవికి రాజీనామాచేసారు. అనంతరం చంపైసోరెన్ సీఎంగానప్రమాణంచేసి తన బలం నిరూపించుకున్నారు. జెఎంఎం వ్యవస్థాపకుడు శిబుసోరెన్‌కు దీర్ఘకాలిక విధేయుడయిన చంపైసోరెన్‌కు ముఖ్యమంత్రి అవకాశం వచ్చింది. విశ్వాసపరీక్ష తర్వాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ తన ప్రభుత్వాన్ని హేమంత్‌సోరెన్ పార్ట్2గా నడిపిస్తానని చెప్పారు.

కేబినెట్ విస్తరిస్తా: సీఎం చెంపై

జార్ఖండ్ కేబినెట్‌ను మరో రెండుమూడురోజుల్లోవిస్తరించనున్నట్లు రాష్ట్రముఖ్యమంత్రి ప్రకటించారు. అసెంబ్లీలో బలపరీక్ష నెగ్గిన తర్వాత మీడియాతోమాట్లాడుతూ రెండుమూడురోజుల్లోనే కేబినెట్ విస్తరణ ఉంటుందన్నారు. మాజీ సిఎం హేమంత్‌సోరెన్ తయారుచేసిన సంక్షేమపథకాల బ్లూప్రింట్ వేగంగా పనిచేస్తోందని అన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందనిచెప్పారు. కొందరు జెఎంఎం ఎమ్మెల్యేలు పార్టీని వీడనున్నట్లు బిజెపి నేతలు చెపుతున్నారన్న ప్రశ్నలపై మాట్లాడుతూ అది వారికి అలవాటని అన్నారు. మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో వారు ఆవిధంగానే ప్రభుత్వాలను కూల్చారని చంపై ఎద్దేవాచేసారు. అలాంటిసంస్కృతి సంప్రదాయాలకు తాము చాలాదూరమని చెప్పారు. జెంఎంఎం నుంచి ఏ ఒక్క ఎమ్మెల్యే బయటికిపోరని స్పష్టంచేసారు.

సోమవారం మాడుగుల 'రా కదలిరా' బహిరంగ సభకు హాజరైన జనం-ప్రసంగిస్తున్న చంద్రబాబు

త్వరలో ఎన్నికల తుఫాన్

దానిలో వైఎస్సార్సీకొట్టుకుపోవడం ఖాయం

ధనదాహంతో ఉత్తరాంధ్రను ఊడ్చేసిన జగన్ : చంద్రబాబు

విశాఖపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: రా... కదిలిరా.. అనే పిలుపునిస్తే అదేజోరుతో ముందుకు వస్తూన్న తెలుగు తమ్ముళ్లను చూస్తే తనకు పూర్తి నమ్మకంకలిగిందని రానున్న 64 రోజుల్లో వైఎస్సార్సీ ఇంటికి వెళ్లి టిడిపి , జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మాడుగులలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు రా..కదలిరా.. బహిరంగ సభలో పాల్గోనేందుకు సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తొరలో ఎన్నికల తుఫాన్ వస్తూందని ఆ తుఫాన్‌లో వైఎస్సార్సీ కొట్టుకొని పోతుందని ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకోసం ప్రధాన ఎన్నికలు జరుగుతున్నాయని ఈ ఎన్నికలలో రాష్ట్రం , ప్రజలు గెలవాలని మీ బిడ్డల భవిష్యత్తుకోసం ఆలోచనలు చేయ్యాలని ఆయన సూచించారు. సైకోను రాష్ట్రం నుండి తరిమైయ్యాలని సైకోపోతే తప్పా రాష్ట్రానికి విముక్తిలేదని ఇప్పటికీ బటన్ నొక్కుతున్నానని గొప్పగా చెప్పుతూ 120 సార్లు ఇప్పటికీ బటన్‌నొక్కేనని చెప్పుతున్నా నీవు బటన్ నొక్కుడు కాదని నీ బుక్కుడు సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు. బటన్ నోక్కుడు మాటున ఎంత సోమ్ము నొక్కిన వ్యక్తి ఈ జగన్ మోహన్ రెడ్డి అని ఆయన చెప్పారు. ఈ బటన్ నొక్కుడు వలన 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయని దీంతో ప్రతీ కుటుంబం నష్టాపోయిందని 64 వేల కోట్లు రూపాయల భారంవేసారని టిడిపి హాయాంలో ఒక్కరోజుకూడా విద్యుత్ ఛార్జీలు కూడా పెరగకుండా ప్రతీ రోజు విదు త్ ఇచ్చామని గుర్తుచేసారు. బటన్ నొక్కడం వలన ఆర్‌టీసీ ఛార్జీలు పెరిగాయని, నీ చేతకాని పరిపాలన వలన చెత్తపన్ను వచ్చిందని ఆస్తి పన్ను , పెట్రోల్ ,డీజీల్ ధరలు పెరిగాయని , నిత్యవసర వస్తూవుల ధరలు పెరిగాయాని చెప్పారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ఒక్కొక్క కుటుంబంపై 8 లక్షల రూపాయల భారం పడిందని ఇన్ని బటన్‌లు నొక్కిన జగన్ జాబ్ క్యాలండర్‌కు ఎందుకు బటన్ నొక్కలేదని ఆయన ప్రశ్నించారు. ప్రతీ ఏడాది జాబ్ క్యాలండర్ వస్తూందని చెప్పి 5 యేళ్ల ఏమిచేశారని ఆయన ఎద్దేవా చేసారు. ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటా మీ భవిష్యత్తు బంగారు భవిష్యత్తు చేసే బాధ్యత నాది హామీ ఇచ్చారు. మధ్యనిషేదంకు ఎందుకు బటన్ నొక్కలేదని చెప్పి మాటతప్పాలేదా అని మద్యం నిషేదించి ఓటు అడుగుతామని చెప్పి ఇప్పుడు ఎలా ఓటు అడుగుతావని ప్రశ్నించారు. సిపిఎల్ రద్దుకు ఎందుకు బటన్ నొక్కలేదని అన్నారు. రోడ్లు అంతా గుంటలు అయ్యిపోయాయని వాటని కనీసం పూడ్చలేదని రైతులు ఆత్మహత్యలకోసం ఏ బటన్ నొక్కావని డిఎస్సీ కోసం బటన్ నొక్కావా అని ప్రశ్నించారు. కానీ మైనింగ్ బటన్‌నొక్కి భూగర్భ జలాలు, ఇసుక బటన్‌నొక్కి సాయంత్రానికి వందల కోట్లు తాడేపల్లి ప్యాలస్‌కి పంపడానికి అని ఆయన ఎద్దేవా చేసారు.

టిడిపి సభ్యులు పరార్

>> నమ్మకం వచ్చిందని తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమానికి అనుగుణంగా వైకాంగ్రెస్ మేనిఫెస్టోను సిఎం జగన్ అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మంచిచేస్తేనే తనకు ఓటు వేయాలని జగన్ అన్నారంటే, ప్రజలపై ఆయనకు ఎంత చిత్తశుద్ధిఉందో తెలుస్తుందన్నారు..జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎపిలో పేదరికం తగ్గింద న్నారు. కొంత మంది నేతలు ధన దాహానికి అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. పేదవారికి మంచి చేసే వారిని ఓడిస్తానని ఆ నేతలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి కనపడదని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అన్నారు.అసెంబ్లీలో నిలబడితే దేనికైనా బదులుంటుందన్నారు. టిడిపి నేతలు రాష్ట్ర ప్రజలకు చెసిన మంచి లేదన్నారు.మంచి గురించి వినే ఓపిక వారికి లేదన్నారు.

కేంద్రమే చేపట్టాలి

>> రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌నుకోరారు. ప్రాజెక్టుకు ఖర్చు చేసే ప్రతి రూపాయి కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నం దున ఆ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి మోడీ పేరు పెట్టాలని కోరారు.

వారం - వర్జ్యం

తేది:06-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, బహుళపక్షం
ఏకాదశి సా.4.08, జ్యేష్ఠ ఉ.7.34
మూల తె.6.27, వ.మ.3.12-4.43
దు.ఉ.9.04-9.50,
2) రా.10.06-11.32, ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.7.00-8.00
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

వారఫలం

మేషం: ఆర్థిక విషయాలకు సంబంధించిన అంశాలు ఆలోచింపచేస్తాయి. వాహనయోగం

వృషభం: ఆర్థిక వనరులు పెంచుకునే విషయంపైనే దృష్టిని కేంద్రీకరిస్తారు. శుభకార్యాల చర్చలు ఫలిస్తాయి.

మిథునం: గౌరవ మర్యాదలకు లోటు లేకపోయినప్పటికీ ఏదో సాధించాలన్న తపన కలిగి ఉంటారు.

కర్కాటకం: ప్రతి విషయాన్ని కీడెంచి, మేలంచమన్న విధంగా ఆలోచిస్తారు. వస్తు లాభాలు.

సింహం: ఋణాల మీద వడ్డీలు తగ్గించుకునే యత్నాలు ఫలిస్తాయి. నూతన వస్త్రాల కొనుగోలు.

కన్య: చాలా విషయాలలో మీ అంచనాలు, మీ అభిప్రాయాలు ఊహలకే పరిమితమవుతాయి.

తుల: కీలక సమయంలో సహోదరీ వర్గం యొక్క సహకారం లభిస్తుంది. సభలలో పాల్గొంటారు.

వృశ్చికం: బహుమతులు, కానుకలు ఇచ్చి కొన్ని వ్యవహారాలను చక్కబెట్టుకుంటారు. దైవదర్శనం.

ధనుస్సు: ఉమ్మడిగా చేసే కార్యక్రమాలలో భాగస్వాములను ఓ కంట కనిపెట్టి ఉండడం చెప్పదగినది.

మకరం: స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలు క్రమవృద్ధిలో ఉంటాయి. ఋణాలు ఫలిస్తాయి.

కుంభం: రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలోని వారికి అనుకూలం. రాజకీయాలలో రాణిస్తారు.

మీనం: ఎవరినీ నమ్మకుండా కేవలం మీ శక్తి సామర్థ్యాలపైనే ఆధారపడి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:05/02/24

DAY - SINGAM SERIES Dr No:225	DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 269965	1st Prize Rs.100000/- 494866
2nd Prize Rs.7000/- 32489	2nd Prize Rs.7000/- 34998
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
05685 23776 23946 29295 47250	02843 21619 35287 42950 44793
53630 55309 58888 67954 77971	46811 62352 63420 84238 94990
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0280 0748 0979 1238 2251 2266 2618	0097 1115 2005 2610 4250 5509 6162
5427 7503 9159	6332 9495 9502
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1938 3008 3551 3950 4178 4334 6772	1976 2340 3495 3530 3734 6703 6715
9215 9426 9567	6899 7946 9759
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0025 1992 3304 4759 6670 7658 8720	0092 0795 2382 3822 5531 7694 9006
0050 2056 3317 5213 6711 7679 8887	0115 1102 2434 3979 6112 7703 9103
0398 2064 3494 5342 6776 7781 8960	0207 1161 2597 4131 6211 7756 9109
0476 2278 3719 5421 6919 7990 9066	0241 1250 2659 4276 6328 7839 9435
0492 2358 3824 5514 6987 8056 9083	0257 1410 2723 4606 6387 7852 9483
0746 2508 3917 5530 7011 8063 9800	0319 1535 2788 4664 6680 7930 9492
0767 2530 3996 5631 7044 8076 9808	0478 1616 2808 4715 6733 7981 9586
0847 2603 4041 5689 7099 8197 9809	0537 1690 2834 4802 6771 8152 9770
1013 2749 4186 5870 7107 8226 9911	0570 1811 2861 4810 6836 8162 9854
1358 2793 4223 5897 7137 8230 9982	0603 1992 2981 4835 6902 8381 9884
1409 2820 4470 5971 7176 8273	0626 2097 2982 5075 7022 8541
1576 2998 4474 6042 7293 8381	0694 2115 3031 5278 7220 8776
1629 3057 4504 6275 7370 8629	0745 2159 3075 5317 7264 8804
1745 3118 4580 6316 7494 8644	0775 2162 3207 5455 7334 8837
1965 3252 4668 6377 7509 8681	0783 2305 3761 5519 7550 8899

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:05/02/24

DAY - ROSA SERIES Dr No:225	DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 788502	1st Prize Rs.100000/- 821498
2nd Prize Rs.7000/- 40662	2nd Prize Rs.7000/- 00195
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
05556 11304 14440 29585 36796	03795 17198 32005 35317 46517
41101 54546 71892 95047 96307	47525 59457 61247 68600 92935
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0148 0681 1116 1863 3996 4642 7659	0124 0877 1142 1731 3291 7908 8365
7667 8613 9043	8632 9203 9772
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0146 1825 2620 3438 3748 4224 4412	0180 0224 0470 0740 2038 4118 5903
5302 7528 9563	6171 7556 9274
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0014 1644 3486 4933 6318 7697 9170	0159 1846 2754 3932 5293 7363 9295
0297 1691 3559 5002 6691 7711 9295	0292 1984 2793 3966 5345 7415 9435
0485 1724 3580 5098 6739 7726 9326	0319 1990 2863 3997 5446 7431 9458
0530 1850 3823 5240 6740 7826 9376	0401 2033 3068 4009 5859 7712 9514
0558 1853 3879 5388 6936 7853 9438	0508 2039 3132 4035 5902 7767 9548
0614 1865 3965 5392 6947 7993 9459	0576 2080 3287 4252 6272 7782 9627
0669 1876 4286 5393 7103 8125 9612	1101 2120 3347 4363 6501 7876 9639
0783 1939 4352 5503 7108 8417 9646	1204 2167 3373 4658 6520 8093 9685
0956 2427 4381 5602 7148 8486 9737	1333 2172 3415 4672 6673 8098 9872
1206 2505 4602 5626 7382 8605 9986	1401 2212 3443 4743 6777 8172 9981
1362 2643 4655 5746 7407 8609	1451 2217 3685 4795 6791 8631
1393 2689 4709 5844 7408 8684	1458 2458 3691 4882 6830 8684
1433 2789 4818 6077 7427 8710	1576 2502 3760 4908 6887 8834
1436 3286 4890 6112 7437 8743	1622 2590 3853 5058 7166 8870
1584 3332 4911 6204 7550 9158	1742 2596 3914 5275 7202 8958

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:05/02/24

DAY - THANGAM SERIES Dr No:225	DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.100000/- 546384	1st Prize Rs.50000/- 139647
2nd Prize Rs.7000/- 07941	2nd Prize Rs.7000/- 97813
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
27988 35838 36493 43807 54432	06334 14468 34180 64991 69631
55940 56404 63056 76061 94232	85530 95105 96247 96329 98183
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0522 0920 3407 3438 7303 7983 8616	0280 0579 0846 1736 3532 4149 4476
8673 9224 9385	5053 6432 9956
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0588 3040 4336 5970 8203 8219 8394	0420

శ్రీసిటీ పారిశ్రామికవాడలో సుస్థిర పర్యావరణ అభివృద్ధి ప్రశంసనీయం

శ్రీసిటీ అభివృద్ధి తెలుసుకుంటున్న పర్యావరణ ఉన్నతాధికారులు

తడ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త తిరుపతి జిల్లాలో విస్తరించిన శ్రీ సిటీ పారిశ్రామిక వాడలో సుస్థిర పర్యా వరణ అభివృద్ధి చర్యలు ప్రశం సనీయమైనవని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ఉన్నతాధి కారులు ప్రశంసించారు. చెన్నై లోని పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ అధికారులు సోమవారం తడకు సమీపంలోని శ్రీసిటీని సందర్శించారు. అక్కడి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ వి.జార్జి జన్నర్‌తో కూడిన ఈ బృందంలో యువరాజ్, బాలాజీ, పి.ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు. శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వీరికి ఘనస్వాగతం పలికి బిజినెస్ సిటీ ముఖ్య అంశాలను వివరించారు. పారిశ్రామిక పార్కు యొక్క కార్బన్ శూన్యత స్థితిని అందుకోవడానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు సుస్థిరత మధ్య సంపూర్ణ సమన్వయంతో ప్రపంచ స్థాయి వ్యాపార కేంద్రాన్ని నిరినమంచడమే తమ లక్ష్యంగా రవీంద్ర సన్నారెడ్డి చెప్పారు. పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో దేశ విదేశాలకు చెందిన వివిధ పరిశ్రమలకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పరచి వేలాదిమంది స్థానికులకు శ్రీసిటీ జీవనోపాధిని కల్పించడం ఎంతో స్ఫూర్తిదాయకమని డాక్టర్ జార్జి జర్నర్ ప్రశంసించారు. చెన్నైకి అత్యంత సమీపంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఇటువంటి పారిశ్రామిక నగరాన్ని చూడటం ఆశ్చర్యంగా ఉందని ఇందుకు డాక్టర్ సన్నారెడ్డి కృషిని అభినందించకుండా ఉండలేకపోతున్నామన్నారు. ఈ బృందం శ్రీసిటీలోని వివిధ ప్రదేశాలలో పర్యటించారు. ఇసుజు మోటార్స్ ఉత్పత్తి యూనిట్‌ను సందర్శించారు.

ధర్మపరిరక్షణకు టిటిడి సహా
అన్ని ధార్మిక సంస్థలు సహకరించాలి

- సనాతన హిందూ ధర్మపరిరక్షణ కోసమే ధార్మిక సదస్సు- టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి

తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి: సనాతన హిందూ ధర్మపరిరక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానంతోబాటు అన్ని ధార్మికసంస్థలు సహకారం అందించాలని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అప్పుడే ఈ ధార్మికసదస్సులో పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు చేసిన తీర్మానాలు అమలుచేయడం జరుగుతుందన్నారు. సనాతన హిందూ ధర్మపరి రక్షణకోసమే తిరుమలలో మూడురోజులపాటు 57మంది స్వామీజీలతో ధార్మిక సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. దార్మికసదస్సు సోమవారం విజయవంతంగా ముగిసింది. మూడురోజులపాటు సదస్సు తీసుకున్న తీర్మా నాలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో కలసి పీఠాధిపతులు మఠాధిపతులు సమక్షంలో మీడియాప్రతినిధులకు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. ధార్మికసదస్సు విజయవంతంగా నిర్వహించడం శ్రీవేంకటేశ్వర స్వామి అనుగ్రహంగా భావించారు. శ్రీమహా విష్ణువే కొలువై ఉన్న పవిత్రపుణ్యక్షేత్రం తిరుమల అని, చక్రవర్తులు, రాజులు, సామంతలు ,ఆర్కాట్ నవాబులు,బ్రిటీష్‌వారు ,మహంతుల పరిపాలన నుండి 1993వ సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిగా ఏర్పడిందని గుర్తుచేశారు. హైందవ సనాతన ధర్మాన్ని, సంస్కృతి సాంప్రదాయలను పరిరక్షించాలనే సదాశయంతో దాససాహిత్యప్రాజెక్టు, శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు, వెంగమాంబవాజ్ఞ్మయప్రాజెక్టు, అన్నమాచార్యప్రాజెక్టు, ఆళ్వార్‌దివ్యప్రబంధ ప్రాజెక్టు, నాలాయిర దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్రీనివాస కల్యాణోత్సవ తదితర ప్రాజెక్టులను టిటిడి అమల్లోకి తెచ్చిందని వివరించారు. దశాబ్దాల తరబడి గో సంరక్షణకు శ్రీకారం చుట్టిందని ఉద్ఘాటించారు. శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని దశదిశలా వ్యాపింప జేయడానికి తాను గతంలో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే శ్రీవేంకటేశ్వర భక్తిఛానల్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. ఎందరో పీఠాధిపతులు, మఠాధి పతులు, మహానుభావులు ధార్మిక సదస్సులో ఇచ్చిన ఓ అమృతగళిక సలహామేరకు శ్రీవేంక టేశ్వర భక్తిఛానల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నాలుగు భాషల్లో అద్వితీయంగా దాదాపు 8కోట్ల మంది వీక్షకులతో భక్తులందరినీ అలరింపజేస్తోందన్నారు. నిత్యం తిరుమల ఆలయం,పద్మావతి అమ్మవారి ఆలయాల్లో జరిగే కైంకర్యాలు, సేవలును భక్తులు ప్రత్యక్షంగా చూడగలిగే మహత్కార్యాన్ని భక్తులకు దీనిద్వారా కలుగుతోందన్నారు. హిందూ ధర్మం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకే తిరుమ లలో మూడురోజులు ధార్మికసదస్సు నిర్వహిం చడం జరిగిందని భూమన కరుణాకర్‌రెడ్డి తెలి పారు. దాదాపు 60మంది పీఠాధిపతులు, మఠాధిపతులు ద్వైత,అద్వైత విశిష్ట దివ్యపురుషులు, మహానుభావులు దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం విజ్ఞప్తి మేరకు ధార్మిక సదస్సులో భాగస్వామ్యం వహించారని తెలిపారు. ధార్మికసదస్సులో తమకు కర్తవ్య బోధేచయడం తీపి జ్ఞాపకాన్ని మధురానుభూతిని కలిగించిందన్నారు. 17ఏళ్ళ తరువాత జరిగిన శ్రీవేంకటేశ్వర ధార్మికసదస్సులో సుమారు 19 తీర్మానాలను చేయడం జరిగిందని వాటిని భూమన కరుణాకర్‌రెడ్డి వివరించారు. హిందూ మతానికి మూలాలైన వేదాలు,శాస్త్రాల పరిరక్షణ అవసరమని తీర్మానించారు. ధర్మప్రచారాన్ని ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. హిందూ సమాజానికి దూరం అవుతున్న వారందరినీ కలుపుకుని సనాతన ధర్మం అందరిదీ అని చెప్పేలా వివిధ రకాలుగా ప్రయత్నించాలని తీర్మానించినట్లు వివరించారు. మతాంతీకరణల నివారణకు తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సదస్సు తీర్మానిం చిందన్నారు. ఎస్సీ,ఎస్టీ మత్స్యకార ప్రాంతాల్లో దేవాలయాలు నిర్మించాల్సిన అవసరాన్ని సదస్సు గుర్తించిందన్నారు. గోసంరక్షణ అత్యావశ్యకతగా సదస్సు తీర్మానించిందన్నారు. హిందూ ధర్మానికి మూలమైన వేదశాస్త్రాల పరిరక్షణ ఎంతో అవసరమని సదస్సు తీర్మానించిందన్నారు.

సీమ మీదుగా తిరిగే బెళగావి ఎక్స్‌ప్రెస్
భద్రాద్రి వరకు పొడిగింపు

గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త రాయలసీమ జిల్లాల మీదుగా బెళగావి-ఖాజీపేట-బెళగావీల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాచలం వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తె లిపాయి. బెళగాదవి నుంచి భద్రాచలం వెళ్లే నెంబర్07335 ప్రత్యేక డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు ఖాజీపేటలో ప్రతిరోజూ ఉదయం 7:33/35, వరంగల్లు 7:48/50, కేసముద్రం 8:45/46, మహబూబాబాద్ 08:59/09:00, డోర్నకల్ 9:18/20, భద్రాచలంకు 11:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భద్రాచలం నుంచి బెళగావి వెళ్లే నెంబర్ 07336 ప్రతిరోజు సాయంత్రం 4:35 గంటలకు భద్రాచలం నుంచి బయల్దేరి, డోర్నకల్ 5:43/45, మహబూబాబాద్ 05:58/6:00 కేసముద్రం 6:12/14, వరంగల్లు 6:53/55,
ఖాజీపేట 7:18/20కు బయల్దేరుతుంది. కాగా బెళగావీ-జనగాం- బెళగావీల మధ్య రైళ్ల రాకపోకల వేళల్లో ఎలాంటి మార్పు లేదని సంబంధిత అధికారులు తెలిపారు.

ప్రతి గ్రామంలో వారానికి ఓసారి ప్రవచనాలు జరగాలి
అన్ని గ్రామాల్లో దేవాలయాలు నిర్మించాలి
ధార్మిక సదస్సుముగింపులో స్వామీజీలు

తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి: హిందూ సనాతనధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు దేశంలోని పీఠాధిపతులు,మఠాధిపతులు ఏకం కావాలని పలువురు తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. ఇందుకు టిటిడి ముందు వరుసలో ఉంటుందని స్వామీజీలు తెలిపారు. తిరుమల ఆస్థానమండపంలో మూడురోజులపాటు జరిగిన ధార్మికసదస్సు సోమవారం విజయవంతంగా ముగిసింది. చివరిరోజు పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు తమతమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రతి ఊరిలో వారానికి ఒకసారి ప్రవచనాలు, ప్రార్థన గురించి తెలపాలని, చిన్నపిల్లలకు భగవంతుని పట్ల అవగాహన కల్పించాలని ఉడిపి మఠం వేదవర్ధనస్వామి తెలిపారు. ప్రార్థన గురించి తెలిపి యువతను సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయాలి. తిరుమల తిరుపతిదేవస్థానం చేస్తున్న ధార్మిక కార్యక్రమాలు చాలా బాగున్నాయని, సంతోషంగా ఉందన్నారు. వేదాలను భారతదేశం అంతటా ప్రచారం చేయాలని శ్రీరంగం పండరీకపురం ఆశ్రమం శ్రీనివాస గోపాల మహాదేశికన్‌స్వామి తెలిపారు. టిటిడి ఇప్పటికే భక్తులకు అద్భుతంగా సేవలందిస్తోందని, సప్తగిరి పత్రిక ద్వారా మరింతగా వివరాలు తెలియవస్తున్నాయి. శ్రీనివాసకల్యాణం ద్వారా అందరికీ భక్తిని చాటేలా చేస్తున్నారు. సమాజానికి సేవచేయడం వల్ల మనకు పుణ్యంకలుగుతుందని కర్నాటక చిత్రాపూర్‌మఠం విద్యేంద్రతీర్థస్వామి తెలిపారు. ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని, హిందూ సనాతన ధర్మాన్ని అన్ని చోట్లా ప్రచారం చేయాలన్నారు. ఇలాంటి ధార్మికసదస్సులు నిర్వహిస్తున్న టిటిడి పాలకమండలి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సేవాకార్యక్రమాలను అంతర్జాతీయస్థాయికి వివరించాల్సిన అవసరం ఉందని వారణాసి శృంగేరి బ్రహ్మానందమఠం సదాశివ ఆశ్రమస్వామి అన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకం : కామన ప్రభాకరరావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తల్లి పాలు తాగి రొమ్మును గుద్దినట్లు మాట్లాడుతున్నాడని కోనసీమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు వైసిపి మంత్రులపై ధ్వజమెత్తారు. నిన్న కాంగ్రెస్ పార్టీను ఒక శవంతో పోల్చిన మంత్రి పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పెద్దిరెడ్డి మీ రాజకీయ జీవితం ఎక్కడి నుండి ప్రారంభమైంది తెలుసుకుని మాట్లాడటం మంచిదని, నీకు రాజకీయ భిక్ష పెట్టిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం నీ దిగజారుడు తనానికి నిదర్శనమని కామన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నీవు శవంగా పోల్చడం నీవు మీ ప్రభుత్వం వైఎస్ షర్మిల బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి మీ నాయకుడు మీరు అభ్రతకు లోనై ఏం మాట్లాడాలో తెలియకుండా పిచ్చపిచ్చగా మాట్లాడుతూ అధికారం కోల్పోతున్నాం అన్న భయంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మీరు చేస్తున్న విమర్శలు ప్రజలు గమనిస్తున్నారని తొందరలోనే నీకు ప్రజలు గుణపాటం చెబుతారని,
ఇప్పటికైనా మంచిగా మీరు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంటెద్దు బాబి, మహమ్మద్ ఇస్మాయిల్ ఆరిఫ్, కుడిపూడి శ్రీను, వడ్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట పార్లమెంటుపై టిడిపి నజర్

- మదనపల్లె కేంద్రంగా కొత్త జిల్లా ఎత్తుగడ
- బరిలోకి బలమైన అభ్యర్థి బాల సుబ్రమణ్యం
- మంత్రి పెద్దిరెడ్డి లక్ష్యంగా పావులు కదుపుతున్న బాబు

కడప ఫిబ్రవరి 05, ప్రభాతవార్త బ్యూరో: వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఢీ కొనడం ఒక ఎత్తు అయితే సొంత జిల్లాలో కొరకరాని కొయ్యగా మారిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని దెబ్బతీయడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా రాజంపేట పార్లమెంట్‌పై బాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజంపేట పార్లమెంట్ నంద రైల్వేకోడూరు ,రాజంపేట, రాయచోటి,పీలేరు, మదనపల్లె, పుంగనూరు, తంబళ్ళపల్లె నియోజక వర్గాలు ఉండగా పెద్దిరెడ్డి తనయుడు మిథు న్‌రెడ్డి ఎంపిగా కొనసాగుతుండగా, పుంగనూరు అసెంబ్లీకి పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పుంగనూరు చిత్తూరు పార్లమెంట్ జిల్లాలో ఉన్నప్పటికి పార్లమెంట్‌కు మాత్రం రాజంపేటలో భాగంగా ఉంది. అంతే కాక ఇదే పార్లమెంట్ పరిధిలోని తంబళ్ళపల్లెఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి సోదరుడు ద్వారకనాథరెడ్డి ఉన్నారు. పెద్దిరెడ్డి పరివారం మొత్తం ఇదే పార్లమెంట్‌లో తమ హవా కొనసాగిస్తున్నారు. గత శాసన సభ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాలను వైసిపి హస్తగతం చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో కూడా తన సత్త చాటాలని పెద్దిరెడ్డి కుటుంబం ప్రయత్నిస్తోంది. వీరి ఆధిపత్యానికి గండి కొట్టాలని తెలుగుదేశం పార్టీ వ్యూహం పన్నుతోంది. తాము అధికారంలోకి వస్తే మదనపల్లె కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని ఇటీవల పీలేరు బహిరంగ సభలో చంద్రబాబు ప్రకటించారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో భాగంగా ఉన్న పీలేరు, పుంగనూరు, తంబళ్ళపల్లె నియోజకవర్గాలను కలిపి నూతన జిల్లా ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. వ్యూహత ్మకంగానే కొత్త జిల్లాను ప్రకటించి నట్లు తెలుస్తొ ్తంది. 2004 నుండి ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ ఇక్కడ గెలవలేదు. ఈ సారి మాత్రం ఈ ఎంపి స్థానాన్ని దక్కించుకోవాలని బలమైన అభ్యర్థిని బరిలోకి దింపుతున్నారు. రాయచోటికి చెందిన మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే అయిన సుగవాసి పాలకొండ్రాయుడు కుమారుడు సుగవాసి సుబ్రమణ్యంను రాజంపేట పార్లమెంట్ బరిలో నిలుపనున్నారు. ఈయన గతంలో కడప జిల్లా జెడ్పీ చైర్మెన్‌గా పనిచేశారు. 2012లో జరిగిన రాయచోటి ఉప ఎన్నికల్లో టిటిపి తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. విద్యావంతుడైన సుబ్రమణ్యం రాజకీయంగా మంచి అనుభవంతో పాటు నియోజకవర్గంలో గట్టి పట్టు ఉంది. ఆయన తండ్రి సుధీర్ల కాలం ఎమ్మెల్యేగా, ఎంపిగా పనిచేయడం సుబ్రమణ్యంకు కలిసి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈయన పార్లమెంట్ వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ అందరి మద్దతును కూడగడుతున్నారు. ఏడు నియోజకవర్గాల ఇన్‌చార్జీల అమోదంతోనే సుబ్రమణ్యంను ఎంపి అభ్యర్థిగా ఆ పార్టీ నిర్ణయించింది. పార్లమెంట్ పరిధిలో బలిజల ఓట్లు అధికంగా ఉండడంతో జనసేనతో టిడిపి పొత్తు కూడా ఆ పార్టీకి లాభించే అవకాశం ఉంది. అయితే పుంగ నూరు, పీలేరు, నియోజకవర్గాలు మినహాయించి మిగిలిన ఐదు చోట్ల టిడిపి అభ్యర్థులను ప్రకటించలేదు. పీలేరుకు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పుంగనూరుకు చల్లా రామకృష్ణా ్ణరెడ్డిలను ప్రకటించారు. రాజంపేట అసెంబ్లీపై జనసేన ఆశలు పెట్టు కుంది. రాయచోటిలో టికెట్టు కోసం ముగ్గురు నేతలు పోటీ పడుతుండగా మదనపల్లె స్థానాన్ని ముస్లిమ్ మైనార్టీలకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతొంది. రైల్వేకోడూరు ఎస్సీ రిజర్వుడు కాగ తంబళ్ళపల్లెలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మిదేవమ్మ కుటుంబం నుండి కాని లేదా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్లు పరిశీనలో ఉన్నట్లు తెలిసింది. వైసిపి మాత్రం రాజంపేట, మదనపల్లె ఎమ్మెల్యేలను మార్చింది. రాజంపేటకు సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి స్థానంలో కడప జిల్లా జెడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌భాషాను మార్చి నిస్సార్ అహ్మద్‌ను ప్రకటించారు. మిగిలిన ఐదు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే సీట్లు దక్కే అవకాశాలు ఉన్నాయి.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకుంటున్న రష్యాదేశస్తులు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రికి సన్నాహాలు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయులింగే శ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు సిద్ధమౌతుంది. ఓ వైపు పాలకుల ఆదేశాలతో అధికారులు పరుగులు తీస్తున్నారు. పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. వచ్చేనెల 3 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇక్కడి ఆలయానికి నియమించిన ఇఒ నాగేశ్వరరావు ఇంకా బాధ్యతలు చేపట్టలేదు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో అత్యధిక ప్రాధాన్యత కల్గిన ఉత్సవం మహాశివరాత్రి.ఈ ఉత్సవాలను 13రోజుల పాటు బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది.ఈ నేపధ్యంలో ఈ నెలంతా ఆలయంలో ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ నెల 9న శ్రీకాళహస్తీశ్వ రాలయంలో తై అమావాస్య సందర్భంగా భక్తుల సందడి అధికంగా ఉంటుంది. ఈ నేల 9 వ తేది శుక్రవారం వస్తుంది. ఆ రోజు భరద్వాజ మహాముని తపస్సు చేసిన భరద్వాజ తీర్థంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు.ఈ ఉత్సవాన్ని స్థానికుల అత్యధిక సంఖ్యలో పాల్గొంటారు. ఏడాదిలో ఒకే ఒక రోజు లోబావిలో స్వామి అమ్మవార్లను తరలించి అక్కడ సేవలందిస్తారు. ఈ మేరకు భరద్వాజ మహర్షి పూజలు నిర్వహించిన 'భరద్వాజేశ్వరుని లింగానికి' విశేష పూజలు నిర్వహిస్తారు. తరువాత గ్రామోత్సవం నిర్వహిస్తారు. కాగా ఈనెల 16న రథ సప్తమి. ఈ ఉత్సవానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఉంది. సూర్యప్రభవాహనంపై స్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహిస్తారు. కాగా 20న భీష్మఏకాదశిని నిర్వహిస్తారు. 24న పవిత్ర స్వర్ణముఖిలో ఏటి ఉత్సవాన్ని నిర్వహిస్తారు.ఇక్కడ పంచమూర్తులను తీసుకెళ్ళి పూజలు నిర్వహిస్తారు. త్రిశూల స్నానాన్ని నిర్వహిస్తారు. ఉత్సవం ప్రాధాన్యతను వివరిస్తారు.ఈ ఉత్సవానికి పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, మహిళా భక్తులు హాజరౌతారు. ఈ నెల 25న ధోపోత్సవం నిర్వహిస్తారు.ఈ మేరకు ఏర్పాట్లు ను అధికారులు చేపట్టారు.
శివయ్య సేవలో రష్యా భక్తుల పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల కాలంలో విదేశీ భక్తులు పూజలు జరుపుకుంటున్నారు.ఈ నేపధ్యంలో సోమవారం స్వామి అమ్మవార్లకు ప్రతిపాత్రమైన రోజు.సాధారణంగా భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. అలాగే రాహుకేతు నివారణ పూజలు జరుపుకోటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో రష్యా దేశస్థులు రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకున్నారు.

మృత్యుంజయస్వామికి
అభిషేకం

శ్రీకాళహస్తి, జనవరి 5 ప్రభాతవార్త తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభి షేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్య క్రమాలు నిర్వహించారు. శ్రీ కాళహస్తీశ్వ రాల యంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమ వారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వ హించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆన వాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షా భావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్న పుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించేవారు.

కాకాణీ.. చంద్రబాబు కాళ్లు పట్టుకున్న నువ్వు విచారణకు పిలవమంటావా?

టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం తనపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన కేసులో నువ్వు 7ఏళ్ళు కటకటాపాలు అవడం ఖాయమని, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టంచేశాడు. సోమవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని గాంధీనగర్‌రోడ్డులో ఉన్న సోమిరెడ్డి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో జరిగిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఫైళ్ళ దొంగతనం కేసులో కుక్కే గెలిచిందన్నాడు. పాత ఇనుముకోసం ఇద్దరు దొంగలు కోర్టు ఆవరణలోకి వెళితే కుక్క అరిచిందని, 17కోర్టులున్న సముదాయంలో కాకాణి కేసుకు సంబంధించిన ఫైళ్ళు ఉన్న కోర్టులోకే దొంగలు వెళ్ళేలా కుక్క మొరిగిందని, ఆనాటి ఎస్పీ విజయరావు చెప్పడం సిగ్గుచేటన్నాడు. విజయరావు చెప్పిన మాటనే నేడు సీబిఐ చెప్పడం దారుణమన్నారు. అయితే ఆ ఫైళ్ళ దొంగతనం కేసులో చివరిగా లబ్ధి పొందింది మాత్రం గోవర్ధన్‌రెడ్డేనన్నారు. అందు లో నూటికి నూరుపాళ్ళు విజయరావు హస్తం ఉందని సోమిరెడ్డి వక్కాణించాడు. కోర్టు ఆవరణలో 15వేల కేసులకు సంబంధించిన ఫైళ్ళు ఉంటే ఆ దొంగలకు ఒక్క కాకాణి కేసుకు సంబంధించిన ఆధారాలున్న ఫైలు మాత్రమే దొరకడం ఆశ్చర్యంగా ఉందని, అందులో ఎంత నిజం ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చన్నాడు. ఫ్లాట్‌ఫారంపై బతికే చిల్లరదొంగలు ల్యాప్‌టాప్, మొబైల్‌లోని డేటాను కూడా కుక్క డైరెక్షన్‌లోనే తొలగించేశారని సోమిరెడ్డి ప్రశ్నించాడు. ఇప్పటికే సీబిఐ చార్జిషీటు మాత్రమే ఫైలు చేసిందని, కోర్టు అనుమతించి కేసు క్లోజ్ చేయవచ్చు లేకపోతే మరలా రివ్యూ చేసి పునర్విచారణకు ఆదేశించే అవకాశం కూడా ఉందని ఆయన గుర్తు చేశాడు. ఈ కేసులో నువ్వేదో గెలిచి నట్లు టపాసులు కాల్చు కుని కాలర్ ఎగరేస్తూ చంద్ర బాబుని ద మ్ముంటే విచారణకు సిబిఐని కోరమని, నీకు నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదని కాకాణి అంటూ సోమిరెడ్డి హెచ్చరించాడు. నువ్వు 8కేసులు, మీ నాయకుడు జగన్ 31కేసుల్లో ముద్దాయిలుగా ఉంటూ నిజా యతీపరుడైన చంద్రబాబుపై అవాకులు, చవా కులు పేలితే మర్యాదగా ఉండదని హెచ్చరిం చాడు. ఇప్పుడు గెలవవచ్చేమో, నకిలీ డాక్యు మెం ట్ల కేసులో కటకటాలు పాలవడంఖాయమన్నారు.

భీమవరం మావుళ్లమ్మకు దుర్గమ్మ సారె

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 5, ప్రభాత'వార్త' : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బీమవరం మావుళ్ళమ్మ అమ్మవారికి ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ సోమవారం సారెను పంపింది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఆదేశాల మేరకు వైదిక పండితులు సారెను మావుళ్ళమ్మ దేవస్థానంఅధికారులకు అందజేయగా అక్కడ దుర్గమ్మ సమర్పించిన సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మావుళ్ళమ్మ దేవస్థానం వేదపండితులు తదుపరి మావుళ్ళమ్మ అమ్మవారికి ఆ సారెను సమర్పించారు. వైదిక పండ

వార్త

బ్రహ్మాండమైన తప్పులు ఎన్నో చేసిన తరువాత గాని ఎప్పుడూ, ఎవరూ గొప్పవారు కాలేరు.

-మోలియర్

ప్రకృతితో చెలగాటాలొద్దు

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణనష్టం, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సాలకు, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతున్నా పట్టించుకునే వారే లేకుండాపోతున్నారు. పర్యావరణాన్ని కాపాడడాన్ని అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టాను సారంగా ఇసుక తవ్వకాలు మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో దశాబ్దంలో భారత జనాభా దాదాపు 150 కోట్లకు చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని, ముఖ్యంగా అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతి రోజూ మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూములు అదృశ్యమైపోతున్నాయని ఐక్యరాజ్య సమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, ధర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలో ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలెన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ కాగితాలు మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ఇక పెట్రోల్ డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యనియంత్రణ మాటలకే పరిమితమవుతుంది. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానా విధించినా పెరుగుతున్న వాహనాల సంఖ్య రెట్టింపుస్థాయిలో వాహన కాలుష్యాన్ని పెంచుతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లాంటి ప్రదేశంలో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నీటి కాలుష్యం పరిస్థితి అదుపు తప్పుతున్నదేమో. పెరుగుతున్న మురికి వాడల నుండి వెలువడుతున్న కలుషిత నీరు అంచలం చెలుగా నదుల్లోకి చేరుకొని పెద్దపెద్ద నదులనే మురికి కూపాలుగా మారుస్తున్నాయి.ఇలాంటి కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతో సహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదు. కురిస్తే అదే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల పెరిగిపోతున్నది. వరదలు,తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటుచేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్తాన్, ఇరాన్, హైతీ, న్యూజిలాండ్, నేపాల్ లాంటి ఎన్నో దేశాల్లో గత యేడాది వచ్చిన భూకంపాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. సిరియాలో భూకంపం కారణంగా దాదాపు తొమ్మిదివేల మందికిపైగా అసువులు బాశారు. ఆ తర్వాత మొరోకోలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవమయ్యాయి. పశ్చిమ అఫ్ఘానిస్థాన్‌లో వచ్చిన భూప్రకంపనాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూప్రకంపనాల వార్తలు వింటూనే ఉన్నాం. చెన్నై, ముంబయి, కోల్‌కోత, పూణె, ఢిల్లీ లాంటి దాదాపు 70 నగరాలకు భూకంపాలు పొంచి ఉన్నట్లు శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇక వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. తుఫాన్ బారి నుంచి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివి సీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతాన్ని శవాల సీమగా మార్చివేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి మరివిపోలేకపోతున్నారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో వలయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఆర్థిక అంతరాలు అంతరిస్తేనే అభివృద్ధి సాధ్యం

భారతదేశం జనాభా దేశాభివృద్ధికివరంగా భావించవచ్చు. ఇదే సందర్భంలో యువతను వ్యసనాలకు దూరంగా ఉంచాలి. యువతకు నాణ్యమైన విద్యనందించాలి. వారిలో నైపుణ్యాలను పెంచాలి. వారికి తగిన ఉపాధిఅవకాశాలను కల్పించాలి. నైపుణ్యత గల యువత వలన దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధిబాటలో పయనిస్తాయి. జిడిపి వృద్ధిశాతం పెరుగుతుంది. పేదరిక నిర్మూలన, యువత నిర్మాణాత్మకమైన వైఖరిపై అభివృద్ధి ఆధారపడి ఉంది.భారతదేశంలో పేదరికం సమసి పోతున్నదని ఇటీవల ప్రధాని మోడీ వివరించారు. దేశంలోని ప్రజల జీవన ప్రమాణాలు,వారి వ్యక్తిగత సందప పెరగాలి. ఆర్థిక అంతరాలు అంతరించాలి. అదే నిజమైన అభివృద్ధి.

సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచ ఆర్థిక గమనంలో అప్పుడప్పుడూ అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడతాయి.కరోనా మహమ్మారి నుండి తేరుకునేలోగా రష్యా, ఉక్రెయిన్ల మధ్య భీకరయుద్ధం సంభవించింది.కేవలం కొద్దిరోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధం క్యాలెండర్లు మారినా పరిసమాప్తి కావడం లేదు. గతంలో మాదిరిగా యుద్ధ ప్రభావం కేవలం ఒక ప్రాంతానికో, ఒక దేశానికో పరిమితమయ్యే పరిస్థితులులేవు. ఎక్కడ ఏచిన్న తప్పిదం జరిగినా, ఆ పరిణామ ఫలితం ప్రపంచవ్యాప్తంగా పెను ప్రభావం చూపే అవకాశం ఉందనడానికి వర్తమాన ప్రపంచంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభమే ప్రత్యక్ష నిదర్శనం. ప్రపంచదేశాలు ఆర్థికంగా బలపడాలంటే ఆయాదేశాల్లో ఉండే ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. సుస్థిరమైన, అవినీతి రహితమైన పాలనా వ్యవస్థలు ఏర్పడాలి. శాంతి భద్రతల పరిస్థితులు సజావుగా ఉండాలి. జనాభా పెరుగుదల అదుపులో ఉండాలి.నిరంతరమైన అభివృద్ధి ప్రణాళికలతో,పకడ్బందీగా కార్యాచరణ కొనసాగాలి. అప్పుడే పేదరికం అంతమవుతుంది. ప్రపంచంలో రెండువందల సంవత్సరాల క్రితం 100 కోట్ల జనాభా ఉండేది.అది 2024సంవత్సర ప్రారంభానికి 800 కోట్లకు దాటింది. భారతదేశం స్వాతంత్ర్యం వచ్చే నాటికి కేవలం 34కోట్ల జనాభా ఉండేది. భారతదేశంలో జనగణన జరగని కారణంగా ప్రస్తుత జనసంఖ్యను కచ్చితంగా నిర్ధారించకపోయినా కొన్ని విశ్వసనీయ గణాంకాల ప్రకారం144 కోట్లుగా అంచనా వేయడం జరిగింది.చైనా 142కోట్లు, అమెరికా 34కోట్లు,రష్యా 14కోట్లు, జర్మనీ 83కోట్లు, ఫ్రాన్స్ 64 కోట్లు, యు.కె 67 కోట్ల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జనాభాలో భారతదేశం, చైనాలు సుమారు 35శాతం భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.అమెరికా నాలుగు శాతం, ఇండోనేషియా మూడున్నరశాతం, పాక్ సుమారు మూడు శాతం ప్రపంచ జనాభాలో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. నైజీరియా, బ్రెజిల్ దేశాలు మూడుశాతానికి దగ్గరగా, బంగ్లాదేశ్ రెండు శాతానికి కొంచెం ఎక్కువగా ప్రపంచంలో జనాభా భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. అయితే జనాభాను బట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధిని అంచనా వేయలేం.జనాభా ఎక్కువగా ఉన్నా యువజనం తక్కువగా ఉన్నా ఆర్థికంగా అభివృద్ధి చెందడంకష్టసాధ్యం.ఏదైనా ఒక దేశం ఆర్థిక పరిస్థితిని నిర్ణయించే ప్రాతిపదికన జిడిపి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్)అని ఆర్థిక శాస్త్రనిపుణుల భావన. ఒకదేశం అభివృద్ధి, ఆ దేశంలో ఉండే ఆర్థికఅనుకూల పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.సహజ వనరుల సక్రమ వినియోగం, ఎగుమతులు, దిగుమతులు,కొనుగోలు శక్తి ప్రజల జీవన ప్రమాణాలు, ప్రభుత్వం వివిధ రంగాలకు, ప్రజాప్రయోజనాలకు పెడుతున్న ఖర్చులు, ప్రభుత్వానికి వివిధ మార్గాల ద్వారా లభిస్తున్న ఆదాయం తదితర విషయాలన్నీ జిడిపి లెక్కింపులో ప్రధాన పాత్ర వహిస్తాయి. ఏ దేశమైనా ఆర్థికంగా బలంగా ఉంటేనే ఇతర దేశాలు ఆయా దేశాల్లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకువస్తాయి. రాజకీయ సుస్థిరత, అలజడులకు తావులేని ప్రశాంతమైన వాతావరణం, భద్రత, ఇతర దేశాలతో గల సౌహార్ద వాణిజ్యసంబంధాల వలన పెట్టుబడులకు అవకాశమేర్పడుతుంది. ఇతర దేశాల పెట్టుబడులను సద్వినియోగం చేసుకుని,విద్యాధిక యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పిస్తే వారి జీవన ప్రమాణాల స్థాయి పెరుగుతుంది.కొనుగోలు శక్తి పెరుగుతుంది.ప్రభుత్వాలకు వివిధరకాల పన్నులద్వారా ఆదాయం సమకూరుతుంది. నాణ్యమైన ఉత్పత్తుల వలన విదేశాల్లో గారికీ పెరుగుతుంది. తద్వారా ఆదాయం పెరిగి జిడిపిలో వృద్ధిరేటు కనిపిస్తుంది. జిడిపి ఆధారంగా 2024 ప్రారంభం నాటికి అమెరికా,చైనా,జపాన్, జర్మనీలు బలమైన ఆర్థికవ్యవస్థలుగా ఏర్పడ్డాయని గణాంకాలు సూచిస్తున్నాయి.ఇండియా 3730బిలియన్ల యు.ఎస్‌డాలర్ల జిడిపితో ప్రపంచంలో ఐదవ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏర్పడింది.

గత రెండు సంవత్సరాలుగా బ్రిటన్‌లో సంభవించిన ఆర్థిక మాంద్యం వలన జిడిపి తగ్గి ఆర్థికవ్యవస్థ కుప్పకూలిపోయింది. ప్రస్తుతం బ్రిటన్ కొంతవరకు పుంజుకుంటున్నప్పటికీ ఇంకాపూర్తిస్థాయిలో ఆర్థికంగా కోలుకోలేదని చెప్పాలి. ప్రపంచంలో అతి చిన్నదేశాలు కూడా ధనిక దేశాలుగా ఉన్నాయి. ఐర్లాండ్, సింగపూర్, ఖతార్, లక్సంబర్గ్ దేశాల జిడిపి అధిగానే ఉంది. ఐర్లాండ్ నాలెడ్జ్ ఎకానమీలో, హైటెక్ విధానాల్లో, వ్యవసాయ ఉత్పత్తులు, వ్యాపారంలో ముందుకు దూసుకుపోతున్నది.ఫోర్బ్స్ నివేదికప్రకారం అమెరికా జిడిపి సుమారు 27 ట్రిలియన్ డాలర్లు,చైనా సుమారు 18ట్రిలియన్ల యు.ఎస్‌డితో, రష్యా 1.8ట్రిలియన్ల డార్లతో జర్మనీ, 4.4 ట్రిలియన్ డాలర్లతో యు.కె 3.3 ట్రిలియన్ డాలర్లతో ఫ్రాన్స్, మూడు ట్రిలియన్‌డాలర్ల జిడిపితో తమ ఆర్థికమనుగడ కొనసాగిస్తున్నాయి. గతంలో జనాభా తక్కువ ఉండడం వలన రవాణా సౌకర్యాలు పరిమితం కావడంవలన, సాంకేతిక వ్యవస్థలు ఇప్పటిమాదిరిగా అభివృద్ధిచెందని కారణంగా ప్రపంచం ఆర్థికగమనం అంతగా వేగం పుంజుకోలేకపోయింది. ఏదేశ ఉత్పత్తులు ఆ దేశానికే పరిమితమై ప్రపంచం ఎక్కడో దూరతీరాల మధ్య ఉన్నట్లు అగుపించేది. అయితే ప్రస్తుత పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి.అన్నిదేశాలు ఇతర దేశాలపై ఆధారపడక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. సరళీకృత ఆర్థిక విధానాలు,ప్రపంచీకరణ వలన వివిధదేశాల ప్రజల మధ్య రాకపోకలు విస్తృతమైనాయి.ఆధునిక రవాణా సౌకర్యాలు పెరిగాయి. సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు సంతరించుకున్నాయి. ఒకప్పుడు ఇతర దేశాలకు పోయి విద్యార్జన చేసినా, ఉద్యోగాలు చేసినా మేధాశక్తి తరలిపోయిందని, బ్రెయిన్ డ్రెయిన్ వలన నష్టం వాటిల్లుతుందనే వాదనలు వినిపించేవి. అయితే వర్తమానంలో ఈ అనుమానాలన్నీ పటాపంచలైపోయాయి. ప్రపంచమే కుగ్రామంగా మారిపోయింది. వివిధ దేశాలు వివిధ రూపాల్లో పరస్పరం మేధస్సును పంచుకునే మార్గాలు పెరిగాయి. ఇలాంటి నేపథ్యంలో ప్రతీ దేశం అనుకూల పరిస్థితులను అధిగమించి తమ దేశాల ప్రజల ఆర్థికస్థితిగతులను మెరుగు పరుచుకోవాలి. అందుబాటులో ఉన్న సహజ వనరులను, మానవ వనరులను తెలివిగా ఒడిసిపట్టుకుని ఆర్థికంగా బలోపేతం కావడానికి అనేక అవకాశాలున్నాయి. ఆధిపత్య ధోరణులు, అహంకార పూరిత వైఖరి వలన ప్రపంచంలో ఇప్పటికే అనేక యుద్ధాలు జరిగాయి. మనసుంటే మార్గముంటుందనే భావన అక్షరసత్యం. లోయలు, సముద్రాలు అరణ్యాలతో అభివృద్ధికి ఆవల ఉన్న దేశాలు కూడా టూరిజాన్నిపెంచి అభివృద్ధిని సాధించి ప్రజల అవసరాలను తీర్చవచ్చు. స్విట్జర్లాండ్‌లో ప్రజల తలసరి ఆదాయం అధికం. సర్వీసు రంగం స్విట్జర్లాండ్ జిడిపి పెరుగుదలలో ప్రధాన పాత్ర వహిస్తున్నది. ప్రపంచంలోని అత్యంత బలమైన పది ఆర్థిక వ్యవస్థల్లో సింగపూర్ ఒకటి. యునైటెడ్ స్టేట్స్ కంటే 200రెట్ల అధిక సాంద్రతగల సింగపూర్ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నది. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి 3730 బిలియన్ డాలర్లు, చైనా జిడిపి 17,786 బిలియన్ల డాలర్లు. ఇండియా చైనాల జనాభా కంటే నాలుగో వంతు జనాభా కూడా లేని అమెరికా సుమారు 27వేల బిలియన్ డాలర్ల జిడిపి కలిగి ఉంది. అధిక జనాభాతో,ఎక్కువ జన సాంద్రతతో,ఆర్థికంగా వెనుకబడి ఉన్నదేశాలు వివిధమార్గాల ద్వారా అభివృద్ధిని సాధించవచ్చు. జనాభా పెరుగుదలలో హేతబద్ధమైన వైఖరి అవలంబించాలి. యువ జనాభా తగ్గకుండా చూడాలి.యువ జనాభా తగ్గితే చాలా ప్రమాదకరం. సమీప భవిష్యత్తులో భారతదేశ జనాభాలో సగం మంది నగరాల్లోనే ఉండే అవకాశంఉంది.భారతదేశ అర్బన్ జనాభా 36 శాతం. దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఇతర వృత్తులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ ప్రో అర్బన్ విధానాలకు మాత్రమే కాకుండా ప్రో రూరల్ విధానాలకు కూడా పెద్దపీట వేయాలి. భారతదేశమంటే గ్రామీణ ప్రాంతాల సమాహారం. అలాంటి గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం అభివృద్ధికి విఘాతం.భారతదేశంలో ఉన్న యువశక్తి మరేదేశంలోను లేదు. భారతదేశం జనాభా దేశాభివృద్ధికివరంగా భావించవచ్చు. ఇదే సందర్భంలో యువతను వ్యసనాలకు దూరంగా ఉంచాలి. యువతకు నాణ్యమైన విద్యనందించాలి. వారిలో నైపుణ్యాలను పెంచాలి.వారికి తగిన ఉపాధిఅవకాశాలను కల్పించాలి. నైపుణ్యత గల యువత వలన దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయి. జిడిపి వృద్ధిశాతం పెరుగుతుంది. పేదరిక నిర్మూలన, యువత నిర్మాణాత్మకమైన వైఖరిపై అభివృద్ధి ఆధారపడి ఉంది.భారతదేశంలో పేదరికం సమసిపోతున్నదని ఇటీవల ప్రధాని మోడీవివరించారు.దేశంలోని ప్రజల జీవన ప్రమాణాలు,వారి వ్యక్తిగత సందప పెరగాలి. ఆర్థిక అంతరాలు అంతరించాలి.అదే నిజమైన అభివృద్ధి. ●

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.

వినోబాభావే

మీ గౌరవ మర్యాదలు పెరగాలంటే మంచి గుణాలున్న వారి సాంగత్యాన్ని పెంచుకోండి. చెడు సహవాసం చేయడం కంటే ఒంటరిగా ఉండటం మంచిది.

వివేకానంద

ప్రజావాక్కు

తెరపైకి అప్రెంటిస్ విధానం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 6000 టీచర్ పోస్టులు భర్తీచేస్తూ, చేసిన ప్రకటనలో అప్రెంటిస్ విధానాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు.2012 వరకు అప్రెంటిస్ విధానంలోని టీచర్ పోస్టులు భర్తీఅయ్యేవి. ఆ విధానం ప్రకారం టీచర్ ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ మొదటి రెండు సంవత్సరాలు జీతం తీసుకోకుండా కేవలం గౌరవభృతితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని అన్ని ఉపాధ్యాయసంఘాలు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు సంవత్సరాల తరబడి చేసి చివరికి 'అప్రెంటీస్ రద్దు'నుసాధించుకున్నారు.అలాంటిది మరలా ఇప్పుడు అప్రెంటిస్ విధానాన్ని తెరపైకి తీసుకురావటాన్ని అన్ని ఉపాధ్యాయ సంఘాలు, నిరుద్యోగులు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. ఈ ప్రకటనను వెనక్కి తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

-పారేపల్లి సత్యనారాయణ, జంగారెడ్డి గూడెం

తగ్గుతున్న ఉపాధి అవకాశాలు

దేశంలో జిడిపి పెరుగుతున్నా ఉపాధి అవకాశాలు పెరగడం లేదు. ఈ రకమైన వృద్ధిని ఉపాధి రహిత వృద్ధిగా పేర్కొంటున్నా ఇది దేశ ఆర్థికానికి ఎంత మాత్రం మంచిది కాదు. దేశంలో రీసెర్చ్, అభివృద్ధికి నిధుల కేటాయింపు తగ్గుతున్న నేపథ్యంలో యువతకు నైపుణ్యం కొరత కూడా ఏర్పడుతున్నది. దేశంలో నిరుద్యోగం పెరగడం చాలా ఆందోళనకరం.

-భారత అవినాష్, జనగామ

అసూయపరులు

దుర్యోధనుడు పాండవులను అనేక విధాలుగా బాధిస్తాడు. వాళ్లనెప్పుడూ సుఖంగా ఉండనివ్వడు. తెల్లారితే పట్టాభిషేకం జరిగే రాముడ్ని మందర అడవులకు పోయేలాచేస్తుంది. మునీశ్వరుడికి అందమైన భార్య ఉండట మేంటని అహల్యపై కన్నేసి ఆమెను లోబర్చుకోవాలని చూస్తాడు ఇంద్రుడు. అసూయతోనే వీరిలా ప్రవర్తించారు.అయితేఅసూయలో వీరినిమించిపోయారు గత నాయకులు.పేదలకు మంచి చేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుంటే చూడలేకపోతున్నారు. తమపదవులు పోయాయని,కాంగ్రెస్‌కి అధికారం దక్కిందనే అసూయతో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిత్యం ఏదో ఒక విమర్శ చేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

భారతరత్న ఎల్‌కే అద్వానీ

సీనియర్ రాజనీతిజ్ఞుడు లాల్‌కృష్ణ అద్వానీకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించడం హర్షణీయం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా సుదీర్ఘకాలం పనిచేసిన అద్వానీ 2019నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. పాతతరం రాజకీయ నాయకులలో గొప్ప రాజనీతిజ్ఞుడుగా పేరుపొందారు. మంచి వాగ్దాటి అయిన అద్వానీ పార్లమెంటులోఇతరపార్టీ నాయకుల మన్ననలు పొందేవారు. విద్యార్థిదశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగిన అద్వానీ క్షేత్రస్థాయిలో చిన్నపార్టీ పదవుల నుంచి అంచెలంచెలుగా ఎదిగి దేశ ఉపప్రధాని స్థాయికి ఎదిగారు.జాతిఐక్యత, సాంస్కృతిక పరిరక్షణకు పరితపించేవారు. రథయాత్ర పేరుతో దేశమంతా పర్యటించి భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి అమోఘం. అద్వానీ భారతరత్నకు అన్ని విధాలా అర్హులు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

కులవృత్తులు చితికిపోవడం,కుటీర పరిశ్రమలు క్షీణించడం వల్ల అనేక మంది నిరుద్యోగులు ఆటోలు నడుపుకొంటూ పొట్ట నింపుకుంటున్నారు.కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం సదుద్దేశంతో ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం మహాలక్ష్మి పథకం, మహిళలకు ఆర్థిక సాధికారిత కల్పించేదే అయినప్పటికీ దీనివల్ల ఆటోలకు గిరాకీలు తగ్గి అనేక మంది ఆటోడ్రైవర్ల పనికి ముప్పు ఏర్పడింది. పల్లెటూళ్లలో అత్యవసర పరిస్థితుల్లో ఏ అర్ధరాత్రి అపరాత్రి అయినా ఆటో డ్రైవర్లు అందించే సేవలు వెలకట్టలేనివి. కరోనా కాలంలో కూడా వీరు అందించిన సేవలు నిరుపమానం. కావున ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు సుస్థిర భవిష్యత్ కల్పించేందుకు వీలుగా వీరికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

గద్దర్ పేరిట అవార్డులు

నూతన ప్రభుత్వం ప్రకటించిన ప్రజాగాయకుడు గద్దర్ పేరిట నందిస్థానంలో అవార్డులు ఏర్పాటు చేయడం అందరూ మెచ్చదగిన అంశం. అయితే వీటిని అమాయకులైన పేదవారైన, పుస్తకం చేతపట్టకుండా డప్పుతో ఆలపించగల జానపద గాయకులకు గద్దర్ అవార్డు ప్రదానంచేస్తే సముచితం.వారు స్వయం ప్రతిభతో రాణించగలరు. ఉపాధికి తోడ్పడేలా, జనాపదులకు, ఆర్థిక సహకారం అందించేలా ప్రభుత్వ సహాయాలు ఉండాలి.

-ఆర్‌కె. హైదరాబాద్

పొంచి ఉన్న దుష్ప్రచార ప్రమాదం

మేకిరి దామోదర్

ప్రపంచంలో ఎంతటి ఘనకార్యాన్నైనా తప్పుడు మార్గంలోనో,దుష్ప్రచారంతోనో సాధించలేం.వాస్తవాలు, మంచితనంతో అన్నిసమస్యలూ సాధించవచ్చు. విజయాలను సంతోషంతో అపజయాలను ధీరత్వంతో స్వీకరించడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి.అహంకారం,గర్వం తలకెక్కితే ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది. పాలకులు ఎప్పుడూ సేవలకులుగా నిబద్ధతను, చిత్తశుద్ధిని అలవర్చుకుంటే నాయకులయ్యేయోగ్యతకు అర్హులు.తప్పుడు సమాచారంతో వాస్తవాలను దాచడం,ఉద్దేశపూర్వక దుష్ప్రచారం, ఆర్థిక అసమానతలు,యుద్ధభయం, ప్రకృతివైపరీత్యాలు, కాలుష్యం, అనారోగ్యం,అశాంతిలాంటి వాటి మూలంగా ప్రపంచఆర్థిక, సామాజిక,జీవ మనుగడే పెనుప్రమాదంలో పడుతుందన్న ఆందోళనలో నేడు ప్రపంచంఉంది.ఎలాగైనా అధికారాన్ని, ఆధిపత్యాన్ని చెలాయించాలన్న దురాశ, చెడు ఆలోచనలు, దుష్ప్రచారాలు తాత్కాలికమైన రాజసాన్ని ఇస్తాయేమో! కానీ వాస్తవాలు తెలిసిపోయిన తర్వాత ఎంత గొప్పవారినైనా సర్వనాశనం చేస్తుందనేది మరిచిపోకూడదు. నిజం చెప్పలేనుకోకముందే, అ(బద్ధం) వాస్తవం ప్రపంచాన్ని చుట్టేస్తోందన్న సామెతలా సామాజిక మాధ్యమాలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయి. వీటిని కట్టడి చేయాలనే చర్చ కూడా జరుగుతుంది. నిజాయితీయే నిలబడుతుంది.వాస్తవాలే ఉనికికి ఊపిరి పోస్తాయనేది కఠినసత్యం. ప్రపంచంలో భారత్,అమెరికా, బ్రిటన్ తోసహా పలుదేశాలలో ఎన్నికల వేళ దుష్ప్రచారంతో సమాజం చీలికలు పీలికలయ్యే ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆర్థిక నివేదిక ఈ మధ్యనే తాజాగా వెల్లడించింది.త్వరలో జరగబోయే భారత్, అమెరికా, బ్రిటన్లతో సహా ప్రపంచంలోని పలు దేశాలు ఎన్నికలకువెళ్లబోతున్నాయి.ఈసందర్భంగా ఆన్‌లైన్‌లో, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం, తప్పుడు సమాచార వ్యాప్తి పెరిగిపోతున్నదని, అది కొత్తగా ఎన్నికైన ప్రభుత్వాల అర్హతను, చట్టబద్ధతను శంకించడానికి దారితీస్తుందని ప్రపంచ ఆర్థిక నివేదిక హెచ్చరిస్తుంది. ఇలా వచ్చేరెండేళ్లలో ఎన్నికల వేళ దుష్ప్రచారం ఫలితంగా సమాజం భిన్నవర్గాలుగా చీలిపోవడమే అతిపెద్ద ముప్పుగా నివేదిక తెలిపింది. దీంతోపాటు అంటువ్యాధులు, అక్రమ, ఆర్థిక కార్యకలాపాలు, ఆదాయ అసమానతలు, కార్మిక, కొరతను స్వల్పకాలిక ముప్పుగా వర్గీకరించింది. వచ్చే పదేళ్లలో వాతావరణ వైపరీత్యాలను తీవ్ర ముప్పుగా డబ్ల్యుఈఎఫ్ నివేదిక పరిగణించింది. మొత్తం మీద ఎన్నికలవేళ దుష్ప్రచారం,ప్రకృతి ప్రకోపాలు,సమాజం భిన్న వర్గాలుగా చీలిపోవడం, సైబర్‌అభద్రత, దేశాలమధ్య సంఘర్షణలను ప్రపంచానికి ఎదురవుతున్న ఐదుస్వల్పకాలిక,దీర్ఘకాలిక ముప్పులుగా డబ్ల్యుఈఎఫ్ పరిగణిస్తుంది. ఇలా భారత్‌తోసహా రెండేళ్లలో ఎన్నికలు జరుగుతున్న దేశాలలో తప్పుడు సమాచారం ప్రభుత్వాల చట్టబద్ధతకు ఆశనిపాతంగా మారనుంది. ఈ కృత్రిమ మేధస్సు సృష్టించే తప్పుడు సమాచారం, డీఫ్‌ఫేక్ లాంటి ప్రసార, ప్రచారాలనుగుర్తించడం చాలాకష్టంగా మారిందని, మైనార్టీ కమ్యూనిటీ నిర్దిష్ట సమూహాలను లక్ష్యంగా చేసుకుంటుందని కూడా నివేదిక హెచ్చరించింది.ఇప్పటికే తప్పుడు ప్రచార పరిపాలన ప్రభావం ఎంతగా ఉంటుందో వరల్డ్ ఎకనామిక్ ఫోరం వచ్చే రెండేళ్ల ము

ప్రచార కార్యక్రమాల్లో పిల్లలను ఉపయోగించొద్దు

పార్టీలకు ఇసి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: దేశంలో ఎన్నికల సందడి నెలకొంది. రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొనాల్సి ఉంది. మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయి. మే చివరి వారం నాటికి కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మంగా తీసుకుంటోన్నాయి. అన్ని పార్టీలు, వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఎన్డీఎ, ఈ సారి గద్దెనెక్కడానికి ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. దీనికి అనుగుణంగా వ్యూహ, ప్రతివ్యూహాలను రూపొందించుకుంటోన్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలను వినియోగించుకునే రాజకీయ పార్టీలకు హెచ్చరికలను జారీచేసింది. మైనర్ బాలురు/బాలికలతో ఎన్నికల ప్రచారం చేసే రాజకీయ పార్టీలు గానీ, వాటి తరపున పోటీ చేసే అభ్యర్థులపై గానీ కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపింది. ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్‌షో, ఇంటింటికీ తిరగడం, తమకు అనుకూలంగా నినాదాలు చేయడం, పోస్టర్లు, పామ్ ప్లేట్లను పంచడం వంటి ప్రచారాలు లేదా దానికి సంబంధించిన కార్యక్రమాల్లో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని ఇసి అన్ని రాజకీయ పార్టీలు/అభ్యర్థులకు సూచించింది. తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థులు పిల్లలను ఎత్తుకోవడం, తమ వాహనాల్లో తిప్పడాన్ని కూడా నిషేధించినట్లు ఇసి తెలిపింది. అలా చేయడం మార్గదర్శకాల ఉల్లంఘన కిందికి వస్తుంది. ఒక రాజకీయ పార్టీ లేదా అభ్యర్థికి అనుకూలంగా పాటలు, పద్యాలు పాడడం, డాన్స్ చేయడం, అనుకూలంగా మాట్లాడడం వంటివీ ప్రచారం కిందకే వస్తాయి.

వివాదంలో యుకె ప్రధాని రిషి సునాక్

కాంట్రాక్టులన్నీ మామకు కట్టబెడుతున్నాడన్న ఆరోపణలు

లండన్, ఫిబ్రవరి 5: యుకె ప్రతిపక్ష లేబర్ పార్టీ పలు మీడియా సంస్థలు బాంబు పేల్చాయి. భారత్‌కు చెందిన రెండవ అతిపెద్ద ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ యుకెలో వృద్ధి సాధించేలా, అందుకు తాను సహాయం చేయడంపై సంతోషంగా ఉన్నట్లు ఆ దేశ వాణిజ్య శాఖ మంత్రి లార్డ్ డొమినిక్ జాన్సన్ అన్నారని, అందుకు ఊతం ఇచ్చేలా కొన్ని ఫొటోల్ని, పలు కీలక డాక్యుమెంట్లను బహిర్గతం చేశాయి. ఇంతకి ఆ ఫొటోలు ఎవరివి? ఆ డాక్యుమెంట్లలో ఏముంది? లేబర్ పార్టీ విడుదల చేసిన డాక్యుమెంట్లలో యుకెలో ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్టులు ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలంటే అందుకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు ఇవ్వడంతోపాటు బిడ్డింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. అవేం లేకుండా నేరుగా యుకె ప్రభుత్వం ఇన్ఫోసిస్‌కు ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్ట్‌లను అప్పనంగా కట్టబెడుతున్నాయని ప్రతిపక్ష పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. యుకెలో 750 మిలియన్ పౌండ్‌ల విలువైన కాంట్రాక్ట్‌ను రిషిసునాక్, ఆయన భార్య,ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నారాయణమూర్తి కుమార్తెకు వాటాలున్న ఇన్ఫోసిస్‌కు అప్పగించే ప్రయత్నం చేస్తున్నట్లు మీడియా సంస్థలు జరిపిన అంతర్గత విచారణలో తేలినట్లు పేర్కొన్నాయి. ఇటీవల 750 మిలియన్ పౌండ్‌ల కంటే ఎక్కువ విలువైన యుకె ప్రభుత్వ కాంట్రాక్టులను పేరున్న ఐటి కంపెనీలకు అందించేలా రిషిసునాక్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన జాబితాలో ఇన్ఫోసిస్ ఉన్నట్లు సమాచారం. అంతేకాదు ఇంటెలిజెంట్ ఆటోమేషన్ అని పిలవబడే కాంట్రాక్ట్‌ను ఎన్‌హెచ్‌ఎస్ షేర్డ్ బిజినెస్ సర్వీసెస్ అనే సంస్థ యుకెలో 250 మిలియన్ పౌండ్ల కాంట్రాక్ట్‌ను 25 ఐటి కంపెనీలకు అప్పగించినట్లు, వాటిల్లో భారత్ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ ఉన్నట్లు లేబర్ పార్టీ విడుదల చేసిన ఆ డాక్యుమెంట్లలో ఉంది.

రిషి సునాక్ ప్రభుత్వ ఫైనాన్షియల్ కండక్ట్ అథారిటీ విభాగానికి ఐటి సేవలు అత్యవసరం. ఇందుకోసం 562.5 మిలియన్ల విలువైన కాంట్రాక్ట్ కోసం 62 సంస్థలు పోటీ పడ్డాయి. వాటిల్లో ఇన్ఫోసిస్ ఉన్నట్లు సమాచారం. ఇవన్నీ ఫ్రేమవర్క్ అగ్రిమెంట్ కిందకి వస్తాయి. అంటే టెండరింగ్ లేకుండా ప్రభుత్వ సంస్థలు నేరుగా కాంట్రాక్టులను ప్రైవేటు సంస్థలకు ఇచ్చేందుకు అనుమతిస్తాయి.

ఇక యుకె ప్రభుత్వం నుంచి కాంట్రాక్ట్‌లు పొందినందుకు ఎలాంటి చెల్లింపులు జరపలేదని, ట్యాక్స్ చెల్లించే అవకాశం ఉందని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఎఫ్‌సిఎ ప్రతినిధులు మాత్రం తాజా డిజిటల్ సర్వీసెస్ ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ప్రకారం కుదుర్చుకున్నవే తప్ప మేం ఇంకా ఎవరికి ఎలాంటి కాంట్రాక్టులను ఇవ్వలేదని చెప్పారు. పైన పేర్కొన్నట్లుగా 750 మిలియన్ల పౌండ్ల ప్రభుత్వ కాంట్రాక్ట్‌ను ఇన్ఫోసిస్‌కు అప్పగించే సమయంలో యుకె వాణిజ్య శాఖ మంత్రి లార్డ్ డొమినిక్ జాన్సన్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు లేబర్ పార్టీ విడుదల చేసింది. తమ దేశంలో ఇన్ఫోసిస్ వృద్ధి సాధించేందుకు తన వంతు చేస్తున్న సహాయంపై జాన్సన్ సంతోషం వ్యక్తం చేసినట్లు విమర్శలు కురిపిస్తుంది. అంతేకాదు, యుకెలో ఇన్ఫోసిస్ బిజినెస్ పరంగా తన వల్ల ఎంత మేరకు లాభం చేకూరుతుందో అంత చేయాలని ఇన్ఫోసిస్ ప్రతినిధులు జాన్సన్‌తో చెప్పారని పేర్కొన్నాయి. యుకెలో వ్యాపార వ్యవహారాలకు సంబంధించిన అంశంలో భారత్‌లోని ఇన్ఫోసిస్ ప్రధాన కార్యాలయంలో బెంగళూరులో యుకె వాణిజ్య శాఖ మంత్రి డొమినిక్ జాన్సన్ ఆ సంస్థ ప్రతినిధులతో భేటీ అయిన ఫొటోల్ని విడుదల చేసింది. ఈ అంశంపై ఇన్ఫోసిస్, అటు రిషి సునాక్‌లు స్పందించాల్సి ఉంటుంది.

మాజీ ప్రధాని అయినా..

జైల్లో పనిచేయాల్సిందే!

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5: మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆయనకు పలు కేసులలో యేళ్లకొద్దీ శిక్షలు పడుతున్నాయి. మాజీ ప్రధాని కావడంతో హై ప్రొఫైల్ హోదా కల్పించారు. అయినా సరే, ఆయన జైల్లో పనులు చేయాల్సి ఉంటుందని అంతర్జాతీయ వార్తా కథనాల్లో వెల్లడయింది. అధికారిక రహస్యపత్రాలదుర్వినియోగం కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్, ఆయన సన్నిహితుడు, విదేశాంగ శాఖ మాజీ మంత్రి షా మహమ్మద్ ఖురేషికి పదేళ్ల జైలు శిక్ష పడింది. వారిద్దరూ ప్రస్తుతం రావల్పిండిలోని అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న అడియాలా జైల్లో ఉన్నారు. వారికి హైప్రొఫైల్ హోదా ఉండటంతో మిగతా ఖైదీల నుంచి విడిగా ఉంచుతారు. జైలు మాన్యువల్ ప్రకారం వారికి రెండు జతల యూనిఫాం కూడా ఇచ్చారు. అయితే మిగతా కేసుల్లో ఇమ్రాన్‌పై విచారణ జరుగుతుండటంతో ప్రస్తుతం ఆయన యూనిఫాం ధరించాల్సిన అవసరం లేదు. కానీ వీరిద్దరూ జైలు ప్రాంగణంలో పనిచేయాల్సి ఉంటుందని రాతపూర్వక ఆదేశాలు ఉన్నాయి. సంబంధిత వర్గాల ప్రకారం మిగతా వారిలా హైప్రొఫైల్ ఖైదీలను తోటపని, వంటపని, కర్మాగారాలు, ఆసుపత్రుల్లో పని చేయించరు. వారు మెయింటెనెన్స్ విభాగంలో లేక జైలు అధికారులు అప్పగించిన మిగిలిన పనులు చేస్తుంటారు. వారి హోదా ప్రకారం వారి ఆహారాన్ని వారే తయారుచేసుకునే వెసులుబాటు ఉంది. ఇమ్రాన్‌తోపాటు ఆయన భార్య బుష్రా బీబీ కూడా జైలు శిక్ష ఎదుర్కొంటున్నారు. తోషఖానా కేసులో వీరిద్దరికి 14 యేళ్ల శిక్ష పడగా నిబంధనలకు విరుద్ధంగా వివాహం చేసుకున్నారన్న ఆరోపణలకు సంబంధించి తాజాగా మరో యేడేళ్ల జైలు శిక్ష పడింది.

హెచ్-4 వీసాదారులకు శుభవార్త

'వర్క్ ఆథరైజేషన్' బిల్లు ఆమోదానికి గ్రీన్ సిగ్నల్!

వాషింగ్టన్, ఫిబ్రవరి 5: అమెరికాలో హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరటనిచ్చే కీలక బిల్లును త్వరలో సెనెట్ ఆమోదించనుంది. దీంతో సుమారు లక్ష మందికి లబ్ధి చేకూరనుంది. ఆదివారం అమెరికన్ సెనెట్‌లో రిపబ్లికన్‌లు, డెమోక్రాట్‌ల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల్లో 'జాతీయ భద్రతా ఒప్పందానికి' ఆమోదం తెలిపేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. హెచ్-1బి వీసాదారులు జీవిత భాగస్వాములు, 21 యేళ్లలోపు వయసున్న వారి పిల్లలు ఉద్యోగం చేసుకోవడానికి వీలుగా హెచ్-4 వీసాలు జారీచేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్, ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి యేడాది సమయం పడుతుంది. దీనివల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి హెచ్-4 వీసాలు జారీ చేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్, ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు ప్రక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి యేడాది సమయం పడుతుంది. దీని వల్ల హెచ్-4 వీసాదారులు ఉద్యోగావకాశాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనలు మార్చి 'ఆటోమేటిక్‌గా వర్క్ ఆథరైజేషన్' కల్పించేలా రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలపనున్నట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగా తీసుకొస్తున్న బిల్లు మన దేశాన్ని బలోపేతం చేయడంతో పాటు సరిహద్దులను సురక్షితం చేస్తుంది. చట్టబద్ధంగా వలసలకు అవకాశం కల్పిస్తుంది' అని బైడెన్ తెలిపారు. 'ఈ విధానం కింద యేటా 18 వేల మందికి ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డులను జారీచేస్తారు. ఐదేళ్లలో సుమారు 1,58,000 మందికి లబ్ధి కలుగుతుంది. అలాగే యేడాదికి 25వేల మంది కె-1, కె-2, కె-3 వలసేతర వీసా ఉన్నవారితో పాటు, లక్ష మంది హెచ్-4 వీసాదారులకు తమ జీవిత భాగస్వామి పనిచేసే ప్రాంతంలో ఉద్యోగం చేసే అవకాశం లభిస్తుంది' అని వైట్‌హౌస్ వెల్లడించింది. హెచ్-4 వీసా కలిగిన వారు ఉద్యోగాలు చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తూ 2015లో ఒబామా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందఇ. దీంతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగి ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన వారికి ఆర్థికంగా కొంత ఊరట లభించింది. ఈ వీసాలు పొందిన వారిలో ఎక్కువగా భారతీయ మహిళలే ఉన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిపై ఆంక్షలు విధించారు. దీంతో వివిధ రంగాల్లో నిపుణులైన భారతీయులు ఉద్యోగావకాశాలు కోల్పోయారు.

యుపిలో ఘోర రోడ్డు ప్రమాదం

జవాన్‌సహా ఆరుగురు మృతి

లక్నో, ఫిబ్రవరి 5: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ దేహత్‌లో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బిఎస్ఎఫ్‌కు చెందిన జవాన్‌సహా ఆరుగురు మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడగా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సమాచారం మేరకు.. కాన్పూర్ దేహత్‌లోని సికింద్రాలోని సందల్‌పూర్ రహదారిపై జగన్నాథ్‌పూర్ గ్రామ సమీపంలో సోమవారం వేకువజామున స్విఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కారులో ఆరుగురు మృతిచెందగా.. ఇద్దరు చిన్నారులు సురక్షితంగా బయటపడ్డారు. బౌరయా జిల్లాకు చెందిన వీరంతా మధ్యప్రదేశ్‌లో భిండ్‌లోని ఫుఫ్‌గావ్‌లో తిలక్ వేడుకలో పాల్గొని.. తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

లక్నో జైలులో 63 మందికి హెచ్ఐవి!

లక్నో, ఫిబ్రవరి 5: ఉత్తరప్రదేశ్‌లోని లక్నో జిల్లా జైలులో కలకలం రేగింది. శిక్ష అనుభవిసునతన్న 63 మంది ఖైదీలకు హెచ్ఐవి పాజిటివ్‌అని నిర్ధారణ అయింది. డిసెంబరులో నిర్వహించిన పరీక్షల్లో 36 మందికి ఈ వైరస్‌సోకినట్లు తేలగా తాజాగా ఆ సంఖ్య మరింతపెరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే వైరస్ వ్యాప్తికి గల కారణాలపై స్పష్టత కొరవడిందని వీరిలో చాలామందికిడ్రగ్స్ తీసుకునే అలవాటు ఉందని, వాటిని శరీరంలోకి ఎక్కించుకునే క్రమంలో ఒకరు ఉపయోగించిన సిరంజిని మరొకరు వాడటంవల్లే ఈవైరస్ వ్యాపించిందని ప్రాథమిక అంచనావేసారు. వీరందరికి ముందే హెచ్ఐవి ఉందని, ఈజైలులోకి వచ్చిన తర్వాత ఎవరికీ సంక్రమించలేదన్నారు. బాధితులందరికీ లక్నోలోని ఒక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఈజైలులో ఇంతపెద్ద మొత్తంలో హెచ్ఐవికేసులు బయటపడటం ఇదే తొలిసారి. దీనికి గల కారణాలనుగుర్తించేందుకు ప్రత్యేకంగా దర్యాప్తుచేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కసారిగా భారీ సంఖ్యలోకేసులు నమోదు కావడంతో ఇక్కడ మిగిలినఖైదీల ఆరోగ్యభద్రతపై ఆందోళన వ్యక్తం అవుతోంది. కేసుల సంఖ్య పెరగకుండా వైద్య ఆరోగ్యశాఖ సూచనమేరకు నియంత్రణ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

నా అరెస్టులో రాజ్‌భవన్ ప్రమేయం ఉంది

హేమంత్ సోరెన్

రాంచీ, ఫిబ్రవరి 5: జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇడి తనను అరెస్టు చేయడంలో గవర్నర్ ప్రమేయం కూడా ఉందని ఆరోపించారు. చంపయ్ సోరెన్ నేతృత్వంలోని ప్రభుత్వ బలపరీక్షలో పాల్గొనడానికి హేమంత్ సోరెన్‌కు కోర్టు అనుమతించింది. ఈ క్రమంలో ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ, తన అరెస్టును భారత ప్రజాస్వామ్యంలో నల్లఅధ్యాయం అని అన్నారు. భూ కుంభకోణంతో తనకు సంబంధం ఉందని నిరూపించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హేమంత్ సోరెన్ సవాలు విసిరారు. చట్టాన్ని దుర్వినియోగం చేయడం ఎలాగో వారి నుంచి నేర్చుకోవాలని కేంద్రాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు. నేరం రుజువైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. తన అరెస్టుకు 2022 నుంచి కుట్ర చేస్తున్నారని చెప్పారు. 'మేము ఇంకా ఓటమిని అంగీకరించలేదు. నన్ను కటకటాల వెనక్కి నెట్టి విజయం సాధించగలమని భావిస్తే, జార్ఖండ్‌లో ప్రతి మూలలో గిరిజనులు, దళితులు తమ ప్రాణాలను అర్పించడానికి సిద్ధంగా ఉన్నారు' అని హేమంత్ సోరెన్ అన్నారు. కేంద్రం 2019 తర్వాత స్కామ్‌లను మాత్రమే చూస్తోంది.

2000లలో జరిగిన స్కామ్‌లను చూడలేరు. గిరిజనులు రాష్ట్రాలకు చీఫ్‌లుగా, ఐఎఎస్ లేదా ఐపిఎస్ కావాలని కేంద్రం కోరుకోవడం లేదు. గిరిజన నాయకుల ప్రభుత్వాల కాలవ్యవధిని శాంతియుతంగా పూర్తి చేయనివ్వరు. నాకు అలాంటి పరిస్థితే ఎదురవుతోంది' అని హేమంత్ సోరెన్ అన్నారు. భూ కుంభకోణం కేసులో జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టు చేసింది. దీంతో జెఎంఎం, కాంగ్రెస్ ఆర్జేడీ సంకీర్ణ కూటమి తరపున హేమంత్ సోరెన్ సన్నిహితుడు చంపయ్ సోరెన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేశారు.

పాక్‌లో పోలీస్‌స్టేషన్‌పై

టెర్రరిస్టుల దాడి

10 మంది పోలీసులు మృతి

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5: పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. సార్వత్రిక ఎన్నికలకు మూడు రోజుల ముందు పోలీసులే లక్ష్యంగా దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో సుమారు 10 మంది పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. డేరా ఇస్మాయిల్‌ఖాన్‌లోని చోడ్వాన్ పోలీసు స్టేషన్‌పై ఉగ్రవాదులు సోమవారం దాడి చేశారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో పోలీసుస్టేషన్‌లోకి ప్రవేశించిన టెర్రరిస్టులు.. విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో దాదాపు 10 మంది పోలీసు అధికారులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఉగ్రవాదులు పోలీసు స్టేషన్‌లోకి ప్రవేశించిన తర్వాత హ్యాండ్ గ్రెనేడ్లను ఉపయోగించినట్లు స్థానిక అధికారులను ఉటంకిస్తూ ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. దీని వల్లనే ఎక్కువ నష్టం వాటిల్లినట్లు పేర్కొంది.

28 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు

అవివాహిత పిటిషన్‌ను కొట్టేసిన ఢిల్లీ కోర్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: తన 28 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించాలని ఓ అవివాహిత వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం కొట్టేసింది. '28 వారాల పిండంలో ఎలాంటి అసాధారణ లోపాలు లేవు. ఇలాంటి భ్రూణహత్యలను అనుమతించలేము' అని ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు జస్టిస్ సుబ్ర మణియం ప్రసాద్ ఆదేశాలు వెలువరించారు. పిండాన్ని తొలగించేందుకు చట్టబద్ధంగా 24 వారాలలోపే అనుమతి ఉండడంతో ఆమె 28 వారాల పిండాన్ని తొలగించడానికి వైద్యులు నిరాకరించారు. దీంతో మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం తన 28 వారాల గర్భాన్ని అబార్షన్ చేసుకోవడానికి అనుమతించాలని ఆ యువతి హైకోర్టును ఆశ్రయించింది. ఆమెతరపు న్యాయవాది అమిత్ మిశ్రా మాట్లాడుతూ గర్భం దాల్చిన విషయం ఆమెకు తెలియదని, జనవరి 25న ఆమె 27 వారాల గర్భవతి అని తెలిసిందనిచెప్పారు. యువతి అవివాహితురాలని, ఆమె గర్భం దాల్చిన విషయం ఆమె కుటుంబంలో ఎవరికీ తెలియదని, పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. మహిళ మానసిక, శారీరక స్థితితో పాటు పిండం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ని వైద్య పరీక్షలకు ఆదేశించాలని ఆయన కోర్టును కోరారు. దీనిపై కోర్టు ఆదేశాలు వెలువడ నున్నాయి.

బలపరీక్ష నెగ్గే వ్యూహాలతో ఢిల్లీకి బీహార్ సిఎం!

పాట్నా, ఫిబ్రవరి 5: తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టిన నితీష్‌కుమార్ ఈనెల 12వ తేదీ బలపరీక్షకు సిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగానే ఆయన ఏడో తేదీ ప్రధాని నరేంద్ర మోడీతోపాటు హోంమంత్రి అమిత్‌షా, పార్టీ అగ్రనేత జెపినడ్డాలను కలిసేందుకు ఢిల్లీకి వెళుతున్నారు. కొత్తగా వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం 12వతేదీ బీహార్ అసెంబ్లీలో బలపరీక్షలో నెగ్గాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లి అగ్రనేతలను కలుస్తారు. రెండు రోజులపాటు ఆయనదేశరాజధానిలోనే ఉంటారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినతర్వాత మొదటిసారిగా నితీష్ మోడీని కలిసేందుకు వెళుతున్నారు. 12వ తేదీ బలపరీక్షకోసమే ఆయన ప్రధానిమోడీ, ఇతర బిజెపి అగ్రనేతలను కలుస్తారని తెలుస్తోంది. ఇద్దరు డిప్యూటీ సిఎంలు సామ్రాట్‌చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు కూడా ఇప్పటికే ఢిల్లీలో మకాంవేసి ఉన్నారు. ప్రధానిని కలిసిన వెంటనే రాష్ట్ర బిజెపి చీఫ్‌కూడా అయన సామ్రాట్‌చౌదరి మాట్లాడుతూ ఆర్జేడి ఎమ్మెల్యేల కొనుగోలుకు ఉపక్రమిస్తోందని ఆరోపించారు. బలపరీక్షలో తమ కూటమి నెగ్గకుండా కుట్రలు చేస్తోందని విమర్శించారు. అయితే అలాంటివేమీ కుదరవని చెపుతూ మాజీ సిఎం జితన్‌రామ్ మాంజీ కూడా తమకే మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఎన్డీయే ఇప్పటికే తమకు 128 మంది ఎమ్మెల్యేల మద్దతున్నదని గవర్నర్‌కు లేఖ ఇచ్చామని, మ్యాజిక్ ఫిగర్ కేవలం 122 మాత్రమేనని సామ్రాట్‌గుర్తుచేసారు. మెజార్టీ ఉన్నపుడు మాకు కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు అవసరం లేదని అన్నారు.

జిఎస్టీ బకాయిల చెల్లింపులపై లోక్‌సభలో రగడ

కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్, కాంగ్రెస్ ఎంపి అధీర్‌రంజన్ మధ్య వాగ్వాదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, కాంగ్రెస్ ఎంపి అధీర్‌రంజన్ చౌధరి మధ్య మాటల యుద్ధంచోటుచేసుకుంది. జిఎస్టీ వాటాను విడుదల చేయకుండా బిజెపియేతర పార్టీ పాలిత రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని అధీర్ విమర్శించారు. దక్షిణ భారతదేశంపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.దీనిపై సీతారామన్ స్పందిస్తూ.. ఆర్థిక సంఘం సిఫార్సు మేరకే నిధులు విడుదలవుతాయని, ఇష్టానుసారం కుదరదని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఎంపి ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక సామర్థ్యంపై లోకసభలో సోమవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధీర్ రంజన్ మాట్లాడుతూ.. బిజెపియేతర పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీనికి కర్ణాటకే ఉదాహరణ అని చెప్పారు.

అక్కడ బిజెపి అధికారంలో ఉన్నంతవరకు ఎప్పటికప్పుడు జిఎస్టీ చెల్లింపులు చేసేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయినప్పటి నుంచి ఆ ప్రస్తావనే లేదని విమర్శించారు. 2024 మధ్యంతర బడ్జెట్‌లోనూ కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. నిధుల విడుదల చేయకపోవడంతో 15వ ఆర్థిక సంఘం కింద ఆ రాష్ట్రానికి రూ.11 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సభకు వివరించారు. దీనిపై బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు ధర్నా కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.

దీనిపై సీతారామన్ స్పందిస్తూ.. తన ఇష్టప్రకారం కాకుండా ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే నిధుల కేటాయింపు జరుగుతుందని అధీర్ అర్థం చేసుకోవాలన్నారు. ఎస్‌జిఎస్‌టి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికే చెల్లుతుందని, సిజిఎస్టీ మాత్రం ఆర్థిక సంఘం సలహా మేరకు విభజిస్తామని చెప్పారు.

జిఎస్టీ వాటా విడుదలలోనూ దాని సిఫార్సులే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అంతేతప్ప ఎలాంటి రాజకీయాలకు తావుందని స్పష్టం చేశారు. 'ఆరు నెలల క్రితం వరకు కర్ణాటకలో అంతా సజావుగా సాగిందని అధీర్ చెబుతున్నారు. అందులో తప్పేముంది. చేయాల్సిన వాటిపై కాకుండా.. వేరే వాటిపై ఖర్చు చేసి.. బకాయిలు రాలేదంటే ఎలా? మీరే తప్పుచేసి.. దానిని కేంద్రంపై నెట్టివేయడం సరికాదు' అని ఘాటుగా సమాధానమిచ్చారు. మధ్యమధ్యలో అధీర్ రంజన్ కలగజేసుకుంటుండగా.. 'ఆర్థిక సంఘం చెప్పనిదే నేనేం చేయలేను. నాకు విచక్షణ లేదనుకోవద్దు.. ఇంకేమైనా కావాలనుకుంటే ఆర్థిక సంఘంతో మాట్లాడుకోండి' అంటూ కోపంగా తన సీట్లో కూర్చుండిపోయారు.

రాజ్యసభ ఎంపిగా ప్రమాణం చేయలేకపోయిన ఆప్ నేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: జైలుఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ సోమవారం రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆయన ప్రమాణానికి నిరాకరించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రివిలెజ్ కమిటీ ఆయనపై వి

తూర్పుగోదావరి, కాకినాడ డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

06 మంగళవారం ఫిబ్రవరి. 2024 6

అప్రమత్తంగా ఉండండి

దృష్టి మరల్చి సొమ్ము దోచేవారున్నారు ..

డీఎస్పీ అంబికా ప్రసాద్

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

దృష్టి మరలించి డబ్బులు దొంగిలించే వాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండండి అని డీఎస్పీ అంబికా ప్రసాద్ హెచ్చరించారు. అమలాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి 1) అమలాపురం టౌన్, 2) అమలాపురం తాలూకా, 3) అల్లవరం, 4) ఉప్పలగుప్తం, 5) ముమ్మిడివరం, 6) ఐ. పోలవరం, 7) కాట్రేనికోన పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి వారందరికీ గమనిక: ఈనెల 3వ తేదీ ఉదయం సుమారు 11 మరియు 11:45 గంటల మధ్య రావులపాలెం లో ఒక బ్యాంకు వద్దకు ఒక వ్యక్తి (బాధితుడు) వెళ్లి లక్ష రూపాయలు డ్రా చేసుకొని బయట పార్కు చేయబడిన తన మోటారు సైకిల్ వద్దకు రాగా దాని యొక్క ముందు చక్రం అప్పటికే పంక్చర్ అయి ఉంది. తన లక్ష రూపాయలను మోటార్ సైకిల్ కు గల సైడ్ బాక్స్ లో పెట్టుకొని తాళం వేసి మోటార్ సైకిల్ నడిపించుకుంటూ హైవేలో రద్దీగా ఉన్నటువంటి జనం మధ్య వెళుతుండగా ఎవరో బాక్సు గట్టిగా కొట్టినట్టు అనిపించి ఆగి బాక్స్ ఓపెన్ చేసి చూసుకుంటే అప్పటికి డబ్బులు ఉన్నాయి. తర్వాత అదేవిధంగా మోటార్ సైకిల్ ను తోసుకుంటూ వెళుతున్న క్రమంలో జన సమర్థంలో కొంతసేపటికి బాక్స్ ను ఓపెన్ చేసి డబ్బులు దొంగిలించుకుని వెళ్లిపోయారు. ఈ విషయాన్ని కొంతసేపటి తర్వాత మాత్రమే ఆయన గ్రహించగలిగారు. ఈ విషయమై రావులపాలెం పోలీస్ స్టేషన్ లో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ ఉన్నారు. ఈ విధంగానే కాకుండా బ్యాంకుల వద్ద, ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వద్ద కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దృష్టి మరల్చడానికి అనేక రకాల పద్ధతులను ప్రయోగించి డబ్బులు దొంగిలిస్తారు. అందులో కొన్ని ఉదాహరణకు నమిలిన బిస్కెట్ ను వ్యక్తుల మీదకు లేదా వాహనాల మీదకు ఉమ్మి వేసి పిల్లలు మలవిసర్జన చేశారు అని చెప్పడం.కొన్ని కరెన్సీ నోట్లనో కింద పడవేసి, అవి మీవే చూసుకోండి అని చెప్పడం. ఏరకమైన పని లేకుండానే విత్ డ్రాయిల్ ఫారం రాయడానికి హెల్ప్ చేస్తాను అనడం. వాహనాల్లో బ్యాంకుల వద్ద నుండి డబ్బులు పెట్టుకొని బయలుదేరి వెళ్లే వారిని గమనించి, వారిని ఫాలో అయ్యి దారిలో ఎక్కడైనా హోటల్ వద్ద లేదా షాపింగ్ కొరకు వారు ఆగినప్పుడు డిక్కీ లలో నుండి డబ్బును దొంగిలిస్తారు. 6ఇలాగ అనేక విధాలుగా నేరస్తుల బృందంలో కొంతమంది దృష్టి మరల్చడానికి ప్రయత్నం చేయడం, అదే సమయంలో అదే బృందంలోని మిగిలిన వారు డబ్బులు తస్కరించి వెళ్లిపోవడం చేస్తుంటారు. బ్యాంకుల వద్ద / ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వద్ద సహాయం కొరకు సంబంధిత మేనేజర్ లేదా సిబ్బందిని లేదా మీకు బాగా పరిచయం ఉన్న వారిని మాత్రమే అడగండి. గుర్తు తెలియని వారి ఉచ్చులో పడకండి. ఈ విషయంలో సిబ్బందిని, సెక్యూరిటీ సిబ్బందిని మరియు తమ వద్దకు వచ్చే కస్టమర్లను అప్రమత్తం చేయాల్సిందిగా అన్ని రకాల బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వారిని కోరుచున్నాము.ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండండి. అటువంటి వారి గురించి సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా 100 లేదా 112 కు డయిల్ చేసి వెంటనే చెప్పండి. నేరాల నిరోధన మరియు నేరస్థుల కట్టడి లో తీసుకునే చర్యలకు అందరూ సహకరించవలసిందిగా కోరుచున్నామని డీఎస్పీ అంబికా ప్రసాద్ అన్నారు.

హిమాలయ యోగి శేఖర్ 13న జిల్లాకు రాక

అమలాపురం,ఫిబ్రవరి5, ప్రభాతవార్త.

అంతర్జాతీయ యోగానిపుణులు, హిమాలయ యోగి ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త యష్ శేఖర్ ఆంధ్రరాష్ట్రంలో 10 రోజుల పర్యటనలో భాగంగా జిల్లాలో 13, 14,15,తేదీలలో పర్యటించ నున్నారని,స్థానిక ఆదిశేష నిలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధి విశ్వనాథ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిశేష నిలయంలో 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ధ్యానం,యోగ,ఆరోగ్యంపై ప్రసంగించనున్నారని తెలిపారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అనేక సంస్థల నుండి ఎన్నో అవార్డులను పొంది,వివిధ దేశాల్లో అనేకమంది ఆర్తులకు రోగ నివారణ చేశారని,ఆందోళన, మానసిక రుగ్మతలు నివారణ చేయటంలో అంతర్జాతీయంగా ఖ్యాతి చెందారని,యాష్ ఆధునిక వస్త్రధారణలో ఉన్న యోగి అని విశ్వనాథ్ తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక మంది ప్రముఖులకు స్వస్థత చేకూర్చారని ఆయన వివరించారు. సమావేశంలో నడింపల్లి రామకృష్ణంరాజు, సుభద్ర,చింతా శంకరమూర్తి,శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర సభ్యులు పోతురాజు కనకదుర్గ, చాగంటి ప్రసాద్,లింగోలు విస్సు,రాజు అరిగెల బుజ్జి,రామయ్య, పంజా స్వామి,నూకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానం చెరువుల వేలం

కాకినాడ రూరల్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):

మండలంలోని సర్పవరం గ్రామంలో కొలువుతీరిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానం సంబంధించిన చెరువులకు, ఉద్యానవనంలో మామిడి, అరటి ,కొబ్బరి చెట్లు ఫల సాయం కొరకు ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించారు. సర్వే నెంబర్ 35,113 లో చేపల చెరువు, స్వామివారి పుష్కరిణి గట్టుపై 35 కొబ్బరి చెట్లు, 90 మామిడి చెట్లు , అరటి చెట్లు ఫల సాయం అనుభవించుటకు, ఆలయంలో భక్తులు సమర్పించు కొబ్బరి చెక్కలు సగభాగం పోగుచేసుకుని నిమిత్తం మంత్రి ప్రగడ వారి సత్రం కార్యనిర్వాహణాధికారి కే. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు అధ్యక్షతన వేలం పాటను నిర్వహించారు. వాసంశెట్టి పోతురాజు 1,60,000 రూపాయలకు చేపల చెరువును వేలంలో హెచ్చు కు పాడి ధరావత్తు సొమ్మును చెల్లించినారు. మిగిలిన చెరువులు గత సంవత్సరం కంటే తక్కువ ఆదాయానికి పాడడం వలన దేవస్థానం అధికారులు వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, వైసిపి నాయకులు పుల్ల కోటేశ్వరరావు ,ఆలయ ఈవో జొన్నాడ భీమశంకరం, ఆలయ ధర్మకర్తలు జోకా సత్తిబాబు, ఘంటసాల బద్రి, పుల్ల వీర వెంకట సత్యనారాయణ, గ్రామస్తులు పుల్ల ధర్మరాజు, వార్డు సభ్యులు పుల్ల నూక రత్న స్వాములు, పిల్లి బాలరాజు ఆలయ సిబ్బంది, కుమార్ చందు తదితరు పాల్గొన్నారు.

ఓటరు గుర్తింపు కార్డు వివరాలూ నమోదు చేయండి

ముందస్తుగా ఓటరు కార్డు వివరాలూ అందుబాటులో ఉంచుకోవాలి :

కలెక్టర్ మాధవీలత

- జెసి తేజ్ భరత్

ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో,

ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమగ్ర డేటా ను ప్రభుత్వ పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో తప్పనిసరి గా నమోదు చెయ్యాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం జిల్లాలోని అన్ని శాఖల డ్రాయింగ్ మరియు డిస్బర్స్మెంట్ (డి డి వో) అధికారులతో ఉద్యోగుల డేటా నమోదు కోసం అమలు ప్రణాళిక పై జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ తో కలిసి దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, కొత్త జిల్లా పరిధిలో త్వరలో నిర్వహించనున్న ఎన్నికల ప్రక్రియను సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ తప్పక సహకరించాలని అన్నారు. ఎన్నికల విధి నిర్వహణ విషయంలో ఎటువంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ కోసం ప్రిసైడింగ్ అధికారి, సహయ ప్రిసైడింగ్ అధికారి , పోలింగ్ అధికారి వారి హోదా, జీతం ఆధారంగా నియమించడం జరుగుతుందనీ అన్నారు. ప్రతీ ఒక్క డిడివో తప్పకుండా వారీ పరిధిలో ఆయా కేడర్ లో పనిచేసే వారి వివరాలూ పి పి ఎమ్ యస్. సాఫ్ట్వేర్ లో క్రోడీకరించి, ధృవీకరించాలని మాధవీలత ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి కి ప్రజా ప్రాతినిధ్యం చట్టం లోని సెక్షన్ 26 కింద విశేష అధికారాలు ఉన్నాయన్నారు. ఉదేశ్య పూర్వకంగా తెలిసో తెలియకో సిబ్బంది డేటా నమోదు చేయని ఎడల సంభందిత డి డి వో నే వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అధికారి అందించిందని మరియు రాండమైజేషన్ సాఫ్ట్వేర్లో నమోదు చేస్తారని అన్నారు. ఈ విధానంలో ఉద్యోగుల డేటా పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో అప్డేట్ చేసి రాండమైజేషన్ పద్ధతిలో ఎన్నికల విధుల కేటాయింపు జరుపుతా మన్నారు. మహిళ ఉద్యోగులకు వారు పనిచేసే ప్రాంతానికి అనుగుణంగా కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో సుమారు 10 వేల మంది డేటా ఎంట్రీ పూర్తి చెయ్యాలని, ఆమేరకు సమయానుకూలంగా కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఉద్యోగి డేటా తో పాటు తప్పకుండా ఓటరు గుర్తింపు కార్డు వివరాలు కూడా నమోదు చెయ్యడం తప్పని సరి ఆన్నారు. కలెక్టరేట్ లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి 15 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.

మంగళవారం నుంచి డేటా ఎంట్రీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ట్రజరీ శాఖ సి ఎఫ్ ఎమ్ ఎస్ డేటా కి అనుగుణంగా ఎన్నికల విధులు నిర్వర్తించే వారిని గుర్తించ నున్నట్లు తెలియ చేశారు. జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లడుతూ, ఇప్పటికే అధికారులకు ఏ రోజు వారికి డేటా ఎంట్రీ కోసం స్లాట్ ఇచ్చామో తెలియ చెయ్యడం జరిగిందన్నారు. ఆమేరకు ఆరోజు ఆ సమయంలో తప్పకుండా హజరు కావాలని కోరారు. ఈ విషయంలో, ఉద్యోగుల డేటాను నమోదు ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సాఫ్ట్వేర్లో డేటా నమోదు కోసం ఆయా శాఖలకు చెందిన అధికారులని / పరిపాలన సిబ్బందిని నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. సంభందిత సిబ్బందిని డి డి వో లకు ముందస్తుగా ఫోన్ చేసి వారికి కేటాయించిన సమయం తెలియ చేస్తారని, పూర్తి సమాచారం తో హజరు కావడం, తదుపరి ధృవీకరించడం తప్పని సరి అని స్పష్టం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, డి ఆర్వో జి. నరసింహులు, కే ఆర్ ఆర్ సి – ఎస్ డి టి కృష్ణ నాయక్, సిపిఒ ఎల్. అప్పల కొండ, మాస్టర్ ట్రైనర్ ఎన్ ఐ సి అధికారి సుబ్బారావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

కార్యాచరణతో అమలు చేయాలి:

జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత

ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో,

ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఫిబ్రవరి 9న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు డా. కే. మాధవీలత సంబందిత సమన్వయ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు కార్యాచరణ ప్రణాళిక పై అధికారులకు కలెక్టరు పలు సూచనలు జారీచేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాధవీలత అధికారులతో కలసి ఫిబ్రవరి 9న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టరును విడుదల చేశారు. ఈ సంధర్భంగా కలెక్టరు మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు మందుల పంపిణీకి జరగాలని సమన్వయ అధికారులను ఆదేశించారు. ఆరోగ్య శాఖ, డిఈవో, డిఎల్ డీవోలుమండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టరు సూచించారు. రక్త హీనత నివారణకు నులిపురుగులు నివారణ ఆవశ్యకత ఉందని గుర్తించాలన్నారు. నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాలు లోపం, ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఆల్ బెండజోల్ మాత్ర వేయడం ద్వారా రక్త హీనత నివారణ, పోషకాలు గ్రహించడం జరుగుతుందని తద్వారా ఏకాగ్రత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి అందజేయాలని, 9వ తేదీన మాత్రలు తీసుకొని పిల్లలకు 10, 11 తేదీలలో విధిగా అందించాలని ఆయన స్పష్టం చేశారు. 1 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల లోను, 6 నుండి 19

సంవత్సరాల విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలలో పంపిణీ జరుగుతుందని వివరించారు. భోజనం అనంతరం మాత్రలు మింగించాలన్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, మాత్రలు వేసిన అనంతరం ఎటువంటి అనారోగ్యం లక్షణం కనిపించిన వైద్య అధికారులను, వైద్య సిబ్బందిని సంప్రదించాలని కలెక్టరు అన్నారు. ఏ మోతాదులో..1 నుండి 2 సంవత్సరాల చిన్నారులకు “అర మాత్ర” గుండగా చేసి వేయించాలని, 2 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు “ఒక మాత్ర” బాగా నమిలి మింగేటట్లు చేయాలన్నారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్, డిఆర్వో జి. నరసింహులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మండపేట లో రేవు శ్రీను కు ఘన స్వాగతం...

టిడిపి కాపు నేతల సంఘీభావం...

ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన పప్పుల మసేను వెంకన్న అనే రేవు శ్రీను తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకుంటున్న సంధర్భంగా సోమవారం రామచంద్రాపురం నుండి మండపేట మీదుగా విజయవాడ తరలి వెళ్లారు. భారీ ఎత్తున అనుచరులతో తరలి వెళ్లిన రేవు శ్రీను కు మండపేట పెద్దకాలువ వంతెన వద్ద తెలుగుదేశం పార్టీ కాపు నాయకులు ఘన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. అనంతరం దుశ్శాలువాలతో, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, జొన్నపల్లి సూర్యారావు, చింతలపూడి సత్తిబాబు, గుండు వీరతాతరాజు, గడి రాంబాబు, పిల్లా గణపతి, పెదపాటి సత్తిబాబు, మచ్చా నాగు, సాధనాల చక్రపాణి, యలమంచిలి శ్రీను, గనిశెట్టి బాబి, గనిశెట్టి రామకృష్ణ, చింతల శ్రీను, పొలమూరి శ్రీను, శేషపల్లి రాజు, పడాల చినబాబు, తదితర్లు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

-పెద్దాపురం డిఎస్ పి లతాకుమారి

గండేపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):

రాబోవు అసెంబ్లీ ఎలక్షన్ సందర్భంగా పెద్దాపురం డిఎస్పీ కె లతాకుమారి గండేపల్లి ఎస్సై రామకృష్ణ గండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించి సంబంధిత గ్రామ పెద్దలకు సంబంధిత పార్టీ కార్యకర్తలకు రాబోవు ఎలక్షన్స్ సంబంధించి తగు సూచనలు సలహాలు ఇచ్చి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎలక్షన్ అంతా ప్రశాంత వాతావరణంలో జరగాలని అవగాహన సదస్సు నిర్వహించినారు.

రాముడంటే పరబ్రహ్మ స్వరూపం

- బ్రహ్మశ్రీ చిదంబర శాస్త్రి

- రావులపాలెంలో ఘన సత్కారం

రావులపాలెం, ఫిబ్రవరి 05 (ప్రభాతవార్త) :

పిల్లలకు తల్లిదండ్రులు ఆస్తిపాస్తులు అందించడంపై దృష్టి పెట్టడం కన్నా సంస్కారం, భారతీయ సంస్కృతిని అందించడంపై దృష్టి పెట్టాలని సహస్రావధాని, పద్మశ్రీ గరికపాటి నరసింహారావు హితవు పలికారు. అయోధ్య బాల రామ మందిరం నిర్మాణంలో అతి ముఖ్యమైన యంత్ర నిర్మాణ కర్తృత్వం వహించిన బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రిని రావులపాలెం ముసలి రామాలయం వద్ద ప్రగతి భారతం ట్రస్ట్ ఆధ్వర్యంలో గరికపాటి నరసింహారావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిదంబర శాస్త్రి మాట్లాడుతూ రాముడంటే పరబ్రహ్మ స్వరూపమన్నారు. రాక్షసుల చేతుల్లో చిక్కుకొని సూర్యుడు, మేఘాధిపతి అయిన ఇంద్రులకు మాత్రమే దక్కి అహల్యగా పడి ఉన్న ఈ నేలపై అసుర సంహారం చేసి భూమిని వ్యవసాయానికి అనుకూలంగా మలిచి ప్రజలంతా మూడు పూటలా అన్నం తినేలా చేసిన మహానుభావుడు శ్రీరామచంద్రుడని అన్నారు. అందుకనే మన పెద్దలు అన్నమో రామచంద్ర అని ఆయననే కీర్తిస్తారని రామాయణంలో దాగి ఉన్న అతి ముఖ్యమైన ధర్మ సూక్ష్మాన్ని వివరించారు. 500 ఏళ్లుగా లక్షలాది ప్రజల త్యాగ ఫలితంగా ఏర్పడిన రామ మందిరంలో చేసిన యంత్ర నిర్మాణ కర్తృత్వం తనకు దక్కడం హనుమత్ కృపగా, బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కనులారా వీక్షించడం మన అదృష్టంగా చిదంబర శాస్త్రి అభివర్ణించారు. గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ పిల్లలను ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు కౌసల్యా దశరథులు బాలరామున్ని పెంచినట్లు పెంచాలని, ఐదు సంవత్సరాల తర్వాత 15 ఏళ్ల పాటు దాసునిలా పెంచాలని, తరువాత వారికి స్వేచ్ఛని ఇవ్వాలని వ్యాఖ్యానించారు. పిల్లలను చిన్నప్పుడు తల్లిదండ్రులు హాస్టల్లో పడేస్తే ఆ పిల్లలే పెరిగి పెద్దయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో పడేస్తున్నారని ప్రస్తుత సమాజ ధోరణిని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి భారతం ట్రస్ట్ సభ్యులు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అంబాజీపేటలో దళిత సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ..

అంబాజీపేట,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త..

ఈ నెల 11న వేమగిరిలో నిర్వహించే దళిత సింహ గర్జను విజయవంతం చేయాలని మండల దళిత సంఘ నాయకులు పిలుపునిచ్చారు. అంబాజీపేట బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సింహ గర్జన పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల రాజకీయ హక్కులు, తదితర అంశాలను గర్జనలో వినిపించాల్సి ఉందన్నారు. మండలంలోని దళిత సోదరులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూకపెయ్యి చిన్న, మాత సత్యనారాయణ, నాగాబత్తుల

నరసింహమూర్తి, కత్తులు బాబులు, గోసంగి సత్యనారాయణ,బీర సురేష్,మాగాపు శ్రీహరి, నూకపెయ్యి కుమార్, నాగవరపు అన్నవరం,గోగి శ్రీరామ్మూర్తి, ములపర్తి రమేష్, నాగాబత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువతరానికి స్ఫూర్తి ఏకలవ్యుడు

- జక్కంపూడి గణేష్.

సీతానగరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

ఎన్ని యుగాలు గడిచినా విలువిద్యలో, గురుభక్తి లో ఏకలవ్యుడు చిరస్థాయిగా నిలిచిపోయే గోప్పవ్యక్తి అని వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి గణేష్ అన్నారు. మండలంలో కాటవరం పంచాయితీ పరిధిలో ఏకలవ్య కాలనీ వద్ద వైసిపి కో కన్వీనర్ కరుటూరి హరిబాబు సహకారంతో నిర్మించిన ఏకలవ్య విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏకలవ్యుడు కులాలకు మతాలకు అతీతంగా యువతకు స్ఫూర్తిదాయక వ్యక్తి అని అన్నారు. ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ఏకలవ్యుడు కుంటితమైన దీక్షతో విలువిద్యలో అపారమైన ప్రవీణ్ సంపాదించి చరిత్రలో నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని ఎన్ని తరాలు గడిచినా గుర్తుండిపోయే వ్యక్తి అని అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో యువత నైపుణ్యాభివృద్ధి సంస్థ ఒకటి ఏర్పాటు చేసి ఆ సంస్థకు ఏకలవ్య నైపున్యాభివృద్ధి సంస్థగా పెరుపెడతామని ఆయా సామాజిక వర్గాలవారికి పలు విభాగాల్లో శిక్షణ ఇచ్చి మరింతగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మిగిలిన మండలాల్లో కూడా ఎరుకల సామాజిక వర్గ పెద్దలను సంప్రదించి విగ్రహాలను ఏర్పాటు చేస్తానని దానికి పూర్తి బాధ్యత తీసుకుంటానని అన్నారు. బడుగు బలహీన వర్గాలను అన్ని రంగాలలో అభివృద్ధి కాంక్షించే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, అభివృద్ధిలో నియోజకవర్గంలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి జక్కంపూడి రాజా అని రాబోయే రోజులలో మరింత అభివృద్ధి కోసం సంక్షేమం కోసం వైయస్సార్సీపీని బలపరచాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్ఆర్సిపి కో కన్వీనర్ కరుటూరి హరిబాబు మాట్లాడుతూ ఇక్కడ ఉండే కుటుంబాల వారిని ఇప్పటివరకు ఎరుకల దిబ్బగా పిలిచేవారని ఇప్పటినుంచి ఈ కాలనీకి ఏకలవ్య కాలనీగా నామకరణం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, ఎంపీటీసీ తాడేపల్లి వెంకట్రావు, పెదపాటి రమేష్ బాబు, గంటా శ్రీను, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపిని సాగనంపడమే లక్ష్యం కావాలి

- మాజీ ఎమ్మెల్యే బండారు

- వానపల్లిలో వైసీపీ, జనసేనల నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

కొత్తపేట, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) :

రాష్ట్రంలోనూ, కొత్తపేట నియోజకవర్గంలోనూ వైసీపీని ఇంటికి సాగనంపడమే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని, తద్వారా రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించవచ్చని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యనందరావు అన్నారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో సోమవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో బండారు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. పసుపు జెండాలతో వీధులన్నీ సందడిగా మారాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో వైసీపీ, జనసేన పార్టీల నుంచి సుమారు వందలాది మంది గ్రామ సర్పంచ్ పల్లె భీమారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వానపల్లి గ్రామం నుంచి గత స్థానిక ఎన్నికల్లో జనసేన మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన సిద్దాబత్తుల సత్యనారాయణ, ఇళ్ల కృష్ణార్జునరావుతో పాటు వాసంశెట్టి ధనరాజు, అప్పారి పల్లంరాజు, రాయుడు రత్నం రాజు, పట్టా ధర్మరాజు, ముళ్ల రాంబాబు, మట్టపర్తి సుబ్రహ్మణ్యం, సిద్దుల పళ్ళంశెట్టి, నేదునూరి దొరబాబు, గనిశెట్టి సత్తిపండు, చవ్వాకుల వెంకయ్య, అప్పారి రాజు, చీకరమిల్లి వెంకట్రావుఆధ్వర్యంలో వందలాది మంది వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాముఖ్యత కల్పిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలోకి వానపల్లి నుంచి భారీగా చేరికలు చూస్తుంటే గ్రామం నుంచి గతంలో కంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని ఏవిధమైన సందేహం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చాక వానపల్లి గ్రామాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజవొమ్మంగి యంపిడిఓ గా యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త.

అల్లూరిజిల్లా, రాజవొమ్మంగి మండల పరిషత్ యంపిడిఓ గా ఎల్.యాదగిరేశ్వరరావు సోమవారం విధుల్లోకి చేరారు. వై.రామవరం యంపిడిఓ గా నెలరోజులు క్రితం యాదగిరేశ్వరరావు వెళ్లడం జరిగింది. ఎన్నికల నేపథ్యంలో డిప్యూటేషన్ రద్దు కావడంతో తిరిగి రాజవొమ్మంగి యంపిడిఓ గా విధుల్లోకి చేరారు.ఇప్పటివరకూ యంపిడిఓ గా పనిచేసిన విజయరంగారావు అడ్డతీగల మండల పరిషత్ కు వెళ్లడం జరిగింది.. ఎంపీడీఓ విజయ రంగారావు నుండి యాదగిరేశ్వరరావుబాధ్యతలను స్వీకరించారు.

రాజవొమ్మంగి తహశీల్దారుగా డి.వి.సత్యనారాయణ

అల్లూరి జిల్లా, రాజవొమ్మంగి తహశీల్దారుగాడి.వి.సత్యనారాయణ సోమవారం విధుల్లోకి చేరారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కామవరపుకోట నుండి బదిలీపై ఎన్నికల నేపథ్యంలో వచ్చి వెంటనే రంపచోడవరం ఐటీడీఏ లో జరిగిన ఎన్నికల సమావేశానికి హాజరు అయ్యారు. నూతన తహసీల్దార్ ను డిప్యూటీ తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, సిబ్బంది పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆహ్వానించారు

పులిదాడిలో నష్టపోయిన పంది యజమానికి పరిహారం

గోపాలపురం ఫిబ్రవరి 05, (ప్రభాతవార్త):

గోపాలపురం మండలాన్ని హడలెత్తించిన పెద్దపులి.. కరకపాడు అటవీ ప్రాంతం నుండి కొవ్వాడ రిజర్వ్ ఫారెస్ట్ లోకి ప్రవేశించిందని రాజమండ్రి రేంజ్ అధికారి ఎల్.ధనరాజు సోమవారం తెలిపారు. ఇదిలా ఉంటే కరకపాడు పొలాలలో ఓ రైతు పెంచుకుంటున్న పెంపుడు పందిపై పులి దాడి చేసి చంపిన విషయం విదితమే. ఐతే సదరు రైతుకు పరిహారంగా రూ.4 వేలను చెల్లించామని, ఆ పందికి క్రిమేషన్ నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతం అటవీప్రాంతం వైపు పులి పాదముద్రలు ఉన్నాయని, అటవీ ప్రాంతం ద్వారా పాపికొండల అభయారణ్యం లోకి చెరవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయినప్పటికి ప్రజలు నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అదేవిధంగా పులి సంచారంపై సమాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయవద్దని, చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డీవైఆర్ఓ వేణుగోపాల్, ఎఫ్బీఓ కార్తీక్ పాల్గొన్నారు.

చిత్ర కారుడి వర్ధంతి సందర్భంగా చిత్ర లేఖనా పోటీలు.

మామిడికుదురు.ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

భారతీయ చిత్రకారుడు దామెర్ల రామారావు వర్ధంతి సందర్భంగా ఈదరాడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చిత్రాలేఖనా పోటీలు చిత్ర లేఖన ఉపాధ్యాయుడు బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. 3,4,5 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. సాయిబాబు,ఉపాధ్యాయురాలు ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్ లో రావులపాలెం నారాయణ విద్యార్థుల ప్రతిభ

రావులపాలెం, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త) :

అమలాపురం జోన్ లెవెల్ లో నిర్వహించిన నారాయణ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రీమియర్ లీగ్ లో రావులపాలెం నారాయణ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల వద్ద విద్యార్థినీ విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సి.ఎల్.వి రమణబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఏజీఎం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో విద్యతోపాటు క్రీడలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేసారు. వివిధ క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులను పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇంచార్జి టి.జీ.అప్పారెడ్డి, ఏవో వెంకటరెడ్డి, డీన్ సోమన్న, వైస్ ప్రిన్సిపాల్ శైలజ, దేవి, పిఈటి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

దేవరపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):

ఎన్నికల బదిలీలలో భాగంగా దేవరపల్లి మండల తహశీల్దార్ గా వైవిఎస్ ఆచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ , మండలసర్వేయర్ కృష్ణకుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేంకటేశ, జూనియర్ అసిస్టెంట్ బి. మణికంఠ ,కుమార్,గారపాటి కిరణ్ వీఆర్ఓ లు , సర్వేయర్లు మరియు ఆఫీస్ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

మా నిధులు వేరే చోటికి తరలించడమేమిటి.

సీతానగరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండలంలో రామచంద్రపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన నిధులు వేరే చోటకి తరలించారని ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. మహిళలు మాట్లాడుతూ తమ గ్రామంలో డ్రైనేజీ నిర్మిస్తామని చెప్పి అధికారులు వచ్చి సర్వే చేశారని అన్నారు . అనంతరం ఏ విధమైన పనులు చేపట్టకపోవడంతో తమ వీధిలో మహిళలంతా కలిసి జడ్పిటిసి భర్త అయిన చళ్ళమళ్ళ సుజీరాజు వద్దకు వెళ్లి అడుగగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టేది లేదు అంటూ తమను దూషించాలని మీరు ఎక్కడైనా చెప్పుకోండి కానీ అంటూ తమను దుర్భాషలాడాడని అన్నారు. దళితుల కాలనీకి కేటాయించిన నిధులు వేరేచోటికి తరలించి తమను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని, మురుగునీరు పెళ్లి ఎందుకు లేక మళ్లించడం అన్యాయమని నిధులను తక్షణమే మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

ప్రజాస్వామ్య పాలన కోసం కాంగ్రెస్ ను గెలిపించండి.

- పీసీసీ ఉపాధ్యక్షుడు ముషిణి రామకృష్ణారావు

కొత్తపేట ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారని కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్యం బ్రతికి బట్టకడుతుందని ఏపీ పీసీసీ ఉపాధ్యక్షుడు, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ముషిణి రామకృష్ణారావు అన్నారు. గత వారం రోజులుగా ఆయన నియోజక వర్గంలో ఇంటింటా కాంగ్రెస్ పేరిట కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం కొత్తపేటలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ముషిణి మాట్లాడుతూ కార్యకర్తలంతా షర్మిలమ్మ నాయకత్వంలో శక్తి వంచన లేకుండ క్షేత్ర స్థాయిలో పనిచేయాలని పిలుపు నిచ్చారు. 2019 ఎన్నికల్లో తాను కొత్తపేట నుంచి పోటి చేయడంతో ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టి అధిష్టానం ఆదేశిస్తే ఈసారి కూడా కొత్తపేట నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గత 43 సంవత్సరాలుగా తాను కాంగ్రెస్ పార్టికి అంకితభావంతో అలుపెరుగని సైనికుడిలా సేవలందిస్తున్నానని ఈ విషయం ప్రజలందరూ కూడా గుర్తించారన్నారు. రాహుల్ గాంధి ఈ దేశానికి ప్రధాని కావాలన్నారు. స్వర్గీయ వై.ఎస్.రాజశేఖరరెడ్డి కన్న కలలను నిజం చేయడానికి, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన తేవడానికి వై.ఎస్. షర్మిల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి పాగ్గాలు చేపట్టారన్నారు. షర్మిలమ్మ రాకతో కాంగ్రెస్ పార్టీ లోనూ, రాష్ట్ర ప్రజల్లోనూ నూతనోత్సాహం వెల్లివిరిసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్టానికి ప్రత్యేక హోదా సాధించడంలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు రెండూ విఫలమయ్యాయని రాహుల్ గాంధీ ప్రధాని ఐతే రాష్ట్రానికి హోదాపై తొలి సంతకం చేస్తారని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పి.ఉదయ భాస్కర వర్మ, కాంగ్రెస్ నాయకులు ఎన్. నాగేశ్వరరావు, సలాది వెంకటానందం, మేడిశెట్టి సురేష్, ఎం.రమేష్, దొమ్మేటి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎం. లక్ష్మణ్, యల్లమెల్లి వెంకటేశ్వరరావు, వై. ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

సలాది చేరికతో జనసేనలో జోష్

కొత్తపేట ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త) :

రాష్ట్ర కాపు రిజర్వేషన్ ఉద్యమ నేత సలాది స్వామినాయుడు తనయుడు సలాది రామకృష్ణ చేరికతో జనసేన పార్టీలో జోష్ వచ్చిందని జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ అన్నారు. ఇటీవలే జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు సమక్షంలో పార్టీలో చేరిన రామకృష్ణ అనుచరులు సోమవారం పార్టీలో చేరారు. కొత్తపేటలోని రామకృష్ణ స్వగృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తపేట మండలానికి జనసేన పార్టీ తరుపున బలమైన నాయకుడు లేడు అన్న వెలితి రామకృష్ణ చేరికతో తొలిగిపోయిందన్నారు. అలాగే సలాది రామకృష్ణ మాట్లాడుతూ దారుణమైన నిర్ణయాలతో జగన్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందని త్వరలోనే ఈ పాలన అంతం కాబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సంగీత సుభాష్, మండల అధ్యక్షుడు కంఠంశెట్టి చంటి, టౌన్ అధ్యక్షుడు చోడపనీడి ఉమామహేశ్వరరావు, తులా రాజు, పల్లికొండ సుధీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు తహశీల్దారుగా ఎస్. నరసింహారావు.

ప్రత్తిపాడు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

పత్తిపాడు తహశీల్దారుగా ఎస్. నరసింహారావు సోమవారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎన్టీఆర్ జిల్లా నందిగామ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దారుగా విధులు నిర్వహించి తాజాగా ప్రత్తిపాడు వచ్చారు. ఇప్పటివరకు ప్రత్తిపాడు తహశీల్దార్ గా విధులు నిర్వహించిన పి.వి.వి. గోపాలకృష్ణను ఏలూరు జిల్లా చింతలపూడి తహసిల్దార్ కార్యాలయానికి బదిలీపై వెళ్ళారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ నరసింహారావుకి కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు, పలువురు రాజకీయపార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

మండల తహసీల్దారు గా సావిత్రి

చాగల్లు,ఫిబ్రవరి 05,ప్రభాత వార్త

మండల తాసిల్దారుగా సావిత్రి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇప్పటివరకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సబ్ కలెక్టర్ ఆఫీసులో ఏ ఓ గా బాధ్యత నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా చాగల్లు తాసిల్దారుగా వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇప్పటివరకు తాసిల్దారుగా బాధ్యతలు నిర్వహించిన కే రాజ్యలక్ష్మి ఏలూరు జిల్లా కోయిలగూడెం మండలం తాసిల్దారుగా వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దారు కి రెవెన్యూ కార్యాలయం సిబ్బంది వి ఆర్ ఓ లు. గ్రామ సచివాలయం సిబ్బంది స్వాగతం పలికారు..

సర్పంచ్ గృహనిర్బంధం.. మద్దతుగా నిలిచిన టిడిపి శ్రేణులు..

అంబాజీపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్ల సమైక్య అధ్యక్షురాలు, మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారిని అంబాజీపేటలో ఆమె స్వగృహం వద్ద పోలీసులు ఆదివారం రాత్రి హౌస్ అరెస్ట్ చేశారు.14, 15వ ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించిన ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో సర్పంచ్ ను హౌస్ అరెస్ట్ చేశారు. విషయం తెలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డు సభ్యులు సర్పంచ్ ఇంటికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు శాంతకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులు రూ.8.660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడంతో గ్రామ పంచాయితీల్లో నిధులు లేక అభివృద్ధి కుంటు పడిందన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చిన సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలు విధానాల వలన ఉత్సవ విగ్రహాలుగా మారిపోయామన్నారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్మూలించేందుకు వైసిపి ప్రభుత్వం కంకణం గట్టుకుందని విమర్శించారు.గ్రామ సర్పంచులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెల్లడించేందుకు ఈనెల 6న చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళనివ్వకుండా పోలీసులు చేత అడ్డుకోవడం దారుణం అన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపుమేరకు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సర్పంచుల ఉద్యమం ప్రజా ఉద్యమంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరవాలని సూచించారు. గ్రామానికి ప్రథమ పౌరులు సర్పంచిలేనని, సర్పంచులను ఇబ్బంది పెడితే గ్రామాలనే ఇబ్బందులకు గురి చేసినట్లు అవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సర్పంచులు సిద్ధంగా ఉన్నారని శాంతకుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు,రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నం బాల విజయరావు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ, జిల్లా బీసీ కార్యదర్శి బొంతు పెదబాబు, టిడిపి మండల శాఖ ప్రధాన కార్యదర్శి గుడాల ఫణి, నాయకులు గణపతి వీర రాఘవులు, రవణం రాము, అరిగెల బలరామమూర్తి, నాగాబత్తుల రవికుమార్, కొప్పినీడి ఈశ్వరరావు, వార్డు సభ్యులు కోట గోపి, బాహుబలి, కుసుమ సూర్య కుమారి, భాస్కర్ రావు తదితరులు సర్పంచి శాంతకుమారికి మద్దతుగా నిలిచారు.

జగ్గంపేట తాసిల్దార్ గా ఎం సూర్యారావు

జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):

జగ్గంపేట తాసిల్దార్ గా ఎం.సూర్యారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన జగ్గయ్యపేట తాసిల్దార్ గా పని చేస్తూ బదిలీపై జగ్గంపేటకు వచ్చారు.ఇప్పటివరకు జగ్గంపేట తాసిల్దార్ గా పనిచేసిన బి.శ్రీదేవి పదోన్నతిపై కృష్ణాజిల్లా వెళ్లారు.రానున్న ఎన్నికలను పటిష్టంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు నాయకులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

జాతీయస్థాయిలో ఎల్ఐసి శాఖ

ప్రథమ స్థానంలో పరుగులు తీస్తున్న పిఠాపురం ఎల్ఐసి

పిఠాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :

భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి బ్రాంచ్ పిఠాపురం శాఖ జాతీయ స్థాయిలో 11వ స్థానంలో నిలిచింది. ఆల్ ఇండియాలో ప్రథమ స్థానం సాధించేందుకు పిఠాపురం బ్రాంచ్ పరుగులు తీస్తుంది. సోమవారం బ్రాంచి కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ కి సవాల్ ఏజెంట్స్ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఈనీల్ కుమార్, రాజమండ్రి డివిజన్ కౌన్సిల్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల మాధవరావు లను ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులు కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేసే విధంగా బడ్జెట్ కి సవాల్ ప్రతిజ్ఞ ప్రతి ఏజెంట్లతో చేయించారు. త్వరలో బ్రాంచ్ ఆల్ ఇండియాలో మొదటి స్థానం సాధించేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్ అన్నారు. పిఠాపురం బ్రాంచ్ పరిధిలో ఎల్ఐసి పాలసీదారులు సహకారంతో బ్రాంచ్ మొదటి స్థానంలో జాతీయస్థాయిలో పతాకం ఎగురవేసేందుకు ప్రతి ఒక్క ఏజెంటు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సాయంత్రం బ్రాంచి కార్యాలయంలో ఎల్ఐసి దీపోత్సవ కార్యక్రమాన్ని దీపాలు వెలిగించి సంకల్ప సప్తహ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్టాప్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నిడి ఏడుకొండలు, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్ ప్రవీలిక ,ఏజెంట్స్ సభ్యులు కార్యాలయ సిబ్బంది, డెవలప్మెంట్ ఆఫీసర్లు, క్లాస్ వన్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం తహశీల్దార్ గా వనజాక్షి

గోపాలపురం ఫిబ్రవరి 05, (ప్రభాతవార్త):

గోపాలపురం మండల తహశీల్దార్ గా డీ.వనజాక్షి నియతులైయ్యారు. ఈ సందర్భంగా గోపాలపురంలోని తహశీల్దార్ కార్యాలయానికి సోమవారం ఆమె వచ్చి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈమె క్రిష్ణా జిల్లా, ఉంగుటూరు తహశీల్దార్ గా పనిచేస్తూ బదిలీపై గోపాలపురానికి వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో వనజాక్షికి ఘనస్వాగతం పలికారు. కాగా, ఇప్పటివరకు గోపాలపురంలో పని చేసిన తహశీల్దార్ బి.రవింద్రనాధ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కె.గంగవరం మండలానికి బదిలిపై వెళ్లారు.

"పల్లెకు పోదాం"సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్దాం

: బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి విశ్వనాథరాజు

కాకినాడ రూరల్, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు పల్లెకు పోదాం సంక్షేమ పథకాలను ప్రజలలోనికి తీసుకుని వెళ్దామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాధ రాజు పేర్కొన్నారు. సోమవారం ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్డులోని సత్కళవాహిని లో పార్లమెంటు కన్వీనర్ పంబాల వెంకటేశ్వరరావు అసెంబ్లీ కన్వీనర్ పితాని లీల అధ్యక్షతన అసెంబ్లీ కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథరాజు, జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, వేటూకూరి సూర్యనారాయణ రాజు, జిల్లా ఇన్చార్జి రావూరి సుధా, పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ పితాని లీలా పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోడీ 9 సంవత్సరాల నుండి అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు, బాల రాముని ప్రాణ ప్రతిష్ట, బీసీలకు చట్టబద్ధత ఓసీలకు 10% రిజర్వేషన్, చేతివృత్తుల వారికి విశ్వకర్మ యువజన ద్వారా ఉపాధి కల్పించడం వంటి సంక్షేమ పథకాలు ఎన్నో కల్పించిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. అనంతరం పార్లమెంట్ కన్వీనర్ రంబాల మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామానికి వెళ్లి భారతీయ జనతా పార్టీ దేశంలో రాష్ట్రంలోనూ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామంలో బూత్ స్థాయిలో నుండి పార్టీని బలోపేతం చేయాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరొకసారి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు పైడా భావన ప్రసాద్, మండల అధ్యక్షులు నండూరి సత్తిబాబు, గౌతు చిన్న, రెడ్డి రమణ ఈశ్వర్, రవి కొండల భీమ శేఖర్,అనపర్తి వెంకటేష్, కంచుమర్తి సూర్యనారాయణ, కేతినీడి విజయరామయ్య, అప్పాజీ, పక్కి మణిబాల, అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిత్యలో అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్

గండేపల్లి ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎఫ్ డి పి) నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఏఐసీటీఈ టీచింగ్ అండ్ లెర్నింగ్ (అటల్) అకాడమీ సంస్థ జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు అనేక టెక్నాలజీ ఆధారిత అంశాల పై విశేష అవగాహన కల్పించడం ద్వారా ఇంజనీరింగ్ విద్యలో నాణ్యత ప్రమాణాలు మెరుగు పరచడానికి విశేషమైన కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎమ్ శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ డోలా ఎస్ సంజయ్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, కళాశాల డీన్ డాక్టర్ జి సురేష్, డీన్ అడ్మిన్ ప్రొఫెసర్ వి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఎన్ రాధ, డాక్టర్ కర్ణ విష్ణువర్ధన్ రెడ్డి, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ గమిని శ్రీదేవి, కో-కోఆర్డినేటర్ ఎస్ జగదీశ్, ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎం కి గ్రామ సహాయకుల ధన్యవాదాలు

అమలాపురం,ఫిబ్రవరి5, ప్రభాతవార్త.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం అమలాపురం అంబేద్కర్ భవనం లో జరిగినది.ఇటీవల గ్రామ రెవెన్యూ సహాయకులకు డిఏ 500 గా మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ వి ఎస్ దివాకర్ ను సన్మానించారు. సదరు కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు డి వీరభద్రరావు, మోకా శ్రీను, అంజలి రావు తదితరులు పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరం.

సీతానగరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

మండలంలో సీతానగరం కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 400ల మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 15మంది కేటరాక్ట్ ఆపరేషన్ నిమిత్తం రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. వైద్యులు డాక్టర్ వై రామచంద్రరావు, డాక్టర్ సత్యం రమేష్ బాబు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్ , ఆశ్రమ ప్రతినిధి సుశీల తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిళ్లు దగ్ధం.

సీతానగరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త.

మండలంలో నల్గొండ గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బందిలి చిట్టియ్య, బందిలి అప్పన్న లకు చెందిన పూరిళ్లు అగ్నిప్రమాదానికి గురవ్వగా సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బాధిత కుటుంబాలకు చెందిన సామాగ్రి డబ్బులు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానిక వీఆర్వో వెంకట్రావు పరిశీలించారు.

పశువుల మేతకు వెళ్లి శవమై తేలిన తల్లి, కూతురు

ముచ్చివోలు గ్రామంలో విషాదం

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో సోమవారం సాయంత్రం విషాదం చోటు చేసుకుంది. పశువులను మేతకోసం వెళ్ళిన తల్లి,కూతుళ్ళు శవమై తేలారు. వివరాలిలా వున్నాయి. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో రామలక్ష్మమ్మ (52), మునిరత్నమ్మ (26) పశువులను మేపకం జీవనాధారంగావుండేది. ఎప్పటిలాగే యథావిధిగా సోమవారం ఉదయం పశువులను మేపుటకు అడవికెళ్ళారు. మధ్యాహ్నం భోజనం అనంతరం చేతులు కడుక్కోవడానికి చెరువులో దిగగా, ప్రమాదవశాత్తు చెరువులో పడి తల్లి, కూతుళ్ళు ఇద్దరూచనిపోయారు. ఇటీవల చెరువుల్లోని మట్టిని తరలించి పతులుపతులుగా గుంతలు ఏర్పడ్డాయి. రెండు నెలలక్రితం భారీ వర్షాలకు చెరువులు నిండుకుండలను తలపిస్తూ ఎక్కడ గుంతలు వున్నాయో తెలియని పరిస్థితి. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం 4 గంటల సమయంలో గ్రామస్తులు చెరువుకట్ట మీద వారు భోజనం చేసిన క్యారేబాక్సులు గమనించడంతో ప్రమాదవశాత్తు తల్లికూతుళ్ళు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి. మృతురాలు మునిరత్నమ్మ అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌తో 13 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె వున్నారు. మరో మృతురాలు రామలక్ష్మమ్మ ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. దీనిపై పోలీసులకు వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు.

మంత్రి పెద్దిరెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించడమా : కామన ప్రభాకరరావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తల్లి పాలు తాగి రొమ్మును గుద్దినట్లు మాట్లాడుతున్నాడని కోనసీమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు వైసిపి మంత్రులపై ధ్వజమెత్తారు. నిన్న కాంగ్రెస్ పార్టీను ఒక శవంతో పోల్చిన మంత్రి పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పెద్దిరెడ్డి మీ రాజకీయ జీవితం ఎక్కడి నుండి ప్రారంభమైంది తెలుసుకుని మాట్లాడటం మంచిదని, నీకు రాజకీయ భిక్ష పెట్టిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం నీ దిగజారుడు తనానికి నిదర్శనమని కామన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నీవు శవంగా పోల్చడం నీవు మీ ప్రభుత్వం వైఎస్ షర్మిల బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి మీ నాయకుడు మీరు అభద్రతకు లోనై ఏం మాట్లాడాలో తెలియకుండా పిచ్చపిచ్చగా మాట్లాడుతూ అధికారం కోల్పోతున్నాం అన్న భయంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మీరు చేస్తున్న విమర్శలు ప్రజలు గమనిస్తున్నారని తొందరలోనే నీకు ప్రజలు గుణపాటం చెబుతారని, ఇప్పటికైనా మంచిగా మీరు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంటెద్దు బాబి, మహమ్మద్ ఇస్మాయిల్ ఆరిఫ్, కుడిపూడి శ్రీను, వడ్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కార్మిక నాయకుడు గౌస్ మృతి

గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజనజల్ సహాయ కార్యదర్శి కెఎండి గౌస్ (54) సోమవారం మృతి చెందారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్డులో సీనియర్‌సెక్షన్ ఇంజినీర్‌గా పని చేస్తున్న ఆయన ఈ నెల ఒకటిన జరిగిన సూపర్‌వైజర్స్ సమావేశంలో చాతినొప్పితో స్పృహ తప్పి పడిపోయారు. సహచరులు వెంటనే రైల్వే ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సలో ఆయనకు గుండెపోటు వచ్చినట్లు నిర్ధారించి మెరుగైన చికిత్స నిమిత ం కర్నూలులోని కార్పోరేట్ ఆసుపత్రికి రెఫర్‌చేశారు. సోమవారం మధ్యాహ్నం ఆయనకు బైపాస్ సర్జరీ చేసే సమయంలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడిఎస్ గౌస్ మృతి చెందారనే విషయం తెలియగానే గుత్తి, గుంతకల్లు డీజిల్ షెడ్, మజ్దూర్ యూనియన్‌లో విషాదచాయలు అలుముకున్నాయి. మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శి గౌస్ మృతి చెందడం పట్ల స్థానిక ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, మాజీ ఎ మ్మెల్యేజితేంద్రగౌడ్, అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, సీనియర్ డిఎంఇలు మంగాచార్యులు, రమేష్, సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, డిటిటిసి

గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శి కెఎండి గౌస్

ప్రిన్సిపాల్ ఆర్.నాగేశ్వరరావు, ఏఎంఇ నవీన్‌కుమార్, రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ అధ్యక్ష కార్యదర్శిలు సుదర్శన్‌రాజు, విజయకుమార్, కోశాధికారి శ్రీనివాస్ శర్మ, డివిజనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు, పెన్షనర్ సంక్షేమ సంఘండివిజనల్‌కార్యదర్శి మస్తాన్‌వలి, సిసిఎస్ డైరెక్టర్లు రమేష్, సుధాకర్, డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచిలకు చెందిన కార్యవర్గ సభ్యులు, ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్, పలువురు ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

తెలుగు భాష అజరామరం

: ఎఎన్యూ విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

వర్సిటీలో అట్టహాసంగా తెలుగు భాష సేవారత్న పురస్కారాల ప్రదానోత్సవం

ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: దేశ భాషలందు తెలుగు లెస్స అనే నానుడి వాస్తవమేనని తెలుగు భాష అజరామరంగా వెలుగొందుతుందేని ఏఎన్యూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం,ఆంధ్రప్రదేశ్ ప్రవాసాంధ్ర తెలుగు సంఘం సంయుక్తంగా పత్రికా రంగంలో విశేషకృషి చేసినవారికి తెలుగు భాషా సేవారత్న పురస్కారాల ప్రధానోత్సవ వేడుకను నిర్వహించాయి.ఈ వేడుకకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ సమాజ అభ్యున్నతికి పత్రికలు దోహదపడ్డాయని జర్నలిజంలో విశేష కృషిచేసి తెలుగు బాషకు పట్టం కట్టిన జర న్లిస్టుల సేవలు మరువలేని వన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎస్వీ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ప్రొపెసర్ కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ సాహిత్యం రంగంలో తెలుగుకు ఎంతో విశిష్టత ఉందని,తెలుగు రచనలు నిరంతరం రావాలని అందుకు జర్నలిస్టులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ వేడుకలకు ఏఎన్యూ రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి అధ్యక్షత వహించగా,ఏపి సిఆర్ మీడియా అకాడమీ మాజీ అధ్యక్షుడు కొమ్మినేని శ్రీనివాసరావు,దర్శన నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ,సీనియర్ సినీ గేయరచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజలు ప్రసంగించారు.ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స ్వారూపారాణి,జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ జి.అనిత,ఫార ్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ ఏ.ప్రమీల రాణి,అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ రాయచంద్రారెడ్డి,డాక్టర్ వెంకటయ్య,డాక్టర్ మస్తానమ్మ,తదితరులు పాల్గొన్నారు. తమ్మారెడ్డి భరద్వాజ,డాక్టర్ సుద్దాల అశోక్ తేజ,చల్లా అనంత పద్మనాభ స్వామి,కుప్పిలి పద్మ,కొమి ర్నేని శ్రీనివాసరావు,వివిఆర్ కృష్ణంరాజు,మదన్మోహన్,డాక్టర్ రెంటాల జయదేవ్ ,యాబలూరి సీతారామశర్మ,గుళ్ళపల్లి దినా ్నాబాబు,రేవూరు ఉమామహేశ్వరరావు, రఘురాములు తుమ్మలపల్లి,గడ్డం కృష్ణమూర్తి,గండూరి రాజశుక్ల,తుర్లపాటి నాగభూషణరావు,నందం

సోమవారం నాగార్జునవర్సిటీలో అవార్డుల ప్రదానోత్సవ దృశ్యం

నేటి నుంచి భువనేశ్వరి 'నిజం గెలవాలి' పర్యటన

అమరావతి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి తలపెట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమం వివరాలను పార్టీ అధిష్టానం వెల్లడించింది. మంగళవారం నుంచి భువనేశ్వరి గుంటూరు, నరసరావుపేట, విజయవాడ, పార్లమెంట్ నియోజవర్గాల్లో పర్యటిస్తారని పార్టీపేర్కొంది.. 6న మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించిన తర్వాత అనంతరం 7వ తేదీన తెనాలి, ప్రత్తిపాడు, చిలకలూరిపే నియోజవర్గాల్లో పర్యటించ నున్నారు. 8న తాడికొండ నియోజకవర్గంలో పర్యటించిస్తారు. 9న నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమాల్లో పాల్గొంటారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో మస్థావంతో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి కలుసుకోనున్నారు.. కార్యకర్తలకుటుంబాలను ఓదార్చి, ఆయా కుటుంబానికి ఆర్థికసాయం అందజేయనున్నారు.

భావితరాలకు సంస్కారం, సంస్కృతిని అందించాలి

- పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: పిల్లలకు తల్లిదండ్రులు ఆస్తిపాస్తులు అందించడంపై దృష్టి పెట్టడం కన్నా సంస్కారం, భారతీయ సంస్కృతిని అందించడంపై దృష్టి పెట్టాలని సహస్రావధాని, పద్మశ్రీ గరికపాటి నరసింహారావు హితవు పలికారు. అయోధ్య బాల రామ మందిరం నిర్మాణంలో అతి ముఖ్యమైన యంత్ర నిర్మాణ కర్తృత్వం వహించిన బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రిని రావులపాలెం మునలి రామాలయం వద్ద ప్రగతి భారతం ట్రస్ట్ ఆధ్వర్యంలో గరికపాటి నరసింహారావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిదంబర శాస్త్రి మాట్లాడుతూ రాముడంటే పరబ్రహ్మ స్వరూపమన్నారు. రాక్షసుల చేతుల్లో చిక్కుకొని సూర్యుడు, మోహగాధిపతి అయిన ఇంద్రులకు మాత్రమే దక్కి అహల్యగా పడి ఉన్న ఈ నేలపై అసుర సంహారం చేసి భూమిని వ్యవసాయానికి అనుకూలంగా మలిచి ప్రజలంతా మూడు పూటలా అన్నం తినేలా చేసిన మహానుభావుడు శ్రీరామచంద్రుడని అన్నారు. అందుకనే మన పెద్దలు అన్నమో రామచంద్ర అని ఆయననే కీర్తిస్తారని రామాయణంలో దాగి ఉన్న అతి ముఖ్యమైన ధర్మ సూక్ష్మాన్ని వివరించారు. 500 ఏళ్లుగా లక్షలాది ప్రజల త్యాగ ఫలితంగా ఏర్పడిన రామ మందిరంలో చేసిన యంత్ర నిర్మాణ కర్తృత్వం తనకు దక్కడం హనుమత్ కృపగా, బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కనులారా వీక్షించడం మన అదృష్టంగా చిదంబర శాస్త్రి అభివర్ణించారు. గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ పిల్లలను ఐదు సంవత్సరాల వయసు వచ్చే వరకు కౌసల్యా దశరథులు బాల రామున్ని పెంచినట్లు పెంచాలని, ఐదు సంవత్సరాల తర్వాత 15 ఏళ్ల పాటు దానునిలా పెంచాలని, తర్వాత వారికి స్వేచ్ఛని ఇవ్వాలని వ్యాఖ్యానించారు. పిల్లలను చిన్నప్పుడు తల్లిదండ్రులు హాస్టల్లో పడేస్తే ఆ పిల్లలే పెరిగి పెద్దయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో పడేస్తున్నారని ప్రస్తుత సమాజ ధోరణిని ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రగతి భారతం ట్రస్ట్ సభ్యులు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పరిపాలనలో వికేంద్రీకరణ

>> అమలు.అత్యున్నత 50 విద్యా సంస్థల్లో గుర్తించిన 20 ఫ్యాకల్టీలలో ఏ విభాగంలోనైనా విదిశీ విద్యను అభ్యసించవచ్చు. ఇప్పటి వరకు రూ.1.25 కోట్ల వరకు మొత్తం రీయింబర్స్ చేస్తున్నాం.ప్రభుత్వ కృషితో స్కూల్స్‌లో డ్రాప్‌ఔట్‌లు గణనీయంగా తగ్గాయి. రాష్ట్రవ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు. 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంబర్లు. 53 ఏరియా ఆసుపత్రులు తొమ్మిది జిల్లా ఆసుపత్రుల్లో వసతులు అభివృద్ధి.నాడు-నేడు ద్వారా ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగు.ఇప్పటి వరకు 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం.ఫ్యామిలీ డాక్టర్ కింద 3.03 కోట్ల ఓపీ సేవలు అందించాం. ఇప్పటి వరకు 1.3 కోట్ల గ్రామీణ రోగులకు ఇంటి వద్దే వైద్య సేవలు.ఆరోగ్యశ్రీ సేవలను మరింత విస్తృతం చేశాం. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 మంది పారామెడికల్ సిబ్బందిని నియమించాం. ఇప్పటి వరకు 1.32 కోట్ల ప్రత్యేక రోగుల సేవలు ఆందించాం. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం.వ్యవసాయ రంగంలోరైతులు రాష్ట్రానికి వెన్నముక.62 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.10,778 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు. ఇప్పటి వరకు 53.53లక్షల కోట్లు రైతులకు రైతు భరోసా ఇచ్చాం.రైతు భరోసా కింద రూ.33,300 కోట్లు పంపిణీ.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాం. ఉచిత పంట బీమా కింద 54.75 లక్షల మంది రైతులకు రూ.7802 కోట్ల క్లెయిమ్‌లు. మిచాంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు రూ.347.55 కోట్లు విడుదల.జీఎస్‌డీపీలో వ్యవసాయం వాటా ఏపీలో 36 శాతం కాగా, జాతీయ సగటు 18 శాతమే.ఆక్వా రంగంలో రూ.50.30 కోట్లతో 35 ఆక్వాల్యాబ్‌లు ఏర్పాటు. ఆక్వా రైతులకు రూ.1.50 కే యూనిట్ విద్యుత్ సరఫరా.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానం.

వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం 20 వేల ఫిషింగ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ కింద రూ.128 కోట్లు. 61 వేల మంది ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీ రాయితీ రూ.3186కోట్లు. 2.12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆక్వా వాబ్ ఆఫ్ ఇండాయి ఏపీమహిళా సాధికారతలో మహిళా సాధికారత, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ. వైఎస్సార్ ఆసరా ద్వారా మహిళా గ్రూపులకు ఆర్థిక సాయం. 78.84 లక్షల మంది మహిళలకు రూ.25,571 కోట్లు. రాష్ట్రంలో 55,607 మెయిన్, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 6.4 లక్షల మంది గర్భిణీలు, 28.62 లక్షల మంది పిల్లలకు లబ్ధి. పౌష్టికాహార పథకాలకు రూ.6688 కోట్లు ఖర్చు అంగన్‌వాడీ కేంద్రాలకు రూ21.82 కోట్లు విలువైన గ్రోత్ మానిటరింగ్ పరికరాలు.వైఎస్సార్ పెన్షన్ కానుక కింద 66.34 లక్ష మందికి పెన్షన్ అందిస్తున్నాం.రాష్ట్రంలో దిశయాప్ ద్వారా 3040 కేసులు.పెన్షన్ కానుక. 2024 జనవరి ఒకటో తేదీ నుంచి మూడు వేల పెన్షన్ అందిస్తున్నాం.నెలవారీ పెన్షన్ బడ్జెట్ రూ.1961 కోట్లు పెరిగింది. వైఎస్సార్ సున్నావడ్డీ పథకం కోసం రూ.4,969.05 కోట్లు కేటాయింపు.వైఎస్సార్ చేయూత ద్వారా రూ.14,129 కోట్ల పంపిణీ.వైఎస్సార్ కాపునేస్తం కింద రూ.2,029 కోట్లు జమ. వైఎస్సార్ ఇబిసి నేస్తం కింద రూ.1,257.04 కోట్లు జమ. ఐదేళ్లలో రూ.75 వేలు ఆర్థిక సాయం అందజేస్తున్నాం. 3,57,844 మంది అర్హుల ఖాతాల్లో రూ.2,029 కోట్లు జమ. రూ.71 కోట్ల వ్యయంతో 500 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల కొనుగోలు.దీని ద్వారా 3,27,289 మంది తల్లులకు లబ్ధి. ఆటో ట్యాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ మొబైల్ డిస్సెన్సింగ్ ఓనర్లకు 10 వేలు ఆర్థిక సాయం. జగనన్న చేదోడు ద్వారా దుకాణాలు, నాయిబ్రాహ్మణులు, దర్జీలకు ప్రభుత్వం 10 వేలు అందిస్తోంది. జగనన్న తోడు ద్వారా వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు రూ.10 వేలు వడ్డీలేని రుణం అందిస్తున్నాం. వైఎస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా ద్వారా రూ.350.89కోట్లు అందిస్తున్నాం. నాన్ డిబిటి కింద 4.23 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలు అందించాం. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి.పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి అధిక ప్రాధాన్యత. పిడిఎఫ్ కుటుంబాలకు సానుభూతితో పునరావాసం కల్పించాం.పోలవరం ప్రాజెక్ట్‌లో ఇప్పటి వరకు 74.01 శాతం పనులు పూర్తి.ఎల్‌పి అండ్ ఆర్ పనిలో 22.42 శాతం పూర్తి. రూ.280 కోట్లతో 10 టీఎంసీల చిత్రావతి ప్రాజెక్ట్‌ను పూర్తి చేశాం.అప్పుకు ప్రాజెక్ట్ రెండో టన్నెల్‌ను పూర్తి చేశాం. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేశాం. పులిచింతల నిర్వాసితులకు రూ.142 కోట్లు చెల్లించాం.24 గంటల త్రీఫేజ్ కరెంట్‌ను అందిస్తున్నాం అన్నారు. విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు వ్యవసాయ ఫీడర్లు, గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల త్రీఫేజ్ కరెంట్ ఇస్తున్నామన్నారు. ఇంధన రంగంలో సబ్సిడీలు, రాయితీలను ప్రభుత్వం కల్పిస్తోంది. రాష్ట్రంలో 19.41 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు పగటి పూట కరెంట్. తొమ్మిది గంటల ఉచిత్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. 1221 కి.మీల రోడ్ల మరమ్మతులకు రూ.490 కోట్లతో పనులు. ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన 880 బస్సులు.జగనన్న టౌన్‌షిప్‌ల కోసం ప్రతీ నియోజకవర్గంలో రెండు ఎంఐజీలేఅవుట్లు. 12,042 ప్లాట్లతో 30 ప్రాజెక్ట్‌లు చేపట్టాం.ఐటీ, విమానయన, పర్యాటక రంగంలో భోగాపురంలో మే మూడో తేదీన నిర్మాణ పనులు ప్రారంభించాం.మరో 30 నెలల్లో ఎయిర్‌పోర్ట్ ప్రారంభించేందుకు సిద్ధం. ఐటీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఐటీ పాలసీ 2021-24 ప్రవేశపెట్టాం.ఐటీ ఫలాలు చివరి మైలురాయి వరకు చేరేలా కృషి. 200 ఎండబ్ల్యూ డేటా సెంటర్ కోసం రూ.14,694కోట్ల పెట్టుబడి. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు. పర్యాటక రంగం అభివృద్ధికి ఏపీ టూరిజం పాలసీ 2020-2025 అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంపై ఫోకస్ పెట్టామన్నారు.7,290 మందికి ఉపాధి కల్పించేలా రూ.3,685 కోట్ల పెట్టుబడి.వికేంద్రీకరణ విషయంలో వికేంద్రీకరణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. 13 కొత్త జిల్లాలు ఏర్పాటు కావడంతో పరిపాలన ప్రజలకు మరింత చేరువైంది.2.6 లక్షల మంది వలంటీర్ల ద్వారా ప్రజలకు నేరుగా ప్రభుత్వ సేవలు. జగనన్న సురక్ష ద్వారా కోటి ధృవీకరణ పత్రాలను ఇంటి వద్దకే అందించాం. 35,44,866 ఎకరాల భూమి పేదలకు పంపిణీ, హక్కులు కల్పించాం. 20,24,709 మంది భూమి లేని నిరు పేదలకు ప్రయోజనం. మా ప్రభుత్వంలో పేదరికం 11.52 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది.రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా,జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, పెన్షన్ కానుక, కంటివెలుగు, నాడు, నేడు, వైఎస్సార్ చేయూత,ఆసరా,మత్స్యకార భరోసా, వైఎస్సార్ బీమా.జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలుస్తోందన్నారు.జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు,తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు.ఈ పథకం ద్వారా 1వ తరగతి నుంచి ఇంటరు చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ.15వేల చొప్పున రూ.19,617కోట్లు నేరుగా అమ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు. మనబడి,నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు.సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి,55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడుతల్లో రూ.17,805 కోట్లు కేటాయించామన్నారు.కొత్తగా 17వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇప్పటికి అయిదు వైద్యకళాశాలల్లో తరగతులు జరుగుతున్నాయన్నారు.వచ్చే విద్యాసంవత్సరం మరో అయిదు కళాశాలల్లో తరగతులు ఆరంభమవుతాయన్నారు.సంక్షేమం అందరికి అందాలన్న ఉద్దేశంతో గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాకిట్‌ను ఇస్తున్నామన్నారు.

గవర్నర్ ప్రసంగం అసత్యాల మయం

ధ్వజమెత్తిన టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

అమరావతి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్నికల ముందు గవర్నర్ ద్వారా ప్రజల్ని మోసగించటానికి జగన్‌రెడ్డి మరోసారి ప్రయత్నించారని టిడిపి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేవారు.. ధన్యవాదాలు తెలిపే అంశంపై ప్రజలకు వాస్తవాలు చెప్పి, గవర్నర్ ప్రసంగంలోని తప్పుల్ని ఎత్తిచూపుతామని నేతల పేర్కొన్నారు. లేనిదాన్ని ఉన్నట్టుగా భూతద్దంలో చూపే ప్రయత్నం: ఎమ్మెల్యే, గోరంట్ల బుచ్చయ్య చౌదరి గవర్నర్ ప్రసంగం మొత్తం ఒక వివాదాస్పదమైన, నిస్తేజమైన పాలకు విధానాలకు మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నంగా చేసింది. పాలనలో అరిన విధాలా విఫలమైన ప్రభుత్వం , అంకెలగారడీ చేసి,గవరనరర్ ప్రసంగం ద్వారా లేనిదాన్ని ఉన్నట్టుగా భూతద్దంలో చూపేప్రయత్నం చేసింది.. 36 పేజీల గవర్నర్ ప్రసంగంలో వాస్తవ పరిస్థితులు ప్రజల ముందు ఉంచటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. అన్నిరంగాల్లో ఫెయిల్యూర్స్ అని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులమయం చేసి, అప్పుల్లో దేశంలోనే నంబర్1గా నిలిపారన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ముందు ముఖ్యమైన గవర్నర్ ప్రసంగంలో పోలవరం, రాజధాని అంశాల్లో జరిగినమోసం, రైతులు, నిరుద్యోగులు యువతకు చేసిన దాగా, దళితుల, బడుగు, బలహీనవర్గాలకు అందించే రాయితీల్లో చేసిన దగా లాంటి కీలకాంశాలు లేవు. 98 శాతం హామీలు నెరవేర్చాను, 175 స్థానాల్లో గెలిపించండి అనే అర్హత ఈ సిఎంకు లేదు. గవర్నర్ ప్రసంగంలో గత ప్రభుత్వాల పథకాలు పేర్లు మార్చి, అంకలు అటూ ఇటూ మార్చి చెప్పారు. వాస్తవ పరిస్థితులకు, గవర్నర్ ప్రసంగానికి, లోయకు, ఎవరెస్ట్ శిఖరానికి ఉన్నంత తేడా: ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గవర్నర్ ప్రసంగం అంతా తప్పుల తడకే, పాదయాత్రలో ఎలాగైతే జగన్‌రెడ్డి అబద్ధాలు, అసత్యాలు చెప్పి అధికారంలోకి వచ్చారో, అదే విధంగా నేడు సిఎంగా ఉండి గవర్నర్‌తో కూడా అలాగే అబద్ధాలు చెప్పించారు. అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరానికి, దాని దిగువన ఉండే లోయకు మధ్య ఎంతదూరం ఉంటుందో, అదేవిధంఆ వాస్తవాలకు, గవర్నర్ ప్రసంగానికి మధ్యతేడా ఉంది. నిస్సిగ్గుగా అసెంబ్లీసాక్షిగా గవర్నర్‌తో ఈ ప్రభుత్వం అసత్యాలు పలికించింది. ఎపి అసెంబ్లీకి సంబంధించి జరుగుతున్న ఆఖరి సమావేశాల్లో జగన్‌రెడ్డి తన మోసపూరిత చర్యలను, చేతగానితనాన్ని గవర్నర్ ప్రసంగం ద్వారా కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు.. గవర్నర్‌తో సిఎం సత్యదూరమైన అంశాలు చెప్పించారు. మత్స్యకారుల్ని తానేదే ఉద్ధరించినట్టు గవర్నర్‌తో చెప్పించారు. మత్స్యకార భరోసా గతంలో కంటేఎక్కువగా ఇపుడు రూ.10వేలు ఇస్తున్నట్టు జగన్‌రెడ్డి చెప్పించారు.. గతంతో టిడిపి ప్రభుత్వం ఒక మత్స్యకార కుటుంబంలో ఎంతమందిఉంటే అందరికీ భరోసా కింద రూ.4వేలు (ఒక్కొక్కరికి) అందించింది.

అసెంబ్లీ సమావేశాల నుంచి బాయ్‌కాట్ అనంతరం మీడియాత

సెర్చ్ కమిటీలకు కసరత్తు చేస్తున్న సర్కార్

మొదలైన యూనివర్సిటీ ఇసి కమిటీలు

నేడు, రేపటితో ముగియనున్న ఇసి సమావేశాలు

12 వరకు విసిల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే యూనివర్సిటీల్లోని వీసీల నియామకం కోసం ప్రొఫెసర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 27న జారీ చేసింది. ఈ నెల 12 వరకు వీసీల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు. అయితే వీసీల నియామకానికి సంబంధించి సెర్చ్ కమిటీని ఏర్పాటు చేస్తారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్రూటీని నిర్వహించి వారిలో అర్హత ఉన్న వారి లిస్టును విద్య శాఖ ఉన్నతాధికారులు ఫైనల్ చేస్తారు. ఫైనల్ చేసిన లిస్టును పరిశీలించి ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ అర్హులైన వారిలో నుంచి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. సెర్చ్ కమిటీ సిఫారసు చేసిన పేర్లతో గవర్నర్‌కి ప్రతిపాదనలను పంపిస్తారు. ప్రభుత్వం గవర్నర్‌కి పంపిన లిస్టులోని ముగ్గురి పేర్లలో ఒకరిని వీసీగా నియమించే అవకాశం ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం జారీ చేసిన 10 యూనివర్సిటీలకు సంబంధించిన వీసీల నియామకం కోంస సెర్చ్ కమిటీలను ఎంపిక చేయనుంది. సెర్చ్ కమిటీలో యూనివర్సిటీకి చెందిన నామినీ ఒకరు, యూజీసీకి చెందిన నామినీ ఒకరు, ప్రభుత్వ నామినీ ఒకరు మొత్తం ముగ్గురు సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురిలో యూజీసీ నుంచి 10 యూనివర్సిటీలకు ఒక్కో నామినీని నియామించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం యూజీసీకి లేఖ రాయనుంది. ప్రభుత్వ నామనీని తామే నియమిస్తుంది. ఇక మిగిలింది యూనివర్సిటీ నామినీ. అందులో భాగంగా యూనివర్సిటీ నామినీని ఎంపిక చేయడం కోసం యూనివర్సిటీల ఈసీలను సమావేశ పరచడం ప్రారంభించింది. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో వర్సిటీల వీసీ మీటింగ్‌లు జరిగినట్టు తెలిసింది. మహాత్మాగాంధీ, కాకతీయ, పాలమూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీల ఈసీలు జరిగాయి. నేడు(మంగళవారం) ఓయూ, జేఎన్‌టీయూ ఈసీలు జరగనున్నాయి. ఎల్లుండి (బుధవారం) శాతవాహన, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జేఎన్‌ఏఎఫ్‌ఏయూలకు చెందిన ఈసీల మీటింగ్ జరగనుంది. జనవరి 27న విసిల నియామక నోటిఫికేషన్ జారీ రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల ఉప కులపతుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది మే నెలలో ప్రస్తుతం కొనసాగుతున్న వీసీల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో యూనివర్సిటీల్లో వీసీల నియామకానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభించడం కోసం జనవరి 27న ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వీసీల నియామకం కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతావాహన, పాలమూరు, తెలంగాణ, పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్‌టీయూ హైదరాబాద్, జేఎన్‌ఏఎఫ్‌ఏయూలు. వీసీలుగా కావాలనుకునే వారు ఫిబ్రవరి 12వ తేది సాయంత్రం 5 గంటల వరకు తమ దరఖాస్తులను సచివాలయంలోని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కార్యాలయానికి రిజిస్టర్ పోస్టు చేయాలని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

ఖమ్మం మెడికల్ కళాశాల భవననిర్మాణాలకు రూ. 108 కోట్లు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పనితీరును పరిశీలించిన మంత్రి

ఖమ్మం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచి ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, కళాశాల స్థలం, వసతుల కల్పనలను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి, వైద్యాధి కారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆస్పత్రికి దగ్గరగా ఉందని, నూతన కలెక్టరేట్ నిర్మాణం జరిగి నందున, అప్పుడు పాత కలెక్టరేట్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం జరు గుతున్న దని ఆయన తెలిపారు. భవిష్యత్తులో 2వ సంపత్సరం మరో 100మంది విద్యార్థులు రానున్నట్లు వసతుల దృష్ట్యా భవిష్యత్తు అవసరాలకు అనుకూలంగా ఉందా...? లేదా...? అధికారులు పరిశీలన చేయలన్నారు. రూ. 108కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి వివిధ భవనాలు వస్తాయని, వాటన్నింటికి కావాల్సిన స్థలం స్థలాన్ని ఏలా సర్దుబాటు చేయాలో ఆలోచన చేయాలన్నారు. భవిష్యత్తులో మంచి కళాశాలకు కావాల్సిన వసతులన్ని ఉండాలి కాబట్టి కలెక్టర్ వైద్య కళాశాల అధికారులు మాట్లాడి రాబోయే తరాలకు అన్ని వసతులతో మంచి వైద్య కళాశాల అందిం చేందుకు కార్యాచరణ చేయాలన్నారు. ప్రస్తుతం పాత భవనంలో తరగతులు జరుగు చున్నాయని, మరొకసారి కొత్త భవనాలకు స్థలాన్ని పరిశీలివచి తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు సంబంధించి అన్ని విరాలు తెలుసుకోవడానికి క్షేత్ర పరిశీలన చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥ రాములునాయక్ ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ సి సరిత, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్‌ప్రసాద్, వైద్య శాక ఇఇ ఉమామహేశ్వర రావు, కళాశాల వివిధ విభాగాల అధికారులు డా॥ ఎల్ కిరణ్‌కుమార్, డా॥ బి బాబు రత్నాకర్, డా॥ రాథోడ్, నాయక్, డా॥ ఎం రాధిక, డా॥ బి దివ్యదర్శిని, డా॥ డి చండిప్రియ, డా॥ జి కరిష్మ, ఆర్ఎంవోలు డా॥ బి అమర్‌సింగ్, డా॥ బి రాం బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతి అస్తిత్వానికి చిరునామా

ఆ జాతి భాష

సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్

హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: ఒక జాతి అస్తిత్వానికి చిరునామా ఆ జాతి భాష సంస్కృతిక వారసత్వమే అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్‌వేదికపై ట్వీట్ చేశారు. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముందుకు వెళ్ళుతున్నామని ఆయన పేర్కొన్నారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర అధికార గీతంగా ప్రకటించాం.సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తాం రాచరికరపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారచిహ్నంగా రూపొందిస్తామని ఆయన తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్‌లో టిఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిని టిజి అక్షరాలు ఉండాదన్నది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష. ఆ ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు.

పెండింగ్ కేసుల

పరిష్కారంపై దృష్టి పెట్టండి

కింది కోర్టులకు హైకోర్టు సర్కులర్ జారీ

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: పదేళ్ల కిందటి పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కింది కోర్టులను రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ సోమవారం సర్కులర్ జారీ చేశారు. అందులో సివిల్, క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2015 కి ముందు నుంచి పెండింగ్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

కంపోస్ట్ ఎరువుల్లో ఇసుక కల్తీ!

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఎరువుల్లో ఇసుకను కల్తీ చేసి రైతులకు అంటగడుతు న్నారు. వీటిని కొనుగోలు చేస్తున్న కొందరు రైతులు వాటిని పంటలకు వేసినా అవి పని చేయక మోసపోతున్నారు. కొన్ని చోట్ల అయితే గడ్డలు కట్టిన యూరియా, ఇంకొన్ని చోట్ల గులికలు కలిపి కొందరు అమ్ముతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోక్క కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను కూడా విక్రయింస్తూ రైతులను మోసగిస్తున్నారు. ఈవిధంగానే కరీంనగర్ జిల్లాల్లో కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను అమ్ముతున్నట్లు పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫెర్టిలైజర్ షాప్‌లో కంపోస్ట్ ఎరువు అడిగిన రైతులకు గులికలతో కూడిన కార్బర్ పేరు గల కంపోస్ట్ ఎరువును అంటగడుతున్నట్లు చెబుతున్నారు. అనుమానం వచ్చిన రైతులు తాము కొనుగోలు చేసిన ఎరువును నీళ్లలో కలిపి చూసేసరికి ఫైన లేయర్ పోయి ఇసుక మిగిల డంతో తాము మోసపోయినట్లు గ్రహించారు.

ఇల్లెందులో వీగిన అవిశ్వాసం

చక్రం తిప్పిన కోరం కనకయ్య

1/3 లేకపోవడంతో కౌన్సిల్ సమావేశం రద్దు

సిపిఐ కౌన్సిలర్‌ను బలవంతంగా పట్టుకెళ్లిన ఆ పార్టీ నాయకులు.. కాంగ్రెస్ ఉనికిని చాటిన కోరం కనకయ్య

కౌన్సిలర్ రవిందర్‌ను తీసుకెళ్తున్న దృశ్యం

ఇల్లెందు, ప్రభాతవార్త: ఉత్కంఠకు తెరపడింది. ఇల్లెందులో అవిశ్వాసం వీగిపోయింది. అందరూ అనుకున్నట్టు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ గద్దెదిగుతడని అందరూ భావించారు. సీన్ రివర్స్ అయ్యింది. నిన్నటి వరకు క్యాంపులో 17 మంది కౌన్సిలర్‌లు మకాం వేశారు. ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంకు వచ్చేసరికి ఒక్క సీపీఐ, బీఆర్ఎస్ కౌన్సిలర్‌ను తప్పుకున్నారు. ఒక్కమాటలలో చెప్పాలంటే సీపీఐ కౌన్సిలర్‌ను ఆపార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో అడుగు పెట్టనివ్వలేదు.బీఆర్ఎస్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వర్‌రావును ఎమ్మెల్యే కోరం కనకయ్య తీసుకెళ్లారు. కోరం పూర్తి లేకపోవడంతో కలెక్టర్ ఆర్డీవో కౌన్సిల్‌ను వాయిదా వేశారు. మొదటి నుంచి ఇల్లెందు మన్సిపల్ ఛైర్మెన్‌పై తీవ్ర వ్యతిరేకత ఉంది. కౌన్సిలర్‌లు ఆయన తీరును ప్రతి కౌన్సిల్‌లో ఎండగట్టేవారు. ఇంకా చెప్పాలంటే ఎవ్వరిని లెక్కచేసేవారు కాదు. ఆయా వార్డుకెళ్లిన మున్సిపల్ ఛైర్మెన్ ఎవ్వరికి చెప్పకుండానే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేవారు. ఇది మొదటి నుంచి కౌన్సిలర్‌ల ఆరోపణ. నాలుగు సంవత్సరాలు పూర్తికావడంతో అవిశ్వాసానికి కౌన్సిల్ మొగ్గుచూపంది. మొత్తం 24 వార్డులలో 19 మంది మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుకు వ్యతిరేకంగా ఉన్నారు. 4 సంవత్సరాలు పూర్తి కావడంతో అవిశ్వాసానికి తెరలేపారు. అవిశ్వాసం నెగ్గుతారనే చర్చజరిగింది. దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుపై అనేక వ్యతిరేక ఆరోపణలు ఉండటంతో కౌన్సిలర్ లంతా ఏకతాటిపై తెలిసింది. వ్యతిరేకంగా ఉన్న 19 కౌన్సిలర్‌లలో 17 మంది క్యాంపుకు వెళ్లారు. 17 మంది కౌన్సిలర్‌లు ఉంటేనే అవిశ్వాసాన్ని ఏర్పాటు చేస్తారు. 15 మంది కౌన్సిలర్‌లు మాత్రమే ఉండటంతో కౌన్సిల్‌ను రద్దు చేశారు. సీపిఐ కౌన్సిలర్ రవిని బలవంతగా పట్టుకెళ్లడం, ఒకగాని ఒక సందర్భంలో ఆ పార్టీ కార్యకర్తలు కౌన్సిలర్‌పై దాడికి సిద్ధమయ్యారు. సిపిఐ నాయకుడు సాబీర్ పాషా ఆధ్వర్యంలో ఈ తతంగం చోటుచేసుకుంది. ఒక మరో బీఆర్ఎస్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వర్‌రావును ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య భుజాన చేయివేసుకుని పక్కకు తీసుకెళ్లారు. అప్పుడే బీఆర్ఎస్ కేల్‌ఖతం దుఖాణం బంద్ అయ్యింది.

మాజీ ఎమ్మెల్యే బనోత్ హరిప్రియ సమక్షంలోనే..

మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ సమక్షంలోనే ఈ నాటకీయ పరిణామాలు చేటుచేసుకున్నాయి. ఏకతాటిపై ఉన్న 17 మంది కౌన్సిలర్‌లను మున్సిపల్ కార్యాలయానికి పంపించడంలో విఫలమయ్యారు. నెల రోజుల నుంచి క్యాంపులో ఉన్న కౌన్సిలర్‌లంతా ఏకతాటిపై ఉన్నప్పటికీ వారి ఆశ ఫలించలేదు. నిజానికి చెప్పాలంటే ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావును దించేందుకు అందరూ కంకణం కట్టుకున్నారు. ఇటీవల పరిణామాలు మారాయి.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలువురితో మాట్లాడినా ఫలించలేదు. మేమంతా గెలిచాక కాంగ్రెస్ కండువా కప్పుకుంటామని చెప్పినా నసేమీరా అన్నారు.

ఫలించిన కోరం ఎత్తుగడ

తనను నమ్మి కాంగ్రెస్‌లో చేరిన దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావును వెనుకేసుకొచ్చారు. ఛైర్మెన్‌గా ఆయన మీద తీవ్ర వ్యతిరేకత ఉన్నా కాంగ్రెస్ పార్టీని నమ్మికొని వచ్చారని కండువా కప్పారు. ఫలితంగా తనను నమ్ముకున్న వాళ్లను వదిలి పెట్టేది లేదని నిశ్చయించుకున్నారు. అసమ్మతి వాదులు ఎంతమైందైన ఉన్నప్పటికీ మున్సిపల్ ఛైర్మెన్‌కు అండగా నిలిచారు. చివరకు మున్సిపల్ కార్యాలయంలో జరిగిని విశేషాలేంటంటే.. కొత్తగూడెం ఆర్డీవో శిరీష ఉత్కంఠం నేపథ్యంలో ఇల్లెందుకు చేరుకుని కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించారు. అవిశ్వాసానికి సరైన కోరం లేదని అర్థగంట సమా వేశాన్ని కల్పించారు. తిరిగి కౌన్సిల్ సమావేశానికి బీఆర్ఎస్ కౌన్సి లర్‌లకు అర్థగంట సమయాన్ని కేటాయించారు. ఐనప్పటికీ కోరం పూర్తికాకపోవడంతో సమూవేశాన్ని వాయిదా వేశారు.

బిజెపి ఫ్లోర్ లీడర్ ఎవరు?

బిసిలకు ఇస్తే పాయిల్ శంకర్, రాజాసింగ్,

సీనియారిటీకి ప్రాధాన్యత ఇస్తే మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీలో ఫ్లోర్‌లీడర్ ఎంపికపై బిజెపి ఇంకా కసరత్తు చేస్తూనే ఉంది. రెండు నెలలుగా నెలలుగా కొలిక్క రాకపోవడం, ఇప్పటి వరకు ప్రకటించకపోవడంపై నేతలు మండిపడుతు న్నారు. ఫ్లోర్ లీడర్ ఎంపిక విషయంలో గత అసెంబ్లీ సమావేశాల సమయంలో అదిగో ఇదిగో అంటూ సమావేశాలు నిర్వహించారు. కానీ ఫలితం మాత్రం రాలేదు. కొత్తగా సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి దాదాపు రెండు నెలలు కావోస్తుంది. ఇప్పటి వరకు ఫ్లోర్ లీడర్‌ను ఎందుకు ప్రకటించడం లేదో అర్థంకాని పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఎనిమిది స్థానాలు గెలుపొందింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నలుగురు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ముగ్గురు, హైదరాబాద్ గోషామహల్ నుంచి రాజాసింగ్ గెలుపొందారు. నిర్మల్ నుంచి గెలిచిన మహేశ్వర్‌రెడ్డితో పాటు గోషామహల్ నుంచి గెలుపొందిన రాజాసింగ్ ఇద్దరుగతంలో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన అనుభవం ఉంది. అంతేకాకుండా నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి బిజెపికి తరుపున ఎక్కువ సమయం మాట్లాడారు.

గత అసెంబ్లీ సమావేశాల సమయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డితో పాటు రాష్ట్ర ఇంచార్జ్‌లు తరుణ్‌చుగ్, సునిల్ బన్సాల్‌లు సమావేశం అయ్యారు. ఫ్లోర్ లీడర్ అంశంపై అభిప్రాయాలు సేకరించారు. బిసి సిఎం హామి నేపథ్యంలో కనీసం బిసి ఫ్లోర్ లీడర్‌ను నియమించాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో బిసికి ఫ్లోర్ లీడర్ ఇస్తే ఎమ్మెల్యే పాయల్ శంకర్, రాజాసింగ్‌కు అవకాశం ఉంది. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనకు అవకాశం ఇవ్వాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోరగా, కెసిఆర్, రేవంత్‌రెడ్డిలను ఓడించిన తనకు అవకాశం ఇవ్వాలని మరో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కోరారు. మరోవైపు ఎమ్మెలేనరాజాసింగ్ మాత్రం ఫ్లోర్ లీడర్ నిర్ణయాన్ని అధిష్టానికి వదిలేసినట్లు తెలిపారు. కాగా అసెంబ్లీలో మొత్తం ఎనిమిది ఎమ్మెల్యేలకు గానూ మూడు సార్లు గెలిచింది ఒక్క రాజాసింగ్ మాత్రమే. ఈ క్రమంలో అభిప్రాయాలను సేకరించారు. కానీ ఇప్పటి వరకు ఫ్లోర్ లీడర్‌ను మాత్రం ప్రకటించలేదు. బిసిలకు ఇస్తారా? లేదంటే సీనియారీటికి ప్రాధాన్యత ఇస్తారా అన్న అంశంపై పార్టీ నేతల్లో చర్చనీయాంశంగా మారింది. ఫ్లోర్ నియామకానికి మరో రెండు రోజుల గడువు మాత్రమే ఉంది.

మాజీ సిఐ దుర్గారావు అరెస్ట్

ర్యాష్ డ్రైవింగ్ కేసులో ముందడుగు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5: బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు ర్యాష్ డ్రైవింగ్ కేసులో హైదరాబాద్ పంజాగుట్ట పూర్వ సిఐ దుర్గారావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాజీ సిఐని ఏపీలోని అనంతపురం జిల్లా గుంతకల్లు వద్ద పట్టుకున్నారు. రోడ్డు ప్రమాదంలో తప్పించిన విధానంపై పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో విచారణ చేసిన అనంతరం దుర్గారావును అరెస్ట్ చేశారు. సిఐ దుర్గారావు ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. వారం నుంచి పరారీలో ఉండగా, తాజాగా గుంతకట్లు వద్ద పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. దుర్గారావుతో మొత్తం ఎనిమిది మంది అరెస్ట్ చేశారు. 2023 డిసెంబర్ 23న తెల్లవారుజామున 3 గంటల సమయంలో ప్రజా భవన్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. ప్రజాభవన్ దగ్గర ఉన్న బారికేడ్లపైకి దూసుకెళ్లింది. ఈ విషయాన్ని గమనించిన పోలీసులు వెంటనే కారు దగ్గరికి చేరుకుని వాహనంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో చిక్కాయి. అనంతరం పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడి నుంచి నిందితుడు తప్పించుకుని ఇంటికి వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన సాహిల్ స్థానంలో తన కారు డ్రైవర్‌ను పంపించాడు. అనంతరం ఇన్‌స్పెక్టర్ దుర్గారావు సాయంతో షకీల్ అనుచరులు సాహిల్‌ను దుబాయ్ వెళ్లేందుకు సహకరించారు. అయితే రోడ్డు ప్రమాదం జరిగిన రోజు బోధన్ సిఐ ప్రేమ్‌కుమార్ పంజాగుట్ట సిఐ ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో పాటు దుబాయ్ పారిపోయేందుకు అబ్దుల్ వాసే సహకరించినట్లు రక్షకభటులు తెలుసుకున్నారు. అనంతరం సీసీ కెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా అధికారులు విచారణ చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు సాహిల్,సిఐల ఇద్దరి కాల్ రికార్డులను పోలీసులు స్వాధీనం చేసుకుని వాటి ఆధారంగా సిఐ ప్రేమ్ కుమార్‌ను విచారణ చేసిన అనంతరం అరెస్ట్ చేశారు. కాగా ఇప్పటి వరకు ఈ కేసులో 7 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. పంజాగుట్ట సిఐ దుర్గారావును గతంలో సస్పెండ్ చేయగా, ప్రస్తుతం అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం అరెస్ట్ చేశారు.

ప్రజావాణి విన్నపాలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి

జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని జిహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వ్యక్తిగత, సామాజిక, విన్నపాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం సంబంధింత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 188 దరఖాస్తులు స్వయంగా అందగా, ఫోన్ ఇన్ ద్వారా 18 కాల్స్ స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతుందో ఆర్జీదారునికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలని, అదే సమస్యపై తిరిగి సమర్పించిన పక్షంలో సంబంధిత అధికారులను ఉపేక్షించేది లేదని కమిషనర్ హెచ్చరించారు. సర్కిల్, జోనల్ స్థాయిలో ప్రజావాణి జరుగుతున్నందున వ్యవ ప్రయాసలకు గురై ప్రధాన కార్యాలయానికి రావద్దని ప్రజలను కోరారు. సర్కిల్, జోనల్ స్థాయిలో సమస్య పరిష్కారం జరగని వారు మాత్రమే ఇక్కడికి రావాలని కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి మెసేజ్ ఆర్జీదారునితో పాటు సంబంధించి హెచ్ఓడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని మేయర్ తెలిపారు.

ప్రాజెక్టుల పేరిట రాజకీయం చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్

బిజెపి సీనియర్ నేత బూర నర్సయ్యగౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్, బిఆర్ఎస్ రాజకీయాలు చేస్తున్నాయంటూ బిజెపి సీనియర్ నేత బూర నర్సయ్యగౌడ్ మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి లంకె బిందెలు ఖాళీ అయి పెంక కుండలు ఉన్నాయని అంటున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదన్నారు.

రూ.13వేల కోట్ల బడ్జెట్‌తో మోడి విశ్వకర్మ యోజన ప్రవేశపెట్టారని, ఎన్నికల కారణంగా అమలు కాస్తన ఆలస్యమైందన్నారు. అయినా ఇప్పటి వరకు 1.20లక్షల మందిని విశ్వకర్మ యోజనలో చేర్పించామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఎంపిక చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వెరిఫికేషన్ చేయాలని ఇప్పటి వరకు

సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో బిజెపి సీనియర్ నేత బూర నర్సయ్యగౌడ్

ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కనీసం నాలుగు వేల మందికి సంబంధించిన వివరాలు కూడా వెరిఫై చేయాలేదన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులను ఆదేశించి వెరిఫికేషన్ చేయించాల్సి ఉండగా చేయలేదన్నారు. ఇప్పటికే గ్రాంట్ కూడా బ్యాంకుల్లో డిపాజిట్ అయిందన్నారు. వెరిఫికేషన్ పూర్తి చేస్తే లబ్దిదారులకు నిధులు అందుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తే ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందన్నారు. నల్గొండలో ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టుకు రూ.500 నుంచి రూ.600కోట్లు ఇవ్వడానికి కెసిఆర్‌కు చేతులు రాలేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు రాజకీయం చేస్తున్నాయన్నారు పోటీపడి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన సమయంలో కాంగ్రెస్ ఎన్నో లింకులు పెట్టిందన్నారు. కానీ కృష్ణా జల వివాదంపై బిజెపి ట్రిబ్యునల్ ఏర్పాటు చేసిందని, బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే శూన్యమన్నారు. ఆ పార్టీ గల్లీలో లేదు, ఢిల్లీలో లేదన్నారు. బిజెపి హాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం లంకె బిందుల ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు.

నేటి నుంచి ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల గుర్తింపునకు దరఖాస్తులు

18 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

కాలేజీల యాజమాన్యాలకు లేఖలు రాసిన జెఎన్‌టియు

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు 2024-25 విద్యా సంవత్సరంలో అనుబంధ గుర్తింపు ఇవ్వడం కోసం జేఎన్‌టీయూ హైదరాబాద్ దరఖాస్తులను ఆహ్వానించనుంది. దరఖాస్తులను నేటి(మంగళవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు జేఎన్‌టీయూనివర్సిటీ రిజిస్ట్రార్ లేఖలు రాశారు. 2024-25 విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నేటి నుంచి ఈ నెల 18 వరకు దరఖాస్తులను

చర్మం, జుట్టు మృదువుగా..

కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో.. కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్‌ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. కాఫీ పొడి/గింజల వల్లఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు.

స్క్రబ్‌గా... కాఫీపొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం స్నానం చేసే సమయంలో కాఫీఫొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రబింగ్ కోసంకాఫీ గింజలను సైతం వాడచ్చు.

ముడతలు పడకుండా....

చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఈక్రమంలో కాఫీ మంచి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగాకలిపి, బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.

కళ్ల విషయంలో... నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉంటాయి. వాటి కోసం క్రీంలో మెత్తగా ఉండే కాఫీపొడి కొద్ది మొత్తంలో కలిపి రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

కురుల ఆరోగ్యాన్ని పెంచేలా...

జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తుంటాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి

అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్‌గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. దీని కోసం కాఫీపొడిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత దీనిని ఒక గిన్నెలోకి వడపోయాలి. ఈ నీటిని జుట్టుకు అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. కాఫీపొడి జుట్టుకు కలరింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. ❑

'రికార్డు'ల మహిళా మంత్రి ..

ఆదాయ, వ్యయాల్ని లెక్కకడుతూ ఇంటికి ఒక ఆర్థిక ప్రణాళిక ఎలా రూపొందించుకుంటామో.. దేశ ఆర్థిక ప్రగతిలో బడ్జెడ్ పాత్ర అంతే కీలకం! కోట్లాది మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశించే ఈ కేంద్ర పద్దును ఆరోసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనతను అందుకున్నారు. ఇదనే కాదు.. గత ఐదేళ్లగా బడ్జెట్ ప్రవేశపెడుతూ వస్తోన్న నిర్మలమ్మ.. పద్దు విషయంలో పలు కొత్త సంప్రదాయాలకు తెరతీశారు. మరికొన్ని రికార్డులూ తన పేరిట లిఖించుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. తాజాగా నిర్మలమ్మ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆమె సాధించిన పలు రికార్డుల్ని నెమరు వేసుకుందాం..

డిజిటల్ బడ్జెట్... బ్రిటిష్ కాలం నుంచి ప్రవేశపెడుతూ వస్తోన్న కేంద్ర బడ్జెట్ ప్రతుల్ని.. 2018 దాకా లెదర్ సూట్‌కేస్‌లోనే పార్లమెంట్‌కు తీసుకొచ్చేవారు. కానీ 2019 నుంచి నిర్మలమ్మ ఈ సంప్రదాయానికి చెక్ పెట్టారు. ఆర్థిక మంత్రిగా ఆ ఏడాది తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె.. వాటి తాలూకు ప్రతుల్ని బాహీ ఖాతా'గా పిలిచే ఎరుపు రంగు క్లాత్ బ్యాగ్‌లో తీసుకొచ్చారు. దీనిపై జాతీయ చిహ్నం కూడా అమర్చారు. తద్వారా భారతీయ సంప్రదాయానికి తెరతీద్దాం. పైగా బాహీ ఖాతా ద్వారా బడ్జెట్ ప్రతుల్ని మోసుకురావడం కూడా చాలా సులువు.' అంటూ రెండేళ్ల పాటు ఇదే సంప్రదాయాన్ని కొనసాగించిన నిర్మలమ్మ.. 2021లో డిజిటల్ బడ్జెట్ అనే కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. అటు కరోనాను, ఇటు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని.. ఈ మార్పు చేశారామె. ఇందులో భాగంగానే ఓ యాప్‌ను కూడా లాంచ్ చేశారు. బడ్జెట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్నీ సరళంగా, అందరికీ అర్థమయ్యేలా దీన్ని రూపొందించారు. ఆ ఏడాది నిర్వహించిన 'హల్వా వేడిక' (ఏటా బడ్జెట్‌కు ముందు రోజు నిర్వహించే వేడుక ఇది. ఇందులో భాగంగా ఆర్థిక మంత్రి చేతుల మీదుగా బడ్జెట్. ఇందులో భాగంగా ఆర్థిక మంత్రి చేతుల మీదుగా బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న వారందరికీ హల్వాను పంచిపెడతారు)లో భాగంగా ఈ యాప్‌ను విడుదల చేశారు. ఇక ఈసారి 'దహీ-చీనీ (పెరుగు-చక్కెర) మిశ్రమంతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నిర్మలమ్మ నోరు తీపి చేసి శుభాకాంక్షలు తెలిపారు.

అరుదుగా ఆరోసారి .. 2019లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిర్మలమ్మ.. పూర్తిస్థాయి ఆర్థిక మంత్రిగా పనిచేసిన తొలి మహిళలగా చరిత్రకెక్కారు. ఇక అదే ఏడాది కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె. ఈ ఘనత సాధించిన రెండో మహిళగా నిలిచారు. 1970-71లో ఇందిరాగాంధీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళగా కీర్తి గడించారు. అయితే ఆ సమయంలో ఆమె తాత్కాలిక ఆర్థిక, మంత్రిగా ఉన్నారు. కానీ పూర్తిస్థాయి ఆర్థిక మంత్రిగా పనిచేసి, బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మహిళగా ఘనత నిర్మలమ్మకే దక్కింది. ఇక ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ.. మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. దీంతో వరుసగా ఆరుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మహిళా ఆర్థిక మంత్రిగా అరుదైన కీర్తిని సొంతం చేసుకున్నారామె. గతంలో 1959-64 మధ్య కాలంలో ప్రధానిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ తర్వాత వరుసగా అత్యధిక బడ్జెట్లు ప్రవేశపెట్టిన మంత్రిగా రికార్డులకెక్కారు నిర్మలమ్మ.

సుదీర్ఘప్రసంగం.... ఎక్కువసార్లు పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిడమే కాదు.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం

చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. ఈ క్రమంలోనే 2020-21లో 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. ఇక 2019-20 బడ్జెట్‌లో భాగంగా 137 నిమిషాల పాటు బడ్జెట్‌ను చదివి వినించారు. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జస్వంత్ సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. ఇలా ఎక్కువ సమయం బడ్జెట్ ప్రసంగం చేయడమే కాదు. ఈ సారి కనిష్ఠంగా 57 నిమిషాల్లోనే బడ్జెట్ ప్రసంగాన్ని ముగించారు నిర్మలమ్మ. ఈ ఆరేళ్లలో ఆమె చేసిన బడ్జెట్ ప్రసంగాల్లో ఇదే చిన్నది. ఇక గతేడాది 86 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేశారామె.

మినీ బడ్జెట్ ఘనతా ఆమెదే ...

సాధారణంగా బడ్జెట్‌ను ఏడాదికి ఒకసారే ప్రవేశపెడతారు. అయితే కరోనా కారణంగా 2021లో ఒకేసారి పెద్ద బడ్జెట్ కాకుండా. నాలుగైదు చిన్న బడ్జెట్‌లను విడతల వారీగా ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. ఆ సమయంలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఆర్థిక ప్యాకేజీల రూపంలో మినీ బడ్జెట్‌లను రూపొందించారు. ఇలా మినీ బడ్జెట్‌లను తొలిసారి ప్రవేశపెట్టిన ఘనత కూడా నిర్మలమ్మ ఖాతాలోనే చేరడం విశేషం. ❑

ఇవి తింటే ఆరోగ్యమే..

ఇంటాబయటా ఎడతెగని పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు విశ్రాంతే కాదు, అవసరమైన పోషకాహారం కూడా కావాలి. ఐరన్, కాల్షియం, జింక్ మొదలైనవి శరీరానికి చాల అవసరం. మరి అవన్నీ లభించే ఆహారం ఏమిటో చూసేద్దామా?

అయోడిన్: దానిమ్మ, పెరుగు, స్ట్రాబెర్రీ, బంగాళదుంప వంటి వాటిలో అధికంగా ఉంటుంది. మాంసాహారం ద్వారా కూడా అయోడిన్ పొందొచ్చు. అలానే నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి.

బి విటమిన్లు : వయసు పైబడేకొద్దీ మనలో రోగనిరోధక శక్తి తగ్గుతూ ఉంటుంది. నీరసం, నిస్సత్తువకు లోనవుతాం. బి విటమిన్లు అధికంగా ఉండే ఆకుకూరలు, కూరగాయలు, పాలు, చేపలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

కాల్షియం: వృద్ధాప్యంలో ఎముకలు బలహీన పడడం సాధారణమే. ఆ ఇబ్బందుల నుంచి తప్పించుకోవాలంటే పాలు, గుడ్లు పుష్కలంగా తీసుకోవాలి. సీ ఫుడ్, పప్పులు, తృణధాన్యాలు, రాగులు, గోధుమ, జొన్నల్లో విటమిన్ డి ఉంటుంది. ఎముకలకు బలాన్నిచ్చే వీటికీ ప్రాధాన్యమివ్వాలి.

ఐరన్ : నెలసరి సమయంలో మనలో చాలామంది ఐరన్ లోపంతో బాధపడుతుంటారు. బలహీనంగానూ కనిపిస్తుంటారు. ఐరన్ పుష్కలంగా ఉండే బచ్చలికూర, గుమ్మడి గింజలు, దానిమ్మ, మాంసం తింటే ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ❑

చెలి చిట్కా

మిక్సీలో మినపప్పు గ్రైండ్ చేసేటప్పుడు ఫ్రిజ్‌లోని నీరు కొద్దిగా పోయండి పిండి బాగా పొంగుతుంది. ❑

దారికి తెచ్చుకోవాలంటే..

ఇలా ఉండొద్దు.. ఫలానాది చేయొద్దు అని పిల్లలకి ఎన్ని చెబుతాం. వాళ్లేమో మనం చెప్పింది తప్ప అన్నీ చేస్తుంటారు. కొన్నిసార్లు వద్దన్నవి చేసి కోపం కూడా తెప్పిస్తుంటారు. ఇలాంటప్పుడు వారినెలా దారికి తెచ్చుకోవాలంటే... రోజూ వాళ్లతో కనీసం అరగంటైనా ఆడండి. ఆ సమయంలో టివి, ఫోన్, పనులు అన్నీ పక్కన పెట్టేయాలి. ఎంత తెలివిగలవారైనా.. వయసు పెరగుతోన్నా మనతోడు, సమయమే పిల్లలు కోరుకునేది. ఆ అసంతృప్తిని మాటల్లోనే చెప్పలేక తెలియకుండానే ఒక్కోసారి పెంకి పనులు చేస్తుంటారు. ఈ అభద్రతను తగ్గించడానికి ఆటలెంతో మేలుచేస్తాయి. చిన్న పొరపాటు చేసినా మనకేమో కోపం ముంచుకొచ్చేస్తుంది. ఒకటి చేయమంటే ఇంకోటి చేసినా విసుక్కుంటాం. మన అసంతృప్తిని బయట పెడుతున్నాం అనుకుంటాంకానీ..ఆ చిన్న మనసుల్ని గాయం చేస్తున్నామని మర్చిపోతాం. వీటన్నింటినీ అదుపు చేసుకుని ప్రవర్తించండి. స్వరం పెంచడం లాంటివీ చేయొద్దు

షర్ట్ వేసుకోమంటాం.. కాలర్ సరిచేసుకో.. గుండీలు సరిగా పెట్టు అని ఒకదాని తర్వాత ఒకటి చెబుతూనే ఉంటాం. వాళ్లేదైనా చెప్పినా మధ్యలో తుంచేసి మాట్టాడే సందర్భాలూ ఎక్కువ కదూ ! ఇది వద్దు.. అది వద్దూ అని పదే పదే చెబితే వాళ్లకీ విసుగే. మరీ అవసరమైతే తప్ప ఆ తీరును పక్కన పెట్టేయండి కొన్ని నిర్ణయాలను వాళ్లకే వదిలేయండి. ఏదైనా చెబుతున్నా పూర్తిగా వినడం అలవాటు చేసుకోండి.

నీకేం రాదు.. ఏదీ సరిగా చేయవు.. వాళ్లని చూసినేర్చుకో.. అనే మాటలతో కోప్పడుతున్నాం అనుకుంటాం కానీ ఇవి వారిపై నెగెటివ్ ప్రభావం చూపుతాయి. వీలైనంత వరకూ వీటికి మీ సంభాషణల్లో చోటివ్వొద్దు. బదులుగా వాళ్లలోని సానుకూల అంశాలను నొక్కి చెప్పండి. పిల్లలండీ..మనం అరిచామనో, పదే పదే చెప్పామనో చేయరు. చూసి నేర్చుకుంటారు. ఈ నియమాలనుగుర్తుంచుకుని పాటించండి. మనలో మార్పు, వారిలోనూ సానుకూలత సాధ్యమవుతుంది. ❑

సోషల్ మీడియాతో సంపాదన..

సోషల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే కాదు.. సంపాదన మార్గం కూడా! అందుకే చాలామంది అమ్మాయిలు ఇన్‌ఫ్లుయెన్సర్లుగా మారుతున్నారు.

వెతికేస్తున్నారా? స్నేహితులదో, బంధువులదో ఒక ఫొటో లేదా వీడియో కళ్ల ముందు ప్రత్యక్షమవుతుంది. వాళ్ల ఆనందం మరింత బాధ పెంచేస్తున్నా.. నాకన్నా వాళ్లకే ఎందుకు గుర్తింపు వస్తోందంటూ అసహనం పెరిగిపోతోన్నా.. ఫోన్, ఇంటర్‌నెట్‌లు మీపై పెత్తనం చెలాయిస్తున్నాయనే అర్థం.

ఎంత సమయం ? ... సోషల్ మీడియా ఒక తరహా వినోదమే. అది అంతవరకే పరిమితమవ్వాలి. ఇంతకీ రోజులో దానికి ఎంతసేపు కేటాయిస్తున్నారు? గంట, రెండు గంటలు? అంతకు మించుతున్నా.. దానిలో వచ్చే కామెంట్లూ, లైకులూ మీ భావోద్వేగాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నా.. మీరు సమస్యల్లో ఉన్నట్లే. ఎంటర్‌టైన్‌మెంట్ పరిధి దాటి జీవితంలో ఎక్కువ భాగం ఆక్రమిస్తోందంటే ఫోన్‌కి విరామం ప్రకటించాలనే అర్థం. ❑

నెబ్యులైజర్ వాడడం ..

సాధారణంగా చిన్న వయసులో పిల్లలు ఆడుకోవడానికి వివిధ రకాల ఆట వస్తువులను తాకుతుంటారు. వీటి నుంచి సోకే క్రిముల కారణంగా జలుబు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే వాతావరణంలో వచ్చే మార్పులు, కొత్తగా ఏదైనా ఆహార పదార్థాన్ని అలవాటు చేసినప్పుడు కూడా జలుబు చేయడం సహజం. జలుబు ఉన్నా కానీ సాధారణంగా ఆడుకుంటారు. ఎదుగుదలలో ఎలాంటి సమస్యా లేదు అంటే అది అలర్జీ వల్ల వచ్చిన జలుబుగా భావించాలి. ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల జలుబు వచ్చినప్పుడు జ్వరం రావడం, సరిగా నిద్రపోకపోవడం.. వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. మొదటి రకం జలుబుకి అలర్జీకి సంబంధించిన మందులు వాడితే సరిపోతుంది. ఏదైనా ఇన్ఫెక్షన్ వల్ల జలుబు వచ్చినప్పుడు ఊపిరితిత్తులో తెమడ చేరుతుంది. ఇలాంటప్పుడు శ్వాస తీసుకోవడానికి

పిల్లలు ఇబ్బంది పడుతుంటారు. దానివల్ల వాంతులు చేసుకోవడం, నిద్రపట్టకపోవడం, ఆయాసపడడం.. వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే ఎక్కువసేపు ఏడుస్తుంటారు కూడా .ఇలాంటప్పుడు ఈ రకం నెబ్యులైజర్ వాడాల్సి ఉంటుంది. కానీ కొంతమంది ముక్కు దిబ్బడ తగ్గుతుందని జలుబు నుంచి వేగంగా ఉపశమనం పొందచ్చని సొంతంగానే నెబ్యులైజర్ వాడుతుంటారు. కానీ అది సరికాదు. డాక్టర్ సలహా మేరకు మాత్రమే నెబ్యులైజర్‌ని ఉపయోగించాలి. ఒకవేళ బాబుకి తరచుగా అలర్జీ సమస్య ఉంటే అత్యవసర సమయంలో నెబ్యులైజర్ వాడచ్చు. అయితే ప్రతిసారీ జలుబుకి నెబ్యులైజర్ ప్రత్యామ్నాయ చికిత్స కాదన్న విషయం మాత్రం గుర్తుపెట్టుకోండి. ❑

ఇష్టసిద్ధి కలగాలంటే..

ఇష్టసిద్ధి కలగాలంటే... భీష్మపితామహుడు అంపశయ్య మీద చివరి క్షణాల కోసం నిరీక్షిస్తున్నాడు. కృష్ణపరమాత్ముడు.. పాండు పుత్రులను పిలిచి సర్వమానవ శ్రేయస్సుకు మేలుచేసే స్తోత్రాన్ని భీష్ముడి నుంచి తెలుసుకోమన్నాడు. శ్రీకృష్ణుడు తన గురించి తాను చెప్పడం భావ్యంకాదని ఆయన ద్వారా ఉపదేశం పొందేలా చేశాడు. అలా ధర్మరాజు అడగ్గా.. భీష్ముడు సర్వజగానికీ ఫలదాయకం-అంటే నమ్మివారికి నమ్మినంత ఫలితం. పార్వతీ పరమేశ్వర సంవాదంలో విష్ణుసహస్రనామస్తోత్ర లఘు పారాయణ గురించి పార్వతి అడగ్గా-సర్వజనులూ సులభంగా పలికే **'శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే. సహస్ర నామ తత్తులనయం రామ నామ వరాననే'** శ్లోకం చదువుకోమన్నాడు పరమశివుడు. రామ నామాన్ని మూడుసార్లు పలికితే సహస్రనామాలకు సమానమైన ఫలితాన్ని పొందవచ్చనన్నాడు. విష్ణు సహస్రనామంలో 108 శ్లోకాలున్నాయి. 27 నక్షత్రాలతో 108 పాదాలు ఏర్పడతాయి. తమ నక్షత్రం, పాదాన్ని అనుసరించి ఆ శ్లోకాన్ని పఠిస్తే గ్రహపీడలు తొలగి సర్వ శుభాలూ కలుగుతాయి. ఇది శాంతి సౌఖ్యాలను ఇస్తుందనడానికి ఎన్నో నిదర్శనాలున్నాయి. కంచి పరమాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ తన వద్దకు ఆర్తితో వచ్చిన భక్తులకు శ్రీ విష్ణుసహస్రనామం పారాయణ చేయమనేవారు. గేయం గీతా నామ సహస్రం అన్నది భజగోవిందంలో ఆదిశంకరుల ఉపదేశం. అంటే నిత్య భగవద్గీత, విష్ణుసహస్రనామ పారాయణ చేయమని హితోపదేశం. ❑

ఇష్టసిద్ధి కలగాలంటే..

మూలమైన శ్రీమన్నారాయణుడే కృష్ణపరమాత్మగా వెలిశాడు. ఆ పాదాలను సేవించడమే ముక్తిదాయకం. విష్ణుసహస్ర నామ స్తోత్రంలో విష్ణు వర్ణన, సహస్రనామాలు, ఫలశృతి-అంటూ మూడు భాగాలున్నాయి. దీన్ని భక్తితో, నమ్మకంతో పఠించినవారికి అభీష్టసిద్ధి కలుగుతుంది. భయం, రోగాలు, ఆపదల నుంచి బయటపడతారు' అంటూ వివరించాడు.

ఆధ్యాత్మికం

విశ్వాసో

ఆ రోజుల్లో ఏకాగ్రత కుదరదు..

కొందరిలో నెలసరి రోజులు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా హాయిగా గడిచిపోతాయి! మరికొందరిలో ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటాయి. రోజంతా దిగులుగా అనిపిస్తుంది. ఏదో కోల్పోయినట్టుంటారు. ఏ పనిచేద్దామన్నా ఏకాగ్రత కుదరదు. కళ్లు తిరుగుతాయి. వికారంగా అనిపిస్తుంది. సరిగా ఊపిరి అందని భావన నీరసం.. నిస్సత్తువ.. ఇలాంటి వాళ్ల జాబితాలో ఉన్నారా? అయితే.. మీరు రెండు విషయాలు గమనించుకోవాలి. ఒకటి నెలసరి సమయంలో రక్తస్రావం అధికంగా అవుతుందా? రెండు.. మీ ఆహారంలో మామూలుగా కంటే ఎక్కువ రక్తస్రావం అవుతుంది. అది గమనించుకోకపోతే

అనీమియాకి దారి తీయొచ్చు. ఫలితంగా పైన చెప్పిన సమస్యలన్నీ దాడిచేస్తాయి. ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే.. పీచు, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఎంత మంచి ఆహారం చికిత్స తీసుకుంటున్నా కొందరు నెలసరి సమయంలో తీవ్రమైన భావోద్వేగానికి గురవుతుంటారు. ఇందుక్కారణం.. వాతావరణ పరిస్థితులు కూడా అంటూన్నాయి. యూసిఎల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లినికల్ ట్రయల్స్ అండ్ మెథడాలజీ ఆధ్వర్యంలో జరిగిన అధ్యయనాలు, ముఖ్యంగా చలికాలంలో ఈ సమస్యలు తీవ్రంగా ఉంటాయట. అందుకే ఈ సమస్యని 'వింటర్ పీరియడ్ ఫటీగ్ సిండ్రోమ్' అనీ అంటారు. అయితే ఏ కాలంలోనైనా మంచినిద్ర. సరైన పోషకాహారంతో ఈ సమస్యల్ని అధిగమించొచ్చు అంటున్నారు నిపుణులు. ❑

రెండోటెస్టులో టీమిండియా విక్టరీ

106 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

విశాఖపట్టణం: తొలిటెస్టులో ఆతిథ్య భారత్‌ను 28 పరుగుల తేడాతో ఓడించిన ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌లోభారత్‌ముందు తలొగ్గింది. 399 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగి 292 పరుగులకే ఆలౌట్ అయింది దీనితో భారత్ 106 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫలితంగాసిరీస్‌లో తొలివిజయం నమోదుచేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు ముగిసేసరికి 1-1తో సమంగా నిలిచింది. ఈమ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియాను 255 పరుగులకే ఆలౌటుచేసిన ఇంగ్లండ్ 400 లోపు లక్ష్యం ఛేదించాల్సి వచినచంది. మూడో రోజు ఆటముగిసే సమయానికి 67/1తో నిలిచింది. చివరి రెండురోజుల్లో ఇంగ్లండ్ విజయానికి 332 పరుగులు అవసరం అవుతాయి. ఇప్పటి వరకూ భారత గడ్డపై ఏజట్టుకూడా టెస్టుల్లో 387 పరుగులకు మించి లక్ష్యం ఛేదించలేదు. అయితే బజ్‌బాల్ టీమ్‌గా ఉన్న ఇంగ్లీష్‌జట్టు తనదైన రోజున అనూహ్య ఫలితాన్ని రాబట్టారు. దీనితో 399 రుగుల లక్ష్యం నిలతిపినా భారత్ కచ్చితంగా గెలుస్తుందని చెప్పలేనిపరిస్థితి. ఇంగ్లండ్ కాకుండా వేరేజట్టు ఏదైనా మనదే విజయమని ధీమాగా చెప్పేవాళ్లు కానీ అక్కడ ఇంగ్లండ్ కావడంతో చెప్పలేనిపరిస్థితి ఉంది. ఇంగ్లండ్ కూడా పెద్దగా పోరాడకుండానే మ్యాచ్‌ను వదిలేసింది. కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయి విజయానికి దూరమయింది. నైట్ వాచ్‌మెన్ రెహాన్ అహ్మద్ 23 ఔట్ కావడంతో నాలుగోరోజు భారత్‌కు తొలి వికెట్ దకినకంది. ఆ తర్వాత ఓలీపోప్ 23, జోరూట్ 16లు సైతం త్వరగానే ఔట్ అయానయరు. జానీ బెయిర్‌స్టో 26 కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. కానీ బెన్‌స్టోక్స్ ఉండటంతో ఆజట్టువిజయంపైఆశలు పెంచుకుంది. శ్రేయస్ అయ్యర్ విసిరిన అద్భుతమైన త్రోకుబెన్‌స్టోక్స్ రనౌట్ అయ్యాడు. దీనితో భారత విజయం ఖాయమైంది. చివరిలో బెన్‌ఫోక్స్ 36, టామ్ హార్ట్లీ36 నిలబడి టీమిండియా విజయం కొంతమేర జాప్యంచేసారు. చివరకు ఇంగ్లండ్ 292 పరుగులకు ఆలౌట్ అయింది. 106 పరుగుల తేడాతో గెలిచిన భారత్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్‌బుమ్రా మూడు,రవిచంద్రన్ అశ్విన్ మూడు వికెట్లు తీస్తే ముకేష్‌కుమార్ కుల్దీప్‌యాదవ్,అక్షర్‌పటేల్‌లు తలా ఒక వికెట్ తీసారు.జట్లుస్కోర్లపరంగాచూస్తే టీమిండియా తొలి ఇన్నింగ్స్ 396 ఆలౌట్, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 253 ఆలౌట్ కాగా టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 255 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 292 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో టెస్టు ఈనెల 15నుంచి రాజ్‌కోట్ వేదికగా జరుగుతుంది. 3,4,5 టెస్టులకోసం టీమిండియా తన జట్టునుప్రకటించాల్సి ఉంది.

బుమ్రా మాకు ఛాంపియన్ ప్లేయర్: రోహిత్‌శర్మ

విశాఖపట్టణం: ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ విజయం సాధించిన తర్వాత రోహిత్ మాట్లాడుతూ బుమ్రా మంచి ప్రదర్శన చేసాడని, ఆతడు మాకు ఛాంపియన్ ప్లేయర్ అని అన్నాడు. ఇలాంటి

మ్యాచ్‌ల్లో గెలిచినపుడు జట్టుమొత్తం ప్రదర్శననూ చూడాలి. మేంబ్యాటింగ్‌లో రాణించామని, మ్యాచ్‌గెలవడం అంత సులువేమీ కాదని, మా బౌలర్లు మెరుగుపడాలని కోరుకున్నట్లు తెలిపారు. వారు ఉత్తమంగా రాణించారని, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని, చాలామందికి మంచి స్టార్ట్ లభించినా పెద్దస్కోర్లుగా మలచలేకపోయారు. వారంతా కుర్రాళ్లు నేర్చుకుంటారని భావిస్తున్నట్లు తెలిపాడు. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ముఖ్యమన్నాడు. ఇలాంటి యువ ఆటగాళ్లతోకూడిన జట్టునుచూస్తే గర్వంగా ఉందని, వారుస్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడిలేకుండా ఆడాలని అన్నాడు. రెండేళ్లుగా ఇంగ్లండ్ మంచి క్రికెట్‌తో ఉందని, సులువైన సిరీస్‌కాదనికూడా తనకు తెలుసునని,మరో మూడు టెస్టులున్నందున వాటిపై ఫోకస్‌పెట్టామని రోహిత్ చెప్పాడు. ఈ మొత్తం మ్యాచ్‌లో మా జట్టులో ఆండర్సన్, భారత్‌జట్టులో బుమ్రాలు అద్భుతమైన బౌలర్లు అని ఇంగ్లండ్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్ అన్నాడు. కాగా భారత్‌కు విశాఖ మైదానం ఆచ్చొచ్చింది. ఇప్పటివరకూ మూడు టెస్టులు జరిగితే అన్నింటా విజయాలునమోదుచేసింది. 2019లో దక్షిణాఫ్రికాపై 203 పరుగులతోను, 2016లో ఇదే ఇంగ్లండ్‌పై 246 పరుగులతేడాతో విజయాలు సాధించింది.

మూడు టెస్టులకోసం చేర్పులు కూర్పులు!

న్యూఢిల్లీ: వైజాగ్ టెస్టులో టీమిండియా విజయం సాధించి సిరీస్‌సమంచేసుకున్న రోహిత్‌సేన మిగిలిన మూడు టెస్టులపై ఫోకస్ పెంచింది. ఈ మూడు మ్యాచ్‌లకు బిసిసిఐ టీమిండియా జట్టును ప్రకటించాల్సి ఉంది. ఒవైపు కీలకమైన స్టార్ ఆటగాళ్లకు గాయాల బెడద, మరోవైపు ఫామ్‌లేమినేపథ్యంలో జట్టు ఎంపిక కూర్పుపై ఆసక్తి నెలకొంది. వ్యక్తిగత కారణాలతోరెండుటెస్టులకు అందుబాటులోలేని బ్యాటర్ విరాట్‌కోహ్లీమిగిలిన మ్యాచ్‌లకు వస్తాడన్నది అనుమానంగానే ఉంది. కోహ్లీ తండ్రికాబోతున్నందున కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలనే ఈనిర్ణయం తీసుకున్నట్లు ఆతడి సన్నిహితుడు ఏబీడివిలియర్స్ చెప్పారు. కెఎల్‌రాహుల్, జడేజా, షమీలు గాయాలవల్ల జట్టుకు దూరం అయ్యారు. గాయంతో షమీ తొలిరెండు టెస్టులకు రాలేదు. ఎప్పుడు వచ్చేదీ స్పష్టతలేదు. తొలిటెస్టు ఆడిన జడేజా, రాహుల్ సిరీస్ మొత్తానికీ దూరమయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.వనిభారం నిర్వహణలో భాగంగారెండోటెస్టుకు విశ్రాంతినిచ్చిన సిరాజ్‌ను ఈమూడు టెస్టులకు ఎంపికచేస్తారా అన్నది చూడాలి. ఇక శుభ్‌మన్‌గిల్‌రెండో టెస్టు రెండో ఇన్నింగ్‌లో అద్భుతంగా ఆడాడు. తనపై వచ్చే విమర్శలకు చెక్‌పెట్టాడు. మరోవైపు శ్రేయస్ నిరాశపరిచాడు. యువ ఆటగాళ్లమధ్యనే తీవ్రపోటీ ఉంది. అయ్యర్‌ను తర్వాత కొనసాగిస్తారా అన్నదిచూడాలి. రెండోటెస్టులో గిల్ గాయపడటం జట్టు మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. చూపుడు వేలుకు గాయం వల్ల ఆతడిస్థానంలో సర్ఫరాజ్‌ఖాన్ మైదానానికి వచ్చాడు. గాయంతీవ్రతపైనే ఆతడు ఆడేదీలేనిది తెలియాల్సి ఉంది. ఒక వేళ శ్రేయస్ అయ్యర్‌ణు పకనకనపెట్టాల్సి వస్తే జట్టులో సర్ఫరాజ్‌ను తీసుకునే అవకాశం ఉంది. అయితేప్రస్తుతం ఉన్న స్క్వాడ్‌లో అదనపు బ్యాటర్‌లేడు. స్పిన్ ఆల్‌రౌండర్ల విషయంలో ఇబ్బంది లేకపోయినా పేస్ విషయంలో జట్టు ఆందోళన చెందాల్సిన పరిస్థితి వచినచంది. తొలిటెస్టులో ఆకట్టుకోని సిరాజ్‌ను రెండో టెస్టులో పకనకనపెట్టారు. ఆతనిస్థానంలో వచ్చిన ముకేష్‌కుమార్ ధారాళంగా పరుగులిచ్చాడు. టెయిలెండర్ వికెట్‌తప్ప ఇంకేమీ రాలేదు. దీనితో బుమ్రాపైనే ఎక్కువ భారం పడుతోంది. అందువల్ల సిరాజ్ బదులు స్క్వాడ్‌లోకి వచ్చిన ఆవేశ్‌ఖాన్ కొనసాగుతాడా లేక పూర్తిగా కొత్త పేసర్లను తెస్తారా అన్నదిచూడాలి.

టెస్ట్ ఛాంపియన్‌షిప్ పట్టికలో రెండోస్థానంలో భారత్

న్యూఢిల్లీ: ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో టీమిండియా రెండోస్థానానికి చేరింది. విశాఖలో ఇంగ్లండ్‌తోజరిగిన రెండో టెస్టులో ఘనవిజయం తర్వాత భారత్‌స్థానం మెరుగైంది. ఈవిజయంతో రోహిత్‌సేన డబ్ల్యుటిసిలో 52.77 పాయింట్లశాతంతో దక్షిణాఫ్రికా,న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌ను దాటేయడం విశేషం. ఈ మూడు జట్ల విన్నింగ్ పర్సంటేజ్ 50శాతంగా ఉంది. ఇంగ్లండ్‌తో రెండో టెస్టుకుముందు ఐదోస్థానంలో టీమిండియా ఉంటే ఇపుడు ఆస్ట్రేలియా తర్వాత రెండోస్థానంలో కొనసాగుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా డబ్ల్యుటిసి పాయింట్లలో విన్నింగ్ పర్సంటేజ్ 55శాతంగా ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో ఆసీస్ ఇప్పటివరకూ పది మ్యాచ్‌లు ఆడగా ఆరుగెలిచి మూడు ఓడిపోయింది. మరొకటి డ్రాగా ముగిస్తే 66 పాయింట్లతో 55శాతంతో మొదటిస్థానంలోనిలిచింది. రెండోస్థానంలోఉన్న టీమిండియా ఆరుమ్యాచ్‌ల్లో గెలిచి రెండు ఓడిపోయింది ఒకటి డ్రాగా ముగియగా మొత్తం 38 పాయింట్లు 52.77 శాతం విజయంతో రెండోస్థానంలో ఉంది. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, దక్షిణానరఫికా అన్నీ కూడా రెండు మ్యాచ్‌లు చొప్పున ఆడి ఒకటి గెలిచి మరోటి ఓడిపోయాయి. 12 పాయింట్లు 50నశాతంతో వరుసగా 3,4,5 స్థానాల్లో నిలిచాయి. ఇక ఏడు మ్యాచ్‌లకు గాను మూడు గెలిచి మూడుఓడిపోయి ఒకటి డ్రాచేసుకున్న ఇంగ్లండ్ టీమ్ 21 పాయింట్లతో 25శాతంతో ఎనిమిదోస్థానంలో ఉండటం గమనార్హం. పాకిస్థాన్ ఆరు, వెస్టిండీస్ ఏడుస్థానాల్లో ఉండగా శ్రీలంక తొమ్మిదవ స్థానంలో ఉంది. వన్డేల్లో, టి20 క్రికెట్‌లో ప్రపంచకప్ ఉన్నట్లే టెస్ట్‌క్రికెట్‌లోకూడా అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహించే టోర్నీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్. టెస్ట్‌క్రికెట్‌లో దీనిని ప్రపంచకప్‌అనే భావిసానతరు. ఐసిసి 2019లో తొలిసారి ప్రయోగాత్మకంగా టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కు శ్రీకారంచుడితే ఒక టీమ్ రెండేళ్లకాలంలో కొన్ని జట్లతో సిరీస్‌లు ఆడుతోంది. దీంతో సిరీస్ పాయింట్లను బట్టి టాప్ రెండు జట్లకు ఫైనల్ నిర్వహించి విజేతను నిర్ణయిస్తారు. మొదటి టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2021లో జరిగితే టీమిండియాపై గెలిచి న్యూజిలాండ్ తొలతిసారి డబ్లునయటిసి ఛాంపియన్‌గా నిలిచింది. 2021-23 రెండో టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌లోనూ భారత్‌ఫైనల్ చేరగా ఇక్కడ ఆసీస్ ఈసారి గదను దక్కించుకుంది. ఇపుడు 2023-25 సీజన్‌కుగాను వచ్చే ఏడాది టాప్ రెండు జట్లు ఫైనల్ ఆడతాయి. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో మిగతా మూడు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఇండియా ఆగ్రస్థానానికి చేరే ఛాన్స్ ఉంది.

లీఎంట్రీలో వినేశ్ ఫొగట్ గోల్డ్!

న్యూఢిల్లీ: భారత స్టార్‌రెజ్లర్ రెండుసార్లుప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్యపతక విజేత వినేశ్‌ఫొగట్ రీఎంట్రీలో బేష్ అనిపించింది. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా అడ్‌హాక్ మిటీ నిర్వహిస్తున్న సీనియర్ నేషనల్ రెజ్లింగ్ ఛాపియన్‌షిప్స్‌లోపసిడిపతకం సాధించింది. ఈటోర్నీలో భాగంగా మహిళల 55కిలోల విభాగంలో ఆమె 4-0తేడాతో మధ్యప్రదేశ్‌కు చెందిన రెజ్లర్ జ్యోతిని ఓడించింది. 26 ఏళ్ల వినేశ్ రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్‌బోర్డు తరపున ప్రాతినిధ్యం వహిస్తోంది. ఆమె 16 నెలలపాటు రెజ్లింగ్‌కు దూరంగా ఉంది. గత ఏడాది భారత రెజ్లింగ్‌సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై లైంగిక ఆరోపణలపై ఆయన్ను పదవినుంచి తప్పించాలనిరాజీలేని పోరాటం చేసిన రెజ్లర్లకు వినేశ్‌కూడా మద్దతిచ్చింది. గత ఏడాది సెప్టెంబరు అక్టోబరు మధ్య జరిగిన ఆసియా క్రీడల్లో పొగట్ పాల్గొనలేదు. మోకాలి గాయం కారణంగా వినేశ్ 2023 ఆసియా నరకీడలనుంచి తప్పుకుంది. వినేశ్ చివరిసారిగా 2022లో బెల్‌గ్రేడ్ వేదికగా ముగిసిన ప్రపంచ ఛాంపియన్స్‌లో పాల్గొంది. ఆ తర్వాత బరిలోకి దిగడం ఇదేప్రథమం కావడం గమనార్హం.

వెయ్యిమార్కు దాటేసిన ఎల్ఐసి!

ముంబై, ఫిబ్రవరి 5: ప్రభుత్వ రంగంలోని జీవితబీమాసంస్థ షేర్లు వారం ప్రారంభంలో భారీ ఎత్తున పెరిగాయి. తొమ్మిదిశాతం వృద్ధిని సాధించి షేరు ధర వెయ్యిరూపాయలకు పెరిగింది. దేశీయ బీమా సంస్థ తాజా గా కొత్త స్కీంను కూడా ప్రకటించింది. మంగళవారం నుంచి అందుబాటులోకి ఉంటుందని, యూనిట్ లింక్డ్ స్కీం అని వెల్లడించింది. దేశీయ మార్కెట్‌కోసం ఈ ప్లాన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఎల్ఐసి స్టాక్ 8.81 శాతం పెరిగి రికార్డుస్థాయికి చేరుకుంది. సోమవారం ఒక్కరోజే 1027.85 రూపాయలుగా నడిచింది. స్టాక్ఇప్పటివరకూ ఈ ఏడాదిలో 18శాతం పెరిగింది. ఎల్ఐసిలో అమలుచేస్తున్న డిజిటల్ పరివర్తనం వల్లనే శరవేగంగా వృద్ధిని సాధిస్తోందని పాలసీదారుల ఉపసంహరణశాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే ప్రకటించారు. అసెట్‌మేనేజ్‌మెంట్‌లో

కూడా ఎల్ఐసి ఆస్తులపరంగా స్థిరంగా ఉందని లాభదాయక షేర్లుగా ఇన్వెస్టర్లు భావించేదిశగా ఎల్ఐసి గణనీయంగా కృషిచేస్తోందన్నారు. కొన్నిస్కీంలను నిలిపివేయడం, కొన్ని ఎక్కువ వృద్ధిఉన్నప్పటికీ వాటిని నిలిపివేయడం, మరికొన్ని రిటైల్ స్కీంలను ప్రకటించడం ద్వారా ఎల్ఐసి శరవేగంగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. ఎల్ఐసి ఈ వారంలోనే తన త్రైమాసిక ఫలితాలను వెల్లడించనున్నది. బోర్డు తాత్కాలిక డివిడెండ్‌కూడా అదేరోజు ప్రకటిస్తుంది. ఆర్థికఫలితాలు ఆర్థిక పరిపుష్టిపై ఎల్ఐసి ఇన్వెస్టర్ల కాల్ తీసుకోనుంది. అదేరోజు వివిధ ఫండ్ సంస్థలు, సంస్థాగత ఇన్వెస్టర్లు, బ్రోకరేజీ సంస్థలు కూడా ఈ గ్రూప్‌కాల్‌లో పాల్గొంటాయి. ఎల్ఐసిలో ఇటీవలే ఇద్దరు డైరెక్టర్లు సూపరాన్యుయేట్ అయ్యారు. వారిలో ఒకరు ప్రమీలా శేఖర్, మరొకరు మాలికా ప్రసాద్‌లున్నారని సంస్థ వెల్లడించింది. ఒక్కరోజులోనే ఎల్ఐసి షేర్లు తొమ్మిదిశాతం పెరగడంతో ఇన్వెస్టర్లలో ఉత్సాహం పెరిగింది. భారీ కొనుగోళ్లు జరిగాయి. సంస్థ ఆర్థికసుస్థిరత, నిర్వహణతీరుతెన్నులపై ట్రేడర్లలో విశ్వాసాన్ని చూరగొన్న ఎల్ఐసి ఈ దిశగా మరింతగా ఆర్థిక పరిపుష్టికోసం ప్రయత్నిస్తోంది. అంతేకాకుండా ప్రతినెలా కొన్ని కొత్తకొత్త ప్లాన్లు విడుదలచేస్తూ సామాన్య మధ్యతరగతికిసైతం అందుబాటులో ఉండేవిధంగా పథకాలను ప్రకటిస్తోంది. అందువల్లనే దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో ఎల్ఐసి పట్ల ఆసక్తిపెరుగుతున్నట్లు అంచనా. శుక్రవారం కంపెనీ తన త్రైమాసిక ఆర్థికఫలితాలను ప్రకటించనున్న క్రమంలోషేర్లు భారీఎత్తున పెరగడంపై ఇన్వెస్టర్ల లో జోష్ పెరిగింది.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, ఫిబ్రవరి 5: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి అమ్మకాల ఒత్తిడితో ఆరంభ లాభాలను కోల్పోయాయి. రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను వెనక్కి లాగాయి. సెన్సెక్స్ 350కిపైగా పాయింట్లు కోల్పోగా, నిఫ్టీ 21,800 ఇంట్రాడేలో 71,602.14-72,385.93 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 354.21 పాయింట్ల నష్టంతో 71,731.42 వద్ద ముగిసింది. నిఫ్టీ 82.10 పాయింట్లు పెరిగి 21,771.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.06గా ఉంది. సెన్సెక్స్ బజాజ్ ఫైనాన్స్, భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లోముగిసాయి. ఆసియా మార్కెట్లు చాలా వరకు నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.09డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, ఔన్సు బంగారం ధర 2039 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి కొత్త మైలురాయికి చేరింది. పబ్లిక్ ఇష్యూ తర్వాత కంపెనీ షేర్లు తొలిసారి రూ.1000 మార్క్‌కు చేరింది. ఓ దశలో 8.8 శాతం లాభంతో రూ.1028 కొత్త గరిష్టానికి చేరింది. చివరికి ఎన్ఎస్ఇ లో 5.32శాతం లాభంతో రూ.995.75 వద్ద ముగిసింది. లిస్టింగ్‌కు వచ్చిన తర్వాత తొలిసారి ఎల్ఐసి, జనవరి 23న ఐపిఒ ధరను దాటింది. మరోవైపు పేటిఎం షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది.

‘జీ’ విలీనంపై అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు సోనీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: తమతో విలీన ఒప్పందం రద్దు విషయంలో ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించకుండా జీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను నిలువరించేందుకు సింగపూర్ మధ్యవర్తిత్వ కేంద్రం నిరాకరించడం తమను నిరాశ పరిచిందని సోనీ గ్రూప్ తెలిపింది. దీన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌లో సవాల్ చేస్తామని పేర్కొంది. ఈ విషయంలో తామే ఎంటర్‌టైన్‌మెంట్ కుదుర్చుకున్న 10 బిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.83వేల కోట్ల విలీన ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు జపాన్‌కు చెందిన సోనీ గ్రూప్ ప్రకటించిన విషయం విదితమే. ఈ ఒప్పందం రద్దుపై జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది. సోనీతో కుదిరిన ఒప్పందాన్ని పునరుద్ధరించేలా ఆదేశించాలని కోరింది. మరోవైపు చిన జీ ఒప్పందాన్ని అమలుచేయడంతోపాటు సోనీ కోరిన పరిహారాన్ని సవాల్ చేసింది. ‘జీపిటిషన్‌ను స్వీకరించిన ఎన్‌సిఎల్‌టి సోనీకి నోటీసులు జారీ చేసింది. తిరిగిమార్చిలో దీనిపై విచారణ జరుపుతామని తెలిపింది.

మెగాథెర్మ్ ఇండక్షన్ లిస్టింగ్ భేష్

ముంబై, ఫిబ్రవరి 5: మెగాథెర్మ్ ఇండక్షన్ కంపెనీ ఐపిఒ లిస్టింగ్ సోమవారం స్టాక్ మార్కెట్లో ప్రకంపనలు సృష్టించింది. స్టాక్ మార్కెట్లో జాబితా అయ్యే సమయంలో ఐపిఒ 83 శాతం ప్రీమియం రేటు రూ.198 వద్ద జాబితా చేయబడింది. లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు 5శాతం ఎగువ సర్క్యూట్‌కు చేరాయి. లిస్టింగ్ తర్వాత స్టాక్ మరింతగా పెరిగి రూ.207.90 రేటును అందుకుంది. వాస్తవానికి కంపెనీ తన ఐపిఒ కోసం ఇష్యూ ధరను రూ.100నుంచి రూ.108గా నిర్ణయించిన విషయం విదితమే. కంపెనీ షేర్లలో పెట్టుబడి పెట్టేందుకు చివరి అవకాశం జనవరి 25-31 వరకు కంపెనీ అందించింది. ఐపిఒ తన మూడు రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో 250 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమైన చివరి రోజు ఐపిఒ 196.11 రెట్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది. రిటైల్ విభాగం రోజులో 200 కంటే ఎక్కువ సార్లు సభ్యత్వాన్ని పొందింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి రూ.53.91 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం కంపెనీ మొత్తంగా 49.92 లక్షల తాజా షేర్లను జారీచేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఈ ఎస్ఎంఇ ఐపిఒలో పాల్గొనాలంటే లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరం కంపెనీ నికర లాభం రూ.1,400.41 కోట్లుగా నమోదైంది. కంపెనీ ఆదాయం గణనీయమైన వృద్ధిని సాధించింది.

ఆర్‌బిఐ గవర్నర్‌గా రాజన్ విఫలం: కేంద్ర ఆర్థిక మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ ఇటీవలప్రచారం జరిగింది. ఓ పార్టీ తరపున ఎంపీగా పోటీచేస్తున్నారని మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. సెంట్రల్ బ్యాంకు గవర్నర్‌గా తన బాధ్యతలను నిర్వర్తించడంలో రాఘురామ్ రాజన్ విఫలమయ్యారని నిర్మలా సీతారామన్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో దేశ బ్యాంకింగ్ వ్యవస్థ సంక్షోభంలో పడిందన్నారు. ఓ పక్క బ్యాంకులు ఇబ్బందుల్లో ఉంటే, ఆ సమయంలో నియంత్రణ సంస్థ ఆర్‌బిఐ పక్క చూపు చూసినట్లు పేర్కొన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను గాడిలో పెట్టడంపై ఆయన శ్రద్ధ చూపలేద న్నారు. రాజన్ బ్యాంకింగ్ రంగంపై కాకుండా మరెక్కడో దృష్టిపెట్టారని ఆర్థిక మంత్రి ఆరోపించారు. బాహ్య ఒత్తిడిని ఎదుర్కొనేందుకు బ్యాంకులు కృషి చేస్తున్నాయని, ఈ విషయంలో వాటిని గైడ్ చేస్తూ నిబంధనల గురించి తెలియ చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. ఇది చేయడంలో ఆయన విఫలమయ్యారంటూ ఓ ప్రైవేట్ ఛానెల్‌తో జరిగిన ఇంట రాక్షన్‌లో చెప్పుకొచ్చారు. ఆయన మాట్లాడే ప్రతిసారీ ఆర్థికవేత్తగానా లేదా టోపీధరించిన రాజకీయ నాయకుడిగా మాట్లాడుతున్నారా అనేది మొదట స్పష్టం చేయాలన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే 9 నుంచి 10శాతంవృద్ధిని లక్ష్యంగాపెట్టుకోవాలని రఘురామ్‌రాజన్ కొద్ది రోజుల క్రితంసూచించారు. దానిపై నిర్మలా సీతారామన్ ఇలా కౌంటర్ ఇచ్చినట్లు ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

వాణిజ్యం

పేటిఎం షేర్లలో భారీ పతనం

ముంబై, ఫిబ్రవరి 5:పేటిఎం షేర్ రోజురోజుకు దారుణంగా పడిపోతుంది. వరుసగా నాలుగు రోజుల్లో దాదాపు 45శాతం నష్టాలపాలయింది. ఒక్కరోజే 10శాతం కంపెనీ షేర్లు నష్టపోయాయి. ఈ రోజు 48.70పాయింట్లు నష్టపోయి ప్రస్తుతం షేర్ ధర రూ.438.50 వద్దకు చేరింది. ఐదురోజులకింద ఈధర రూ.760.65గా ఉండేది. వినియోగదారుల నుంచి డిపాజిట్లు స్వీకరించకుండా పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించిన విషయం విదితమే. ‘పేటిఎం పేమెంట్స్ బ్యాంకు 2024 ఫిబ్రవరి 29 తర్వాత నుంచి డిపాజిట్లను స్వీకరించకూడదు. వినియోగదార్ల ఖాతాలు, ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా అప్పటి నుంచి చేయకూడదు’ అని ఆర్‌బిఐ తెలిపింది. పిపిబిఎల్ నిర్ణయం తీసుకుంది. సంస్థ కొన్ని నిబంధనలు ఉల్లంఘించిందని, పర్యవేక్షణ లోపాలు ఉన్నాయని ఆడిట్‌లో తేలినందునే ఆర్‌బిఐ చర్యలు చేపట్టినట్లు తెలిసింది.

ఎయిర్‌టెల్ లాభాలు రూ.2442 కోట్లు

ముంబయి, ఫిబ్రవరి 5: ప్రైవేటు టెలికాం సంస్థ భారతి ఎయిర్‌టెల్ మూడోత్రైమాసికంలో నికర లాభాలు 54శాతం పెరిగి 2442 కోట్లకు చేరాయి. సగటు వినియోగదారుడు నెలకు ఎయిర్‌టెల్‌పై 208 వరకూ ఖర్చుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఎయిర్‌టెల్ రాబడులు కూడా ఆరు శాతం పెరిగి 37,900కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 1588 కోట్లు సాధించిన లాభాలు ఈసారి 2442 కోట్లకు పెరిగాయి. అలాగే రాబడులుకూడా 35,804కోట్లనుంచి 37,900 కోట్ల రూపాయలకు పెరిగాయి. రాబడులపరంగా కొంతమేర ఆఫ్రికా ఖండంలోని దేశాల్లో కరెన్సీ మార్పుల వల్ల కూడా కొంత ప్రభావితం అయినట్లు కంపెనీ వివరించింది. బిఎస్‌ఇలో ఎయిర్‌టెల్ షేర్లు మూడుశాతం దిగువన అంటే 1113.1 రూపాయలుగా ట్రేడ్ అయ్యాయి. మొత్తంగా చూస్తే కంపెనీ నికర రుణం 1.42 లక్షల కోట్లకు తగ్గింది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో 1.54 లక్షల కోట్లుగా ఉంది. భారత్ ఎయిర్‌టెల్ రాబడులు 11.4శాతం పెరిగి 27,811 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ వివరించింది. ఇప్పటి వరకూ తమకు 34.56 కోట్ల మంది కస